సమయం
గత వారంలోని విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 166, పేజీలు : 12 వెల : 8.00


దేశంలోని 50 శాతం ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు 5లో

ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థిపై దాడి



శనివారం పోలవరం ప్రాజెక్టువద్ద భారీగా చేరిన గోదావరి వరద

## పోలవరం వద్ద పెరిగిన గోదారి వరద

**పోలవరం 15 ప్రభాతవార్త:** ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది క్రమేపి పెరుగుతూ ఆప్రోచ్ చానెల్ గుండా పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే వద్ద 27.850 మీటర్లు చేరుకుంది. ఈ సీజన్ లో గోదావరి వరద పెరగడం దృష్య ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే ప్రాజెక్టువద్ద రక్షణ చర్యలు చేపట్టారు. గోదావరి వరద పెరిగినప్పటికి ఎగువ, దిగువ కాపర్ డ్యాం పూర్తి చేయడం వల్ల ప్రాజెక్టు పనులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాజెక్టులో స్పిల్ వే 48 గేట్లు ద్వారా 1లక్షా 50 క్యూసెక్కుల వరదనీరు గిగువకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. స్పిల్‌వే దిగువన శని వారం సాయంత్రానికి గోదావరి నీటి మట్టం 17.91 చేరుకుందన్నారు. గోదావరి వరద పెద్ద ఎత్తున వరద వచ్చినప్పటికి రాక్ ఫిల్డ్ డ్యాం, బండ్ 2 వద్దజరిగే పనులకు ఆటంకాలు ఉండవని అధికారులు చెబుతున్నారు.

# 'సురక్ష'కు అపూర్వ ఆదరణ

- ఈ కార్యక్రమంపై ప్రజలలో మరింత అవగాహన పెంచాలి
- రాష్ట్ర వ్యాప్తంగా 1.02 కోట్ల గృహాల సర్వే పూర్తి
- గ్రామ, వార్డు శిబిరాల్లో పారదర్శకత ఉండాలి: సిఎం జగన్



**విజయవాడ, జులై15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అనుకున్న లక్ష్యాలకు తగినట్లు జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని సిఎం జగన్ వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్య క్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించా లన్నారు. వ్యక్తిగత ప్రజా వినతులను సైతం సంతృప్త స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా అన్ని గ్రామ/వార్డు సచివాలయాల వద్ద మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహణ ఖర్చుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25కోట్లు విడుదల చేసిందన్నారు. జగనన్న చెబుదాం కార్యక్రమానికి అనుసరణగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజల దగ్గరగా తీసు కుని వెళ్లడంలో క్షేత్రస్థాయి నుంచి అధికారులు సిబ్బంది చూపిస్తున్న శ్రద్ధకు, కృషికి అభినందనలు అన్నారు. జగనన్న సురక్షపై అధికారులకు కీలకా దేశాలు జారీ చేసిన సిఎం జగన్ ఇప్పటి వరకు ఈ సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 1,02,13,622 గృహాలు పూర్తి కావడం హర్షణీయంశంగా పేర్కొన్నారు. సర్వే ద్వారా తెలుసుకున్న సమాచారాన్ని అను సరించి సచివాలయాల దగ్గర నిర్వహించిన ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. ఈ శిబిరాలు ధ్రువపత్రాలను పంపిణీ చేయడానికి, పౌరుల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఒక వేదిక పనిచేస్తున్నాయన్నారు. 41,83,436 మంది ప్రజలు ఈ కార్యక్రమం వలన ప్రయోజనం పొందారన్నారు. సర్వేను అనుసరించి ప్రజలకు పలు అంశాలను సంబంధించి దృవీకరణ పత్రాలు అందించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,000 శిబిరాలను నిర్వహించాలనే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 8,577 క్యాంపులను విజయవంతంగా నిర్వహించడంతో ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. పథకాలకు, ధ్రువీకరణ పత్రాలు సంబంధించిన ఏవైనా సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో సీఎం జగన్ అధికారుల నివేదికలను అనుసరించి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాలు వినతులను కూడా సేకరి స్తారు. క్యాంపుల నిర్వహణ సమయంలో వినతుల స్వీకరణ, పరిష్కారంకోసం రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్ట్ డెస్క్‌లను వేర్వేరుగా ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో జారీ చేసామన్నారు. ఆ దిశలోనే ఆయా డెస్క్‌ల్లో మండల స్థాయి అధికా రులు, సచివాలయాల సిబ్బంది నిర్వహించాలని బాధ్యతలను కుడా పొందుపరిచినట్లు తెలిపారు. జగనన్న సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు (కుల,నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆన్‌లైన్‌లో భూవివ రాలు నమోదులో మార్పులు, చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్ (భూకొను గోలు అనం తరం ఆన్‌లైన్‌లో నమోదు), ≫2



### గుజరాత్ హైకోర్టు తీర్పుపై 'సుప్రీం'కు రాహుల్

**న్యూఢిల్లీ, జులై 15:** క్రిమినల్‌పరువునష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష పడిన ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు పడిన జైలుశిక్ష తీర్పుపై స్టే ఉత్తర్వులు జారీచేసేందుకు గుజరాత్ హైకోర్టు తిరస్క రించడంతో రాహుల్ ఇపుడు సుప్రీం తలుపులు తట్టారు. అలాగే ఈ పిటిషన్‌ను సత్వరమే విచారణచేయాలని రాహుల్ తరపు న్యాయవా దులు అభ్యర్థించారు. 2019 ఎన్నికల సంద ర్భంగా మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలపై గుజరాత్ ఎమ్మెల్యే దాఖలుచేసిన క్రిమినల్ పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి దిగువ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ 30 రోజులు బెయిల్ మంజూరుచేసింది. జిల్లాకోర్టు ఆపై హై కోర్టులను ఆశ్రయించిన రాహుల్‌కు స్టే ఉత్తర్వులు మంజూరు కాకపోవ ≫2

# ప్రకృతిని కాపాడుకుందాం..

### పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం
### ఐక్య రాజ్యసమితి వేదికగా ప్రపంచ దేశాలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపు
### 'మిషన్ లైఫ్' వంటి కార్యక్రమాలతో ప్రభుత్వం ముందుకు



శనివారం న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి సదస్సులో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 15 ప్రభాతవార్త:** ప్రకృతిని కాపాడుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ పరస్పర సమన్వయంతో ముందకెళ్లినప్పుడు, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికే చేరుకోవచ్చునని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇందుకోసం ప్రపంచదేశాలన్ని ఏకతాటిపైకి వచ్చి పనిచేద్దామని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పర్యాటక రంగంలో ఆర్థిక ప్రగతి, సామాజిక, పర్యావరణ సుస్థిరత అంశంపై న్యూయార్స్‌లోకి ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరం వేదికగా జరిగిన సదస్సులో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సమావేశంలో భారతదేశం తరుపున పాల్గొనడం గర్వంగా ఉందని, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే క్రమంలో గత దశాబ్ద కాలంగా ఆర్థిక, సామాజిక, పర్యావరణ స్థిరత్వమే ప్రధాన ఎజెండాగా చేపట్టిన పాలసీలు, ప్రాధాన్యతలను భారతదేశం సాధిస్తున్న ప్రగతిని వివరించారు. గత పదేళ్లుగా పర్యావరణ సుస్థిరత కోసం మోడి సర్కారు చేస్తున్న కృషి కారణంగా నేడు టూరిజం వర్కింగ్‌గ్రూప్ సమావేశాలకు ఏజెండానిర్దేశించడంతోపాటు ముందుండి విజయవంతంగా నడిపామన్నారు.

జి-20 ప్రెసిడెన్సీ ద్వారా పర్యాటక వర్కింగ్ గ్రూపు సమావేశాల నిర్వహణతో పాటు గోవాలో గత నెలలో జరిగిన జి 20 సభ్యదేశాలు, ఆతిథ్య దేశాల పర్యాటక మంత్రుల సమావేశంలో ఏకగ్రీవంగా గోవా రోడ్ మ్యాప్‌కు ఆమోదం తెలిపిన విషయాన్ని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. ఈ గోవా రోడ్ మ్యాప్‌లో గ్రీన్ టూరిజం, డిజిటలైజేషన్, స్కిల్స్, టూరిజం ఎంఎస్ఎంఈ, డెస్టినేషన్ మేనేజ్ మెంట్ అనే ఐదు కీలకమైన అంశాలపై ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారు.

గోవారోడ్ మ్యాప్ ద్వారా ప్రత్యక్షంగా, సానుకూలంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా అడుగుల పడ్డాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆలోచనల మేరకు ఘనమైన భారతదేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వ కేంద్రంగా పర్యాట కాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రపంచస్థాయి మౌలికవసతుల కల్పనతో ముందకెళ్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. పర్యాటకాన్ని ప్రోత్సాహించడంతో పాటు వారసత్వాన్ని కాపాడుకునేందుకు వివిధ వేశాలతో కలిసి థీమ్ బేస్ట్, బుద్దిస్ట్ సర్క్యూట్, రామయణసర్క్యూట్, హిమాలయన్ సర్క్యూట్, హెరిటేజ్ సర్క్యూట్ మొదలైన వాటిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. భారత ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ పర్యాటక విధానం ముసాయిదాలో ఇలాంటి వాటికి సరైన ప్రాధాన్యత కల్పించామన్నారు. ఈ విధానం అమల్లోకి వచ్చిన తరువాత భారత్‌తో పాటు ప్రపంచ పర్యాటకానికి ఎంతో సానుకూల ఫలితాలను అందిస్తుందన్నారు. పర్యాటక రంగ సుస్థిరత, సమగ్రత ≫2



శనివారం అబుదాబిలో ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌తో ప్రధాని మోడీ భేటీ

## ఎమిరేట్స్‌తో భారత్ కీలక ఒప్పందాలు

### మైత్రీబంధం మరింత పటిష్టం
### ఢిల్లీ జి-20 సదస్సుకు యుఎఇ అధ్యక్షునికి ప్రధాని మోడీ ఆహ్వానం

**అబూదాబి, జులై 15:** ఫ్రాన్స్‌లో రెండురోజుల పర్యటన అనంతరం ప్రధాని నరేంద్రమోడీ గల్ఫ్‌దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చేరుకున్నారు. అబూదాబి విమానాశ్రయంలో ప్రధాని మోడీని ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్‌మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ప్రధాని మోడీకి స్వాగతం పలికి తోడ్కొనివెళ్లారు. అనంతరం ఇరువురు అధిప ≫2



ఢిల్లీలోని ఎర్రకోటవద్ద ఇంకా వరద నీరు ప్రవహిస్తున్న దృశ్యం

### ఇంకా వరద ముంపులోనే ఢిల్లీ
#### యమునకు తగ్గిన ఉధృతి

**న్యూఢిల్లీ, జులై15:** దేశ రాజధాని నగరం ఢిల్లీ కాస్త ఊపిరిపీల్చుకుంటోంది. ప్రమాదకరస్థాయి దాటి ప్రవహిస్తోన్న యమునా నది నీటి మట్టం క్రమంగా తగ్గుముఖం పడుతుండటమే అందుకు కారణం. అయితే నగరవాసులుమాత్రం పూర్తిగా జలదిగ్బంధం నుంచి బయటపడలేదు. ఐటిఓ శాంతివాన్ ఏరియా, ఇన్‌కంటాక్స్ ఆఫీస్ సమీ పంలో ఇంకా పలు కీలక ప్రాంతాల్లో మోకాళ్ల లోతు వరకు నీళ్లు నిలిచే ఉన్నాయి. శనివారం యమునా నది నీటి మట్టం 207 మీటర్ల సమీపంలో ఉంది. ఇప్పటికీ ప్రమాదస్థాయి కంటే రెండు మీటర్ల ఎగువే ఉన్నప్పటికీ, నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టడం కాస్త ఊరట నిస్తోంది. అయితే ఇంకా వరద నుంచి బయట పడని ఢిల్లీ నగరానికి శనివారం వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ ≫2



శనివారం గంజాయి లభ్యతపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తున్న లోకేష్

## గంజాయి ఏరివేతలో ప్రభుత్వం విఫలం

### గట్టి చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరిన లోకేష్

**విజయవాడ, జులై15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి లభ్యతపై మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసారు. ఈ అంశంపై ప్రభుత్వం తగిన రీతిలో స్పందించడం లేదని అభియోగించారు. ఆ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు పత్రం అందజేసారు. ఈ ఫిర్యాదు పత్రంతో పాటు పోలీసు వ్యవస్థ ఈవిషయంలో అలసత్వంతో వ్యవ హరిస్తోందన్నారు. డ్రగ్స్ సరఫరాలో ఎపి అగ్రస్థా నంలో ఉందని చెబుతున్న డీఆర్ఐ నివేదికను ఆధారాలుగా అందజేసారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా వాటి మూలాలు ఎపికి ముడి పడి ఉంటున్నాయని వివరించారు.

హవాలా లావదేవిలే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ప్రతి కూల ప్రభావం చూపుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నారా లోకేష్ కోరారు. గవర్నర్ లోకేష్ మాట్లాడుతూ వైఎస్సార్సీ నేతలు రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరా జరుగు తోందని ఆరోపించారు. డ్రగ్స్ ఉత్పత్తి, స్మగ్లింగ్‌లలో పట్టుబడిన వారిలో కాంగ్రెస్ ≫2

# పంట పొలంలో గ్యాస్ మంటలు

**అమలాపురం, జూలై 15, (ప్రభాతవార్త) :** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో శనివారం కలకలం రేగింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఓఎన్జీసీ, అగ్నిమాపక సిబ్బంది ఎగిసి పడుతున్న మంటలను ఆర్పేందుకు కృషి చేశారు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం.. రాజోలు మండలం శివకోటిలోని ఓ రైతు ఆక్వా చెరువు కోసం తన పొలంలో బోరుబావిని తవ్వించారు. దాదాపు 350 మీటర్లున్న ఆ బోరుబావి లోంచి శనివారం ఉదయం నుంచి మంటలు, గ్యాస్ ఎగిసిపడటం ప్రారంభం అయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఓఎన్జీసీ, అగ్నిమాపక, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. రైతు పొలం నుంచే ఓఎన్జీసీ పైపులైన్ వెళ్తుండటంతో బోరుబావి తవ్వే క్రమంలో గ్యాస్ పైప్‌లైన్ లీకైందని స్థానికులు ఆందోళన చెందారు. అందువల్లే ఈ మంటలు ఎగిసి పడుతున్నాయని వాదన వ్యక్తం చేశారు.

ఇదిలా ఉంటే 20 సంవత్సరాల క్రితం గ్యాస్ నిక్షేపాలు వెలికితీసే క్రమంలో సిస్మిక్ సర్వేల్లో భాగంగా ఇదే ప్రాంతంలో బోరు వేశారని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం అదే ప్రదేశంలో మరింత లోతుకు బోర్ వేయటంతో గ్యాస్ బయటకు వచ్చి, మంటలు వస్తున్నాయని వారు వెల్లడించారు. భూపొరల నుంచే గ్యాస్ మంటలు వ్యాపించినట్లు వారు అంచనా వేశారు. ఈ పరిస్థితుల్లో మధ్యాహ్నానికి మంటలు అదుపులోకి వచ్చాయి. అధికారులు, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే ఈ మంటలు పంటకు దగ్గరగా వెళ్తున్న పైప్‌లైన్ నుంచి వెలువడుతున్నాయా? లేక భూమి పొరల నుంచే వస్తున్నాయా! అన్న విషయం అంతు చిక్కడం లేదని వారు వెల్లడించారు. పైప్‌లైన్ నుంచి వచ్చే మంటలు అయితే అదుపు చేయగలమని.. భూమి పొరల్లోని నిక్షేపాల నుంచి



బోరుబావి నుంచి గ్యాస్ మంటలు ఎగిసి పడుతున్న దృశ్యం

గ్యాస్ లీకైతే మాత్రం మంటలు ఆర్పివేయటం కష్టమవుతుందని అధికారులు తేల్చి చెప్పారు. ఈ మంటలను అదుపు చేసేందుకు ప్రత్యేక నిపుణులు నరసాపురం నుంచి రానున్నట్లు సమాచారం. సంఘటన స్థలంకు చేరుకున్న రాజోలు తహసీల్దార్ బి.మురళీ ముక్తేశ్వరరావు, సిఐ శేఖర్‌బాబు గ్యాస్ లీకేజీను పరిశీలించి ప్రజలు భయాందోళన చెందవద్దని సూచించారు.



## ప్రజలను వేధిస్తున్న వలంటీర్లపైనే మా విమర్శ

### మాజీ మంత్రి ఆనంద్ బాబు

**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేతల అండతో ప్రజలను వేధించి, హింసించి దారుణాలకు పాల్పడుతున్న వలంటీర్లను తప్పుపడుతున్నామని, వ్యవస్థకు చెడ్డపేరు వచ్చేలా హద్దులుమీరి ప్రవర్తించే వలంటీర్లు, వారికి అండగా నిలుస్తున్న వైఎస్సార్సీ నేతలు, మంత్రులపై సిఎం జగన్ ఎందుకు చర్యలు తీసుకోరని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు అన్నారు. శనివారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. వాలంటీర్ల వ్యవస్థ పని తీరు, దానిలో లోటు పాట్లపై మాట్లాడే వారిపై ≫2



సిమ్లాలోని ధరమ్‌పూర్ సమీపంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న జాతీయ రహదారి

# ముంపులోనే ఢిల్లీ

≫చేయడం కాస్త ఆందోళన కలిగిస్తోంది. రానున్న 3,4 రోజులు ఢిల్లీ వ్యాప్తంగా మోసర్తు వర్షాలు ఉంటాయని అంచనావేసింది. ఇక ప్రస్తుత పరిస్థితులు బిజెపి, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య రాజకీయ విమర్శలకు దారితీశాయి. వరద వచ్చినప్పుడు ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యానా వైపు సమానస్థాయిలో హత్నికుండ్ నుంచి నీటిని విడుదల చేయాలి. కానీ జులై 9 నుంచి 13న ఢిల్లీ వైపు మాత్రమే నీటిని విడుదల చేశారు. సమానస్థాయిలో నీటిని విడుదల చేసి ఉంటే యమున సమీప ప్రాంతాలు సురక్షితంగా ఉండేవి. దేశంలోని అయిదు రాష్ట్రాలు ఈ వర్షాకాలంలో ప్రభావితమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ ఈ జాబితాలో ఉన్నాయి. కానీ ఢిల్లీలో వర్షాలు లేవు. అయినా సరే ఎందుకు యమునలో నీటిమట్టం పెరిగి, నగరంలోని ప్రాంతాలను ముంచెత్తింది. ఇదంతా ఉద్దేశపూర్వకంగా జరుగుతోంది అని ఆప్ తీవ్ర విమర్శలు గుప్పించింది. దీనిపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ ట్విటర్ వేదికగా స్పందించింది. కేంద్ర జల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం లక్ష క్యూసెక్కులకు పైగా నీటిని పశ్చిమ యమున, తూర్పు యమున కాలువల్లోకి మాత్రమే వదల్లేమని తెలిపింది. అలా వదిలితే బ్యారేజ్ నిర్మాణం దెబ్బతినే అవకాశముందని వెల్లడించింది. ఆ కాలువల్లోకి నీటిని విడుదల చేయకపోవడం వల్లే ఢిల్లీలో వరదలు సంభవించాయని విమర్శలు చేస్తున్నారు. ఇక్కడ మార్గదర్శకాల ప్రకారమే అంతా జరిగింది. తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ఢిల్లీ ప్రభుత్వం అనవసర రాద్ధాంతం చేస్తోంది అని ట్విటర్ వేదికగా విమర్శలను తోసిపుచ్చింది.

# 'సురక్ష'కు అపూర్వ ఆదరణ

≫ మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ ధృవీకరణపత్రాలు,ఫ్యామిలీ మెంటరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు(సిసిఆర్‌సి), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వడేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందిస్తారు. సచివాలయాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతి పౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమని సిఎం జగన్ పునరుద్ఘాటించారు..ఈ క్యాంపుల ద్వారా ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి కుటుంబం పరిధిలో పథకాలు, పత్రాల సమస్యలను పరిస్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్షా గురించి అవగాహన కల్పిస్తారన్నారుసచివాలయాల వద్ద క్యాంపుల నిర్వహణకు గ్రామ సచివాలయానికి రూ.15వనేల చొప్పున పట్టణ ప్రాంతాల్లో క్యాంపులు జరిగేవార్డు చచివాలయానికి రూ.25వేల చొప్పున కలెక్టర్లు విడుదల చేసారు.ఈ నిధులను గ్రామ, వార్డు సచివాలయాల శాఖ సచివాలయాల బ్యాంకు ఖాతాల్లో జమచేసిందన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మనం అమలులోకి తీసుకుని వచ్చిన విషయాన్ని క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థాయిల ఉద్యోగులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందాలన్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేవలుకు అర్హులందరికి ఉండాలన్నారు. వివిధ కారణాలతో మిగిలిన లబ్ధిదారులకు మంచి చేయడమూ జగనన్న సురక్ష తీసుకొచ్చామన్నారు.అర్హత ఉండి కుడా, చిన్నచిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వాళ్ళకు లబ్ధి చేకూరుస్తామన్నారు.జగనన్న సురక్ష ద్వారా అది జరగాల్సి వుందన్నారు.పేదవాడికి మంచి జరగాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. పేదలపట్ల ప్రేమ చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. లంచాలకు తావులేకుండా 600 రకాల పౌర సేవలు అందిస్తున్నామన్నారు.అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు సిఎం జగన్ స్పష్టంచేసారు. గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా సంక్షేమ కార్యక్రమాలను నేరుగా లబ్ధిదారులకు ఇంటికి చేరుస్తున్నామన్నారు. ప్రతి సచివాలయంలో ఒక రోజు క్యాంపు నిర్వహిస్తారు. 100శాతం అర్హులను ప్రభుత్వ పథకాల్లో చేర్చడం, పత్రాల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమూ ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.ఇందులో భాగంగా 5.3 కోట్ల మంది పౌరులకు చేరువగా వెళ్లి సమస్యలు పరిష్కరిస్తారు.ఈ కార్యక్రమంలో 1.5లక్షల మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, మూడు వేలకుపైగా మండల అధికారులు,26 మంది ప్రత్యేక అధికారులు పాల్గొంటారు. వారంతా ఇంటింటిని సందర్శించనున్నారు.2.6లక్షలకుపైగా వాలంటీర్లు,7.5 లక్షలకు పైగా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు,1.6 కోట్లు కుటుంబాలను కలువనున్నారు.మొత్తం 10 రౌండ్లుగా శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి రోజు 1360 క్యాంపులు ఏర్పాటు చేస్తారు.75లక్షల మంది ప్రజలు సమస్యలు పరిష్కరించనున్నారు. క్యాంపులు జరుగుతున్నప్పుడు ఎంఎల్ఏలు వాటిని సందర్శిస్తారన్నారు.అన్ని క్యాంపుల్లో కుడా జరిగే సేవలపై జిల్లా కలెక్టర్లు రోజువారి సమీక్షలు చేస్తారన్నారు. వారానికి ఒక రోజు సీఎంవో,చీఫ్ సెక్రటరీల మానిటరింగ్ చేస్తారు. సచివాలయాల్లో క్యాంపులో నిర్వహించేటప్పుడు సదుపాయల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యాంపులు జరుగుతున్నప్పుడు కచ్చితంగా ఎమ్మెల్యేలు సందర్శించాలన్నారు.జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన సమస్యలను ఇదే కార్యక్రమంలో మిళితం చేసి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలకు అన్ని పథకాలు అందుతున్నది లేని జగనన్న సురక్ష ద్వారా వెల్లడవుతుందన్నారు.ఆ వెంటనే వారికి సంబంధిత లబ్ధి అందుతుందన్నారు.



'సావన్ శివరాత్రి' సందర్భంగా పవిత్ర గంగాజలాల సేకరణకోసం శనివారం హరిద్వార్‌కు వేల సంఖ్యలో వచ్చిన శివభక్తులు

# వేధిస్తున్న వలంటీర్లపైనే మా విమర్శ

≫ సిఎం, ఆయన మీడియా విషప్రచారానికి తెరలేపారని అన్నారు.. ఏ వ్యవస్థకు టిడిపి ఏనాడూ వ్యతిరేకం కాదని అన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలు చేసేలా వ్యవస్థలు సక్రమంగా చట్టబద్ధంఆ పనిచేయాలన్నదే టిడిపి అభిమతమని అన్నారు.. వాలంటీర్లుగా చేస్తున్నవారిలో దళితులు, బడుగు బలహీనవర్గాల యువతీ, యువకులే అధికంగా ఉన్నారని చెప్పారు. వారిని తనస్వార్థానికి వినియోగిస్తున్న సిఎం వారు సేకరించిన సమాచారాన్ని తన కుయుక్తులు, కుట్రలకు వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. కొంతమంది వాలంటీర్లను జగన్, అతని ప్రభుత్వం బానిసలుగా మార్చుకుని మొత్తం వ్యవస్థనే భ్రష్టుపట్టించే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు. దాన్నే మేం తప్పుపడుతున్నామని ఆనంద్‌బాబు తెలిపారు. వలంటీర్ వ్యవస్థను రద్దుచేస్తామని మేముగానీ, మా పార్టీగానీ ఎక్కడా చెప్పలేదని, వలంటీర్, సచివాలయ వ్యవస్థను కొనసాగిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడ యువగళం పాదయాత్ర ప్రారంభంలో చెప్పారన్నారు. సాక్షాస్తూ వైకాపా ఎంపి విజయసాయిరెడ్డి వాలంటీర్లలో 95శాతం మంది వైకాపా కార్యకర్తలే అని 2021 ఆగస్టు 26న బహిరంగంగానే చెప్పారన్నారు. వాలంటీర్లు అందరూ మనవాళ్లే, మనమే వారిని నియమించాని, మనం చెప్పిందే చేయాలని 2022 జూలై22న మంత్రి అంబటి రాంబాబు మాట్లాడారని ఆనంద్‌బాబు గుర్తుచేశారు.. వాలంటీర్లతో వైఎస్సార్సీ సభలకు ప్రజలను తరలించటం, సభలకు రాకపోతే పథకాలు నిలిపివేస్తామని వలాంటీర్లు బెదిరింపులకు దిగటం వంటి పనులు ఎంత మాత్రం సరైనవి కాదన్నదే మా అభిప్రాయం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొందరు వాలంటీర్లు అసాంఘిక శక్తులుగా మారిపోయి, ప్రజల్ని భయపెట్టి తాము ఏది అనుకుంటే అది జరగాలంటున్నారని, స్థానిక వైకాపా ఎమ్మెల్యేలు, క్రిందిస్థాయి నేతల అండతో చెలరేగిపోతున్నారని విమర్శించారు.
మహిళల్ని వేధించటం, ఇళ్లలోకి చొరబడి వారిని హింసించటం, సామాజిక పింఛన్లు ఇవ్వకుండా, తమ అవసరాలకు వాడుకోవటం, రైతులకు తెలియకుండా వారి భూములను ఇతరుల పేర్లతో మార్చివేయటం.. వాటిపై రుణాలుతీసు కోవటం లాంటి ఘటనలు అనేకం ప్రసార మాధ్యమాల్లో చూశామన్నారు.. ఇలాంటి చర్యలకు పాల్పడే వారివల్ల మొత్తం వాలంటీర్ల వ్యవస్థే తలదించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. తెదేపా ప్రభుత్వం వచ్చిన వెంటనే అస్తవ్యస్థమైన వాలంటీర్ల వ్యవస్థను సరైన దారిలో పెట్టి, ప్రజలకు జవాబు దారీగా మార్చి, సక్రమంగా ప్రజలకు సేవలు అందించేలా దాన్ని తీర్చిదిద్దుతుందని అన్నారు.

# ప్రభుత్వం విఫలం

≫పార్టీ నేతలే ఉన్నారన్నారు.గత నాలుగేళ్లలో యువత మత్తులో దాడి చేసిన ఘటనలు అనేక ఉన్నాయన్నారు. హత్యలకు పాల్పడిన సందర్భాలు వెలుగు చూసాయన్నారు. ఏ ఘటనపైన ఫిర్యాదు చేసినా పోలీసు స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం పరిపాలనా విధానాల కారణంగా గంజాయి,మత్తు పదార్థాలు రవాణా,విక్రయం జరుగుతుందన్నారు.ఈ విషయంలో పోలీసు వ్యవస్థ కీలకాదేశాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో గంజాయి విద్యార్థులపైన ఈ మహమ్మారి తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతొందన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి సరిగ్గా లేదన్నారు.ప్రశ్నిస్తే తప్పన్నట్లు పోలీసులు వ్యవహరిస్తునారన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని తెలిపారు,లోకేష్‌తో పాటు గవర్నర్ వద్దకు వెళ్లిన వారిలో టిడిపి నేతలు షరీఫ్, మాజీ మంత్రులు నక్కా ఆనంద్‌బాబు,కొల్లు రవీంద్ర ఉన్నారు.డ్రగ్స్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం లోకేష్ యువగళం పాదయాత్రకు బయలుదేరి వెళ్లారు.

# స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో మళ్లీ తెలంగాణ టాప్

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** స్వచ్ఛ్ సర్వేక్షణ నెలవారి నివేదికలలో తెలంగాణ మరోసారి తన సత్తా చాటింది. గ్రామీణ భారతంలో తనకు ఎదురు లేదని తేల్చింది. కేంద్ర ప్రభుత్వ ప్రకటించిన నాలుగింటిలో రెండు కేటగిరిలలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచింది. అచీవర్స్‌లో రెండు, హై అచీవర్స్‌లో రెండు స్థానాలు కలిపి మొత్తం నాలుగు స్థానాలకు తెలంగాణాకు దక్కాయి. హై అచీవర్స్ కేటగిరిలో హనుమకొండ, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలు, అచీవర్స్ కేటగిరిలలో జనగాం, కామారెడ్డిలు నిలిచాయి. నాలుగు స్థానాల్లో ఈ సారి రెండు ఉమ్మడి వరంగల్ జిల్లాకు దక్కాయి. ఈమేరకు జూన్ -2023 నివేదికను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. సిఎం కెసిఆర్ మానసపుత్రిక పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వల్లే ఈ ఫలితాలు వస్తున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో సత్ఫలితాలు సాధించిన జిల్లాలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభినందనలు తెలిపారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:15/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 178439
2nd Prize Rs.7000/- 73306
3rd Prize Rs.3500/-
00327 02617 11783 25754 60387
64200 66621 69332 87998 97014
4th Prize Rs.200/-
2080 2963 4889 5582 6627 6660 8799
9022 9377 9625
5th Prize Rs.100/-
0650 1491 4685 5133 7337 7563 8434
9176 9335 9992
6th Prize Rs.50/-
0095 1231 2558 4287 5978 7122 9112
0180 1234 2563 4296 6041 7348 9162
0257 1274 2614 4320 6054 7424 9194
0264 1285 2868 4396 6055 7713 9199
0385 1296 2977 4473 6158 7744 9267
0471 1425 3042 4545 6214 8004 9303
0519 1573 3054 4575 6245 8149 9409
0521 1576 3055 4917 6409 8251 9450
0529 1716 3148 5171 6435 8258 9881
0538 1745 3188 5204 6574 8484 9939
0580 1889 3297 5281 6608 8659
0600 2046 3337 5334 6832 8763
0889 2149 3354 5389 7016 8831
1103 2468 3488 5490 7039 8972
1201 2492 3746 5681 7068 9069

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 434523
2nd Prize Rs.7000/- 37228
3rd Prize Rs.3500/-
10795 13914 15504 36682 44321
46198 59607 66051 94749 98879
4th Prize Rs.200/-
0702 1082 2010 2299 2443 3351 4430
6062 6302 9438
5th Prize Rs.100/-
0949 2684 2955 4166 4218 5443 6055
6287 7406 9453
6th Prize Rs.50/-
0151 2862 4288 5199 6799 7773 8981
0230 3075 4366 5236 6883 7786 9043
0865 3088 4461 5359 6920 7861 9061
0882 3244 4475 5625 6936 8002 9235
0975 3348 4492 5675 6944 8050 9326
1556 3465 4506 5923 7000 8098 9360
2003 3476 4577 6015 7055 8205 9548
2009 3560 4590 6276 7234 8267 9801
2031 3711 4628 6310 7315 8565 9827
2052 3762 4719 6351 7439 8630 9952
2082 3814 4769 6455 7440 8740
2098 3876 4823 6459 7601 8767
2520 4121 4837 6590 7674 8779
2559 4202 4859 6599 7686 8780
2707 4227 4939 6744 7722 8957

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:15/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 556784
2nd Prize Rs.7000/- 68342
3rd Prize Rs.3500/-
41060 44176 52513 57509 67890
72502 73626 82167 84227 97565
4th Prize Rs.200/-
1101 2579 2999 4702 5273 5492 6048
6315 6498 8330
5th Prize Rs.100/-
1072 2752 3003 3211 3775 3885 4716
7577 8355 9435
6th Prize Rs.50/-
0056 1310 3358 4870 5694 7818 8953
0071 1398 3397 4880 5708 7839 9112
0145 1492 3500 4937 5714 7845 9199
0157 1541 3562 5123 5807 7893 9218
0163 1793 3815 5177 6128 8024 9408
0247 1876 3850 5178 6266 8268 9451
0433 2022 3933 5201 6287 8318 9734
0437 2075 3964 5210 6496 8338 9776
0500 2442 3977 5227 6504 8362 9853
0960 2547 4074 5330 6707 8383 9864
1079 2735 4317 5361 6836 8399
1086 2868 4454 5435 7131 8414
1112 2883 4461 5446 7255 8555
1198 3097 4654 5591 7277 8642
1283 3185 4733 5667 7286 8945

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 926158
2nd Prize Rs.7000/- 17750
3rd Prize Rs.3500/-
00518 16421 18539 30969 47682
49141 54483 64649 71383 93709
4th Prize Rs.200/-
0371 1894 2507 2634 2655 3978 5338
5646 6393 9355
5th Prize Rs.100/-
1854 4038 4729 5907 6012 6801 7288
8532 9041 9706
6th Prize Rs.50/-
0014 1819 3561 4868 5871 7178 8564
0080 1828 3567 4964 5903 7240 8749
0089 1829 3626 5209 5950 7252 8834
0152 1907 3754 5212 6024 7296 8840
0408 2048 3761 5242 6169 7594 8892
0564 2059 3767 5343 6182 7608 9334
0694 2205 3870 5586 6230 7610 9415
0745 2562 3956 5616 6271 7730 9721
0962 2635 4238 5689 6293 7879 9887
0974 2879 4356 5691 6396 7892 9929
1151 3022 4374 5703 6661 7966
1226 3097 4534 5711 6761 8148
1407 3158 4795 5810 6804 8380
1491 3230 4800 5837 6979 8405
1788 3332 4804 5867 7157 8411

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:15/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 423142
2nd Prize Rs.7000/- 28238
3rd Prize Rs.3500/-
02967 08976 14384 17662 22689
32966 37348 39685 63450 90593
4th Prize Rs.200/-
0014 0462 0985 3383 6055 6068 6162
9444 9570 9846
5th Prize Rs.100/-
0598 0895 1064 1201 2860 5389 6051
7783 8533 9740
6th Prize Rs.50/-
0117 1406 3372 5046 6351 7363 8788
0158 1413 3687 5161 6461 7395 8822
0159 1641 3700 5298 6503 7499 8892
0392 1723 3780 5309 6709 7630 8988
0421 2150 3861 5399 6831 7739 9135
0456 2309 4022 5648 6983 7762 9268
0483 2355 4209 5844 7027 7767 9487
0519 2885 4210 5885 7071 7770 9857
0541 2902 4270 6062 7092 7812 9903
0552 2976 4548 6079 7116 8101 9939
0657 3060 4707 6100 7212 8277
1091 3169 4787 6118 7308 8299
1204 3225 4856 6145 7341 8308
1316 3238 5025 6182 7342 8540
1333 3255 5028 6303 7360 8628

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 459971
2nd Prize Rs.7000/- 43527
3rd Prize Rs.3500/-
01101 17243 39538 47976 63069
69843 75947 76159 95295 98740
4th Prize Rs.200/-
0584 1112 2421 3992 4838 5468 6655
6664 6934 9054
5th Prize Rs.100/-
1113 1659 2079 2845 5048 5300 5601
5825 6244 9107
6th Prize Rs.50/-
0164 1514 2902 4434 5883 7398 8450
0322 1839 2981 4889 6024 7519 8610
0357 2050 3035 4895 6088 7582 8691
0514 2100 3171 4974 6161 7589 8749
0604 2123 3351 4983 6307 7631 9081
0761 2191 3359 5021 6331 7787 9260
0771 2348 3447 5094 6347 7853 9261
0779 2352 3465 5125 6425 7896 9413
0782 2401 3490 5183 6636 7986 9869
1073 2409 3587 5213 6720 8049 9950
1118 2526 3649 5442 6747 8065
1175 2621 3830 5489 6874 8148
1206 2642 3852 5559 7185 8173
1371 2677 4197 5598 7307 8196
1403 2837 4239 5678 7384 8291

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:15/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 354827
2nd Prize Rs.7000/- 20907
3rd Prize Rs.3500/-
27059 29319 35833 36672 42835
45426 54394 60921 63742 87131
4th Prize Rs.200/-
0893 1191 2846 3803 4985 5403 6262
7762 8301 8607
5th Prize Rs.100/-
0520 0866 0962 2185 2963 5734 5896
6035 6642 8056
6th Prize Rs.50/-
0143 1781 3168 4003 5388 7242 8924
0184 1824 3232 4051 5447 7401 8969
0234 1861 3293 4109 5638 7577 9080
0328 1890 3338 4237 5785 7805 9182
0348 1950 3350 4298 5864 7819 9297
0443 1964 3398 4318 5962 7837 9371
0727 2318 3639 4607 6031 7877 9474
0979 2368 3687 4671 6122 8444 9533
0998 2543 3839 4760 6152 8469 9742
1195 2594 3869 4764 6447 8539 9815
1302 2727 3907 4992 6480 8551
1531 2853 3936 5187 6602 8617
1535 3057 3952 5287 6830 8645
1643 3105 3994 5288 6883 8870
1726 3106 3999 5291 6963 8918

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 783949
2nd Prize Rs.7000/- 68681
3rd Prize Rs.3500/-
05375 09539 14061 28402 33311
61732 63168 73133 76086 90718
4th Prize Rs.200/-
0028 1110 1446 3238 4152 5352 6249
7017 7435 7745
5th Prize Rs.100/-
0296 1326 2422 3089 3499 3595 4922
7632 7931 9339
6th Prize Rs.50/-
0233 1610 2750 4341 6295 7656 8550
0291 1651 2794 4442 6330 7692 8561
0439 1767 2842 4584 6380 7742 8697
0510 1784 2882 4813 6448 7829 8699
0568 1986 2894 5385 6630 7933 8753
0675 2070 2936 5399 6673 7941 8841
0690 2076 3066 5451 6714 8033 8940
1010 2119 3228 5522 6819 8054 9224
1230 2122 3253 5868 7000 8094 9313
1304 2231 3676 5909 7094 8107 9940
1345 2280 3716 5965 7106 8138
1382 2281 3959 6102 7193 8162
1465 2446 4222 6113 7354 8243
1557 2620 4240 6197 7455 8367
1584 2628 4284 6287 7563 8438

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:15/07/23


DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 125812
2nd Prize Rs.7000/- 69739
3rd Prize Rs.3500/-
34902 49886 51126 53607 66813
73020 77559 79368 80900 91991
4th Prize Rs.200/-
1372 1592 2152 3143 5385 5637 6281
7280 7617 7878
5th Prize Rs.100/-
0202 1060 2034 2494 2753 2810 5218
6657 6969 9353
6th Prize Rs.50/-
0008 1143 2818 4528 6237 7885 8803
0022 1313 3148 4604 6317 7960 8890
0066 1414 3253 4645 6410 8019 8964
0236 1585 3341 4906 6432 8043 9038
0440 1591 3430 4936 6496 8112 9127
0464 1614 3466 4938 6499 8179 9476
0520 1639 3568 4948 6612 8191 9537
0541 1659 3885 5041 7378 8230 9588
0561 1775 3941 5075 7506 8305 9661
0624 1849 4086 5182 7558 8338 9893
0826 1915 4160 5207 7593 8365
0877 2158 4161 5285 7668 8386
1013 2380 4180 5383 7712 8415
1070 2642 4480 5622 7817 8423
1083 2797 4518 5715 7880 8696

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 836632
2nd Prize Rs.7000/- 84551
3rd Prize Rs.3500/-
32456 36797 40023 50323 52481
53795 55578 66271 87162 87210
4th Prize Rs.200/-
2913 3169 3946 5368 5859 6851 7888
7922 9142 9535
5th Prize Rs.100/-
0952 1254 2740 2858 5458 6191 6688
6872 7518 8522
6th Prize Rs.50/-
0183 1430 2985 4511 5712 7063 8891
0277 1507 2989 4764 5813 7094 8911
0339 1593 3078 4821 5874 7527 9201
0388 1668 3231 4893 5886 7579 9231
0422 1750 3244 4921 6108 7646 9249
0557 1920 3504 4964 6167 7663 9348
0694 2014 3734 5126 6262 7714 9564
0786 2233 3770 5169 6324 7917 9592
0881 2286 3824 5177 6479 8036 9665
0945 2379 3861 5297 6522 8231 9806
1077 2518 3927 5402 6535 8606
1091 2623 3938 5434 6638 8622
1107 2824 4049 5479 6679 8630
1186 2828 4219 5618 6865 8676
1370 2895 4259 5619 6985 8784

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:15/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 436939
2nd Prize Rs.7000/- 71614
3rd Prize Rs.3500/-
14716 25225 25937 36347 47228
58308 69609 71323 82434 93503
4th Prize Rs.200/-
2039 2866 3033 4099 5900 8086 8192
8414 8631 9654
5th Prize Rs.100/-
0359 1542 2463 2692 2823 3889 4036
7486 8821 8835
6th Prize Rs.50/-
0057 1522 3584 5199 6183 7382 8684
0117 1528 3950 5239 6206 7429 8845
0273 1623 4194 5253 6277 7465 8883
0337 1663 4247 5263 6380 7504 8931
0491 1988 4292 5444 6402 7506 8939
0607 2044 4305 5455 6415 7590 8958
0775 2103 4452 5480 6494 7965 9281
0912 2357 4546 5508 6535 8152 9374
0960 2555 4577 5524 6700 8188 9409
1050 2804 4612 5526 6846 8189 9419
1085 3015 4660 5545 7053 8245
1132 3061 4839 5694 7054 8362
1273 3182 4901 5760 7107 8530
1340 3348 5066 5780 7130 8570
1357 3388 5104 6006 7157 8601

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 681973
2nd Prize Rs.7000/- 35991
3rd Prize Rs.3500/-
13337 24383 35494 46472 46953
57157 68613 79458 81430 92589
4th Prize Rs.200/-
1494 1582 2312 3190 3397 3591 4672
6329 7537 9596
5th Prize Rs.100/-
0927 2019 5064 6100 6558 6811 7943
8216 8364 9500
6th Prize Rs.50/-
0200 1931 2731 4124 5640 7048 8939
0590 1933 2944 4251 5711 7205 9058
0594 1947 3172 4325 5721 7612 9074
0716 2017 3173 4603 5798 7638 9238
0817 2112 3202 4630 5996 7721 9283
0860 2199 3483 4676 6001 7894 9315
0954 2267 3539 4769 6054 7945 9348
1211 2278 3598 4864 6116 8080 9364
1346 2342 3611 4894 6119 8378 9533
1437 2445 3711 4971 6142 8560 9593
1451 2472 3723 4986 6440 8562
1535 2535 3771 5146 6555 8576
1667 2643 3935 5238 6698 8578
1708 2661 3961 5497 6850 8588
1913 2711 4063 5557 6894 8896




# చంద్రయాన్ -3 రైజింగ్ ఆపరేషన్ సక్సెస్

**తడ (శ్రీహరికోట), జులై 15, ప్రభాతవార్త:** శ్రీహరికోట నుండి శుక్రవారం ప్రయోగించిన చంద్రయాన్ 3 ఉపగ్రహం క్షేమంగా ఉన్నట్ల ఇస్రో శనివారం రాత్రి ప్రకటించింది. మొదటి ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తిచేశామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. బెంగళూరులోని ఇస్రో విభాగం ఇస్ట్రాక్ కేంద్రం నుంచి ఈ కక్ష్య పెంపు కార్యక్రమం చేపట్టారు. ప్రస్తుతం చంద్రయాన్-3 భూమికి దగ్గర దూరం 173 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 41,762 కిలోమీటర్లు అంతరిక్ష కక్ష్యలో పరిభ్రమిస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది.

# 'సుప్రీం'కు రాహుల్

≫డంతో ఇపుడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్ హైకోర్టు తీర్పుకారణంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే అర్హతను కోల్పోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఆరేళ్లపాటు ఆయన ఎన్నికలకుదూరంగా ఉండాల్సి ఉంటుంది. ఆయన అప్పీలును విచారించిన హైకోర్టు రాహుల్‌పై ఇచ్చిన తీర్పురాహుల్‌కు విధించిన శిక్ష సహేతుకమేనని సరైనదేనని సమర్థించింది. పార్టీ నాయకుడు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి మాట్లాడుతూ భావప్రకటనా స్వేఛ్ఛను హరించడమేనని పేర్కొన్నారు. అధికారంలోని బిజెపి కార్యకర్తలు ఈ పిటిషన్‌ను కుట్రపూరితంగా దాఖలుచేసారని, పైగా పరువునష్టం చట్టాలు దుర్వినియోగం అయ్యాయని అన్నారు. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ రాహుల్ వాస్తవాలకోసమే పోరాటంచేస్తున్నారని, ఆయన పోరాటం కొనసాగుతుందన్నారు. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడు ఎంపి పదవిపై అనర్హత వేటువేసారు.

# కీలక ఒప్పందాలు

≫ తులమధ్య కీలక చర్చలుజరిగాయి. ఇంధనం, ఆహారభద్రత, రక్షణరంగాల్లో ఇరుదేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగించేందుకు చర్చలుజరిపారు. అలాగే సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కింద రెండుదేశాలమధ్య కొవిడ్ కాలంలో జరిగిన ఒప్పందాలు మరింతగా ముందుకు కొనసాగించేందుకు ఆమోదం లభించింది. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, ఆహారభద్రత, సైన్స్ టెక్నాలజీ, విద్య, ఫిన్‌టెక్, రక్షణరంగం, భద్రత, ఇరుదేశాలప్రజలమధ్య పరస్పర మైత్రీ బంధం వంటి వాటిపైనే చర్చలుజరిగాయి. అలాగే యుఎఇ సెంట్రల్ బ్యాంకు, భారతీయ రిజర్వుబ్యాంకులు రెండూ కూడా సమిష్టిగా ఇరుదేశాల కరెన్సీలను స్థానిక కరెన్సీలుగా అమలుచేసేందుకు అవగాహనకు వచ్చాయి. వచ్చే సెప్టెంబరులో ఢిల్లీలో జరిగే జి20 సదస్సుకు యుఎఇ అధ్యక్షుడికి ఆహ్వానం పలికారు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం గతఏడాది 85 బిలియన్ డాలర్లుగాఉందని, భారత్‌కు యుఎఇ మూడోఅతిపెద్ద వాణిజ్యభాగస్వామి కాగా, ఎమిరేట్స్‌కు భారత్ రెండో అతిపెద్ద వాణిజ్యభాగస్వామి అని రెండుదేశాలుప్రకటించాయి. కాప్28 సదస్సుకు యుఎఇ అధ్యక్షత వహించగా ఇపుడు జి20 సదస్సుకు భారత్ అధ్యక్షత వహిస్తున్నదని, వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సదస్సు వాణిని వినిపించేందుకు భారత్‌చేస్తున్న కృషిని యుఎఇ అధ్యక్షుడు అభినందించారు. విదేశీ లావాదేవీలపరిధిలో యుఎఇ దిర్హామ్, భారతీయ కరెన్సీ రూపీని స్థానిక కరెన్సీగా చెలామణి చేసేందుకు రెండు సెంట్రల్ బ్యాంకులు ఒప్పందానికి వచ్చాయి. సెంట్రల్ బ్యాంకుల గవర్నర్లు యుపిఐ చెల్లింపుల వ్యవస్థను ఇంటర్‌లింకింగ్‌చేసేందుకు సైతం అవగాహనకు వచ్చారు. అబూదాబిలో ఐఐటి ఢిల్లీ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పందం జరిగింది. గుజరాత్ గిఫ్ట్‌సిటీలో అబూదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ కేంద్రం ఏర్పాటుకు ముందుకువచ్చింది. రెండుదేశాలు సమిష్టిగా సముద్రజలాల భద్రతను కొనసాగిస్తాయని, అలాగే ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుకు సిద్ధమేనని దేశీయంగాను, అంతర్జాతీయంగా కూడా ఉగ్రవాదంపై రాజీలేని పోరాటానికి ఎమిరేట్స్,భారత్‌లు సిద్ధమేనని మోడీ, ఎమిరేట్స్ అధ్యక్షుడు జాయేద్ అల్ నహ్యాన్‌లు ప్రకటించారు. అధ్యక్షభవనం ఖ్వాసిర్ అల్ వతన్‌లో యుఎఇ అధ్యక్షుడు స్వాగతం పలికి ప్రధాని గౌరవార్థం విందు ఇచ్చారు. స్థానికంగా సేంద్రీయ పద్దతిలో పండించిన కూరగాయాలతో తయారుచేసిన విందును ప్రధానికి వడ్డించారు. గోధుమలు, ఖర్జూర సలాడ్‌లతోపాటు మసాలా సాస్, కాల్చిన కూరగాయలను స్టార్టర్‌లుగా అందించారు. విందుకువిచ్చేసిన ప్రముఖులకు కాలీఫ్లవర్, క్యారెట్ తందూరి, నల్లపప్పు, హారీస్‌లను ప్రధానంగా వడ్డించారు. వీటితోపాటు స్థానికంగా పండించిన పండ్లు కూడా విందులోభాగం అయ్యాయి. ఈ వంటకాల్లో వాడిన నూనె కూడా కూరగాయలతో తయారుచేసిందే. ఈ విందులో పాలు,గుడ్డుతో చేసిన పదార్థాలు లేవని అబూదాబి అధ్యక్ష కార్యాలయం ప్రకటించింది.

# కాపాడుకుందాం..

≫ లక్ష్యాల ప్రాధాన్యతతో భారత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను చూసేందుకు మీరంతా భారత్‌కు రావాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు సాబా కోరోశీతోపాటు వివిధదేశాల పర్యటక మంత్రులు, ప్రపంచ పర్యాటకరంగప్రముఖులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

16-7-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
చతుర్దశి రా.08-59; ఆరుద్ర రా.02-21
వర్జ్యం ఉ.09-42 ల 11-24
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** చోర భయం పొంచి వుంది కనుక అప్రమత్తంగా ఉండటం మంచిది.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కర్కాటకం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం.రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**సింహం:** ఆదాయానికి తగిన ఖర్చులు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. అదనపు ఆదాయం లభిస్తుంది.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**వృశ్చికం:** గృహ లాభం. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**ధనుస్సు:** కుటుంబంలో మనస్పర్థలు. వృథా ఖర్చులుంటాయి. శుభ వార్తలు వింటారు.

**మకరం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. కుటుంబంలో ఐకమత్యం లభిస్తుంది.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వాహన యోగం. పనులు పూర్తవుతాయి.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది వ్యాపారులకు సమస్యలు.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

# నిర్ణీత వ్యవధిలో తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునీకరణ

## చురుకుగా జరుగుతున్న అభివృద్ధి పనులు: జనరల్ మేనేజర్ ఎకె జైన్


తిరుపతి రైల్వే స్టేషన్‌లో చురుకుగా జరుగుతున్న అభివృద్ధి పనులు

**గుంతకల్లు రైల్వే, జులై 15 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేసేందుకు సమన్వయంతో అహర్నిశలు కృషి చేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. రైల్వే మంత్రిత్వ శాఖ రూపొందించిన రైల్వే స్టేషన్‌లో ప్రధాన నవీకరణ, ఆధునీకరణ ప్రాజెక్టులలో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని తిరుపతి రైల్వే స్టేషన్‌కు కూడా స్థానం దక్కడం శుభపరిణామం. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుపతి తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వాముల వారిని దర్శించుకునేందుకు సందర్శించే యాత్రికులకై రైల్వే స్టేషన్‌లో పనుల నిర్వహణలో మరింత అప్రమత్తంగా, జాగ్రత్తలు తీసుకుంటూ పనులు పూర్తి చయాలని, బాలాజీ మహారాజు వారిని సందర్శించేందుకు విచ్చేసే యాత్రికులు, ప్రయాణికులను ఆకర్షించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో సౌందర్యపరంగా ఇంటీరియర్‌లతో రూపొందించిన ముఖద్వారం చూపరులను విశేషంగా ఆకట్టుకునేలా విశేషంగా మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన ఆదే శించారు.

**ప్రాజెక్టు తాజా పరిస్థితి :**

2022, మే మాసంలో ప్రారంభించిన ఈ పనులు 2025, ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నామన్నారు. అప్పటికే స్టేషన్ భవనానికి దక్షిణం వైపు కొత్త స్టేషన్ భవనం రానుండగా, దీని కోసం బేస్ మెంట్ ఫ్లోర్‌ను వందశాతం బేస్‌మెంట్ ఫ్లోర్ రూఫ్ స్లాబ్ కాస్టింగ్ 4, 5, 6 ప్లాట్ ఫారంలపై ఉన్న ఎయిర్ కన్కోర్స్ ఫౌండేషన్‌ల కాస్టింగ్ పని పూర్తి కాగా, మొదటి అంతస్తు స్థాయి రెండు వందల నిలువు వరుసల వరకు, రెండో అంతస్తు స్థాయి మరో వంద నిలువు వరుసల వరకు పెంచారు. వాహనాల నిలుపుదలకై గ్రౌండ్ ఫ్లోర్‌లో రాకపోకలకై ప్రత్యేక ప్రాంగణం, బుకింగ్ కౌంటర్, వెయిటింగ్ లాంజ్‌లు నిర్మిస్తుండగా, మొదటి, రెండో అంతస్తుల్లో కామన్ వెయిటింగ్ హాళ్లు, మహిళా ప్రయాణికులకై వేచి యుండు ప్రాంతాలు, టాయిలెట్లు, క్లాక్ రూములు, ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేస్తున్నారు. 29లక్షల లీటర్ల సామర్థ్యంతో భూ గర్భ ట్యాంకు పునాదులు పనులుకూడా పూర్తికాగా, నీటిని అవసరాలకై వినియోగించుకునేందుకు వాటర్ రీ సైక్లింగ్, మురుగు నీటి శుద్ధి చేసే ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వీటితో బోగీల బాహ్య క్లీనింగ్, గార్డెనింగ్ మొదలైన వాటికి ఉపయోగిస్తారు. ప్రస్తుతం 24 లక్షలతో మురుగు నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి పునాదుల తవ్వకంపని కాంక్రీటు నిర్మాణాలు 70 శాతం మేర పూర్తికాగా, నీటిని అవసరాలకై వినియోగించుకునేందుకు వాటర్ రీ సైక్లింగ్, మురుగునీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వీటితో బోగీల బాహ్య క్లీనింగ్, గార్డెనింగ్ మొదలైన వాటికి ఉపయోగిస్తారు. ప్రస్తుతం 24 లక్షలతో మురుగు నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి పునాదుల తవ్వకంపని కాంక్రీటు నిర్మాణాలు 70 శాతం మేర పూర్తికాగా, ప్లాట్‌ఫారమ్ 4, 5, 6లలో 90 శాతం ఎయిర్ కన్కోర్స్ ఫౌండేషన్ కాస్టింగ్ పనులు పూర్తయ్యాయి. వీటికి సంబంధించి ప్లాట్ ఫారం 01లో చేపట్టిన పనులు వేగంగా జరుగుతున్నాయి. బేస్మెంట్‌ఫ్లోర్ యొక్క నిలువు వరుసలు, ట్యాంక్ ఎయిర్ కోర్సులలో సుమారు 14,100 క్యూబిక్ మీటర్ల కాంక్రీటును వినియోగించగా, ఇప్పటి వరకు 2,800ల మెట్రిక్ టన్నుల రిన్ ఫోర్స్‌ంటు స్టీల్‌ను పునాదులు, రిటైనింగ్ గోడలు, బేస్ మెంట్ రూఫ్‌స్లాబ్, భూగర్భ ట్యాంక్ మురుగు నీటి ప్లాంట్, ఎయిర్ కన్కోర్స్ ఫౌండేషన్‌లలో వినియోగించారు.



## పూర్ణాహుతితో కోదండరాముని పవిత్రోత్సవాలు ముగింపు

**తిరుమల, జులై 15 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న కోదండరామ స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు శనివారం పూర్ణాహుతితో ముగిశాయి. అంతకుముందు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సీతాలక్ష్మణసమేత కోదండరామస్వామి ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా స్నపనతిరుమంజనం అభిషేకించారు. సాయంత్రం సీతారామ లక్ష్మణులు బంగారు తిరుచ్చిపై ఆలయమాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి యాగశాలలోవైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, ఉత్సవమూర్తులను, ప్రధాన కుంభాన్ని విమాన ప్రదక్షిణంగా సన్నిధికి చేర్చడం, కుంభా ఆవాహన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఎఇఒ పార్థసారధి, వైఖానస ఆగమ సలహాదారుడు మోహనరంగాచార్యులు, కంకణభట్టార్ ఆనంద కుమార దీక్షితులు, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్ పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత

### టిటిడి విశ్రాంత ఉద్యోగుల నూతనకార్యవర్గం ఎన్నిక



**తిరుమల, జులై 15 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం శనివారం ఎన్నికైంది. సంఘం అధ్యక్షుడు ప్రభాకరరెడ్డితోపాటు ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం నాయకులు ప్రమాణాస్వీకారం చేశారు. టిటిడి జనరల్ ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు (నోకేస్ట్ నోకేడర్) మునివెంకటరెడ్డి, సెక్రటరీ ఆఫ్ జనరల్ రామకృష్ణ, టిటిడి ఉద్యోగుల బ్యాంకు యూనియన్ అధ్యక్షుడు చీర్లకిరణ్, ఉపాధ్యక్షురాలు హేమలత, కోశాధికారి ఎల్ఎన్‌వి రవికుమార్, సంఘనాయకులు, సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జనరల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ హేమకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎస్ రాయుడు, యువరాజ్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎపిలో ఇల్లులేని పవన్ మంత్రులను తూలనాడడమా?

### ఘాటుగా ప్రశ్నించిన మంత్రి రోజా



**పగిడ్యాల, జులై 15, ప్రభాతవార్త:** ఎపిలో ఇల్లుకూడా లేని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఎంఎల్ఎలను, మంత్రులను సిఎంను సహితం ఎవడనీ మాట్లాడుతున్నాడనీ ఏమైనా సంస్కారంవుందా అనీ పర్యటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధిశాఖ మంత్రి అర్‌కె రోజా అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో ఎపి శాప్ చైర్మెన్ బైరెడ్డి స్వగృహంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రోజా మాట్లాడుతూ ఏపిలో ఇల్లుకూడా లేనివాడు ఏమి మాట్లాడుతున్నాడనీ, 175 నియోజకవర్గాలో జనసేనకు అభ్యర్థులుకూడా లేరనీ, 2024రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీ అభ్యర్థులు 175 నియోజవార్గలో విజయకేతనం ఎగురవేయడం తధ్యమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడాబివృద్ధికోసం నిధులను కేటాయించడంతో పాటు ఇండోర్ స్టేడియంలను ఏర్పాటు చేశామనీ, అందుకు నిదర్శనం నందికొట్కూరు, పగిడ్యాలలో రెండు ఇండోర్‌స్టేడియంలు రూ.2.38కోట్లతో నిర్మాణంచేసి ప్రారంభించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి వారి సిఎం ప్రైజ్‌మనీ ఇవ్వడం జరిగిం దన్నారు. రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి సిఎం కప్ ప్రైజ్‌మని తిరుపతిలో క్రీడాకారులకు అందజేయడం జరిగిందన్నారు. క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సంబరాలు నిర్వహించామన్నారు.

బైరెడ్డి సిద్ధార్థరెడ్డి యువకుడు ఏదైనా మంచి పనులు చేయాలనీ తపనకల్గిన యువకుడనీ కితాబు ఇచ్చారు. తనకు క్రీడలంటే ఎంతో ఇష్టమనీ, ఉభయుల సమన్వయంతో శక్తివంచనలేకుండా క్రీడాభివృద్ధికోసం కృషిచేస్తున్నామనీ మంత్రి రోజా అన్నారు. శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సహంతో స్థానిక సంస్థలు, జెడ్పీటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించడం జరిగిందన్నారు. వందలాదిమందికి ఇళ్లపట్టాలు, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి, అదేవిధంగా నియోజకవర్గంలోఅభివృద్ధి కోసం నిదులు మంజూరు చేసినందుకు సిఎంకు మంత్రి రోజాకు ధన్యవాదాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీ నాయకులు డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున రెడ్డి, జెడ్పీటీసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటీసి పుల్యాల నాగిరెడ్డి, బంగా జెడ్పీటిసి జగదీశ్వరరెడ్డి, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, సర్పంచ్ పెరుమాల శేషన్న, మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ రామకృష్ణారెడ్డి, కాటంరామేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, నియోజకవర్గంలోని వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముఖ్యంగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం విశేషం.

## సిఐ తీరుపై మానవహక్కుల కమిషన్ సీరియస్



**శ్రీకాళహస్తి, జులై 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి అర్బన్ సిఐ అంజూ యాదవ్ వ్యవహారం, వ్యవహరించిన తీరు ప్రభుత్వాన్ని, పాలకులను ఇరకాటంలో పెట్టింది. ముందునుంచి కొన్ని వివాదాస్పద అంశాల్లో సిఐ అంజూ యాదవ్ కీలకంగా మారుతున్నారు. ముఖ్యంగా ఆమె 'చేయి చేసుకోవటం' ఇది మొదటి సారి కాదు. గతంలో ఓ హోటల్ వద్ద మహిళా యజమానిపై చేయి చేసుకోవటం ఆమె కాళ్లా వేళ్లా పడుతున్నా లాక్కుని రావటం సంచలనం సృష్టించగా బుధవారం ప్రశాంతంగా జనసేన నాయకులు ఆందోళనకు దిగగా వారిని అడ్డుకోవటం పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లటం జరిగింది. అయితే పోలీసు స్టేషన్ ఆవరణలోకి పార్టీ నాయకులు ప్రవేశించి మౌనంగా నిల్చుని ఉండగా స్టేషన్‌నుంచి సిఐ పరుగెత్తుకుంటూ వచ్చి కొట్టే సాయి అనే యువకుని చెంపలపై రెండు చేతులతో కొట్టడం చూపరులను కలచి వేసింది. ఓ పోలీస్ అధికారి ఇలా చేయటం సమంజసమా? అని నిర్ఘాంతపోయారు. అయితే ఈ సంఘటనపై పార్టీ నాయకులు పవన్ కల్యాణ్ స్పందించారు. తానే శ్రీకాళహస్తి వచ్చి పోలీసులతో తేల్చుకుంటానని ప్రకటించారు. అంతేకాక సోమవారం ఆయన తిరుపతి వచ్చి ఎస్పితో చర్చించుటకు ఖరారుచేసారు.

**స్పందించిన మానవ హక్కుల కమిషన్:**

శ్రీకాళహస్తిలో ప్రశాంతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తున్న జనసేన పార్టీ నాయకులపై సిఐ అంజూయాదవ్ వ్యవహరించిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసు వ్యవస్థనే విమర్శల పాల్జేసింది. ఈ నేపథ్యంలో గతంలో కూడా వివాదాస్పదమైన సిఐ అంజూ యాదవ్‌కు సంబంధించి మానవ హక్కుల కమిషన్ సూమోటోగా తీసుకుంది. ఈ అంశంపై సిఐ నుంచి డివైయస్‌పి, ఎస్‌పి, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు నోటీసులు జారి చేస్తూ సంజాయిషి ఇవ్వాలని ఆదేశించారు. మరి వివాదాస్పద పోలీసు అధికారి తీరుపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## పర్యవేక్షణ లోపం: భక్తులే హారతిచ్చే పరిస్థితి!

### వివాదస్పదమైన సాయిధరమ్‌తేజ్ హారతి


చెంగల్వరాయస్వామి ఆలయం వద్ద హారతులిస్తున్న సాయిధరమ్‌తేజ

**శ్రీకాళహస్తి, జులై 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనలో అడుగుడుగునా నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం కళ్లకు కట్టినట్లు కనబడుతుంది. ఆలయంలో పర్యవేక్షణ లోపం సంప్రదాయాలు, ఆచారాలకు విఘాతంగా మారింది. ఓ భక్తుడు ఆలయంలో చెంగల్వరాయస్వామికి హారతి ఇచ్చాడంటే ఇక్కడ పని చేస్తున్న పూజారి ఏమైనట్లు అనేది చర్చనీయాంశంగా మారింది. ఆలయాధికారులు 'రాహుకేతుదోష నివారణ పూజల్లో ఆదాయాలనులెక్కించుకుంటున్నారు'తప్ప ఆలయంలో సంప్రదాయాలు ఆచారాలు సంస్కృతి ఏమౌతుందనే అంశం పట్టించుకోవటం లేదు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి వారి గర్భాలయంలో స్వామి మూలవిరాట్టుకు అభిషేకాలను తాకి చేయరు. అంతేకాక ఇక్కడ కేవలం భరద్వాజ గోత్రీ కులే అభిషేకాలు నిర్వహిస్తారు. అభిషేకాలు దీక్షా గురుకుల్స్ ఉంటారు. వారే అభిషేకాలు జరుపుతారు. ఇక ఆలయంలోని ప్రతి పరివార దేవత వద్ద ఒక్కొక్క పూజారి ఉంటారు. వారే హారతులిస్తారు. అయితే శుక్రవారం సాయి ధరమ్‌తేజ శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చారు. ఆయన ఆకాశ వినాయకుని ఆలయం వద్దనుంచి చెంగల్వరాయ స్వామి ఆలయం వద్దకు వచ్చారు. అక్కడ స్వామి ఆలయం గడప వద్ద హారతి పళ్లెం ఉంది. దాంతో సినీనటుడు అత్యుత్సాహంతో హారతి పళ్లెంతో స్వామికి హారతి ఇచ్చారు. ఈ సమయంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ కూడా ఉన్నారు.

## రామాయణ పారాయణంతో ధర్మం పెంపొందుతుంది

### పూర్ణాహుతితో ముగిసిన షోడశదినసుందరకాండ



**తిరుమల, జులై 15 ప్రభాతవార్తప్రతినిధి:** వాల్మీకి మహర్షి రచించిన రామాయణ మహాకాండను పారాయణం చేయడం వల్ల ధర్మం పెంపొందుతుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం వసంత మండపంలో జరిగిన షోడశదినసుందరకాండ పారాయణం ముగింపు సందర్భంగా పూర్ణాహుతితో రామాయణ పారాయణ యజ్ఞం ముగిసింది. అనంతరం ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రిందట ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి నుంచి ప్రపంచంలోని సర్వమానవాళిని, జీవరాశులను కాపాడాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకుంటూ తిరుమలక్షేత్రంలో సుందరాకాండ, బాలాకాండ, అయోధ్యకాండ, యుద్ధకాండ, అరణ్యకాండ, కిష్కిందకాండ వంటి పారాయణ యజ్ఞాలను కోవిడ్ సమయంలో ప్రారంభించామని తెలిపారు. వాల్మీకి మహర్షి రచించిన ప్రతి శ్లోకాన్ని క్షుణ్ణంగా పద్యతాత్పర్యాలతో నాదానీరజనం వేదికగా పండితులతో కలసి వివరిస్తున్నామని, భక్తులందరూపారాయణ రికార్డింగ్స్‌ని, శ్లోకాలను వాటి తాత్పర్యాలను, పూజా విధానాన్ని ఎస్వీబీసీ వెబ్‌సైట్స్‌నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు. అనంతరం ఇఒ ధర్మారెడ్డి దంపతులుతో వేదపండితులు పూర్ణాహుతి వేదోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, వేదవిద్యాపీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని, విజిఒ బాలిరెడ్డి, వేద పరిశోధక విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

## రేపు 'ఆణివార ఆస్థానం'

### నేడు విఐపి బ్రేక్‌సిఫార్సులేఖలు తీసుకోరు

**తిరుమల, జులై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో సోమవారం 'సాలకట్ల ఆణివార ఆస్థానం' నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేశారు. ఇదే సమయంలో విఐపి బ్రేక్ దర్శనాలను రద్దుచేసిన టిటిడి ఆదివారం ఎటువంటి సిఫార్సులేఖలు స్వీకరించబోమని తెలిపింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టిటిడికి సహకరించాలని కోరారు.

## సినీ ఫక్కిలో ఉపాధ్యాయుడి హత్య

### నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు

**విజయనగరం, జులై 15 ప్రభాతవార్త :** రాజాం మండల పరిధిలోని ఒమ్మి, కొత్తపేట జంక్షన్ వద్ద శనివారం ఉదయం ద్విచక్ర వాహనంపై రాజాం వస్తున్న తెర్లాం మండలం ఉద్దవోలు గ్రామానికి చెందిన వేగిరెడ్డి కృష్ణమూర్తి అనే వ్యక్తిని బొలెరో వాహనంతో ఢీ కొట్టాడు. అదే వాహనంతో ఈడ్చుకుని వెళ్లి కొన ఊపరితో కొట్టుమిట్టాడుతున్న కృష్ణమూర్తిని బొలెరో వాహన చోదకుడు కొట్టి హత్య చేసి పారిపోయాడంటూ ఆటో డ్రైవర్ రాము చూసి చెబుతున్నాడు. ఈయన గతంలో సర్పంచ్ పదవి చేపట్టి, ప్రస్తుతం ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్నాడు. గ్రామంలో మంచికి మారుపేరుగా నిలిచాడని గ్రామస్తులు తెలిపారు. ఈయన ప్రస్తుతం రాజాం పట్టణ కేంద్రం గాంధీ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని హత్య చేసిన బొలెరో వాహన డ్రైవర్‌ను పట్టుకుని అరెస్టు చేయాలంటూ రహదారులపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసు కున్న పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ఈ విషయం సద్దుమణిగింది.

## వరదలపై ముందస్తు చర్యలు తీసుకుంటాం

### గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుంటాం

### ప్రజా ప్రతినిధుల ద్వారా తెరపైకి అనేక సమస్యలు

### ఎయస్ఆర్ జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్


వరద సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జెసి జె శ్రీనివాస్

**చింతూరు జులై15 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నదులకు వరదలు సంభవిస్తె ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. చింతూరు ఐటిడిఎలో శనివారం నిర్వహించిన వరద సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు. నాలుగు మండలాల నుంచి వరద సమీక్షా సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు గత ఏడాది తమ తమ ప్రాంతాల్లో వరదల సమయంలో జరిగిన నష్టం, ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, సర్వం వరద మయం కావటంతో కనీసం త్రాగటానికి కూడా మంచినీళ్లు తొరకని పరిస్థితి గురించి, అటువంటి పరిస్థితులు మళ్లి వరదల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనేక చోట్ల పడవలు అందుబాటులో లేకపోవటం, ఒక వేళ అందుబాటులో ఉన్న డిజిల్ లేకపోవటం వంటి అనేక సమస్యలు ప్రజలను పట్టి పీడించాయని, చదవలవాడ పంచాయితీలో సకాలంలో వైద్యం అందక ఒక గర్భిణి ప్రాణాలు కోల్పోయిన ఘటనను చింతూరు జెడ్‌పిటిసి గుర్తు చేశారు. 1986 తరువాత ఈ స్థాయిలో వరదలు రావటం గతఏడాది జరగటంతో అనేక గ్రామాలు నీటమునిగిపోయి, ఫ్లడ్ స్టాక్ పాయింట్లు నీటమునగటం, బఫర్ స్టాక్స్ మునిగిపోవటం వంటి ఘటనలు జరిగి ప్రజలు గుక్కెడు నీళ్లకోసం, పిరికెడు మెతుకుల కోసం అనేక మంది అవస్థలు పడ్డారని, వరద నీళ్లను తప్పని పరిస్థితుల్లో త్రాగి వ్యాధులబారిన పడ్డారని, మలేరియా వంటి వ్యాధులు సంభవిస్తె ఒక దశలో పారాసెటమాల్ మాత్ర కూడా కొన్నిచోట్ల దొరకలేదని, అటువంటి పరిస్థితులు నేర్పిన అనుభవాలను దృష్టిలో పెట్టుకోని వరద ముప్పులేని ప్రాంతాల్లో బఫర్ స్టాక్స్ పెట్టుకోవటం, రహదారి సౌకర్యం కోల్పోయే ప్రాంతాల్లో ఉన్న పిహెచ్‌సిల్లో మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవటం, వరదల సమయంలలో పాముకాటుకు గురయ్యే అవకాశాలు ఉండడటంతో ఆ మందులు కూడా ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని, ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి కంట్రిబోట్స్, లాంచీలు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజా ప్రతినిధులు తమకు ఎదురైన అనుభవాలను వరద సమీక్షా సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకోని వెళ్ళారు.

దాంతో స్పందించిన అధికారులు తమకు అందిన సమాచారాన్ని భేరిజు వేసుకోని సమస్యలను ఉన్నతాధికారులకు ,ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి ముందస్తు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ముంపు ప్రాంతాల్లో నివశించేవారికి రెండు నెలల అడ్వాన్స్ రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. నాలుగు మండలాల పరిధిలోని మండల స్థాయి అధికారులు మండల స్థాయిలో వరద సమీక్షా సమావేశాన్ని ఏర్పాటుచేసుకోని వరదలు సంభవిస్తె ఎగువ ప్రాంతాలకు ప్రజలను తరలించి వారికి సౌకర్యాలు ఏర్పాటు చేయటం, వరదల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుకోని ప్రజలను అప్రమత్తం చేయటం, కమిటిలు ఏర్పాటు వంటివి ఏర్పాటు చేసుకోని ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ప్రాణా, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకునేలా అధికారులకు సూచనలు జారిచేశామని, మండల స్థాయిలోని రేషన్ డీలర్లు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి, బోటు యజమాన్లు, ట్రాక్టర్ యజమానులతో సమావేశం ఏర్పాటుచేసుకోని ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించినట్టు ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరె, ఎయస్‌పి రోహిత్, డియఫ్‌వో పుష్ప సౌజన్యలతో పాటు నాలుగు మండలాల తాశీల్దార్లుల, యంపిడివోలు, జిసిసి అధికారులు, ఐసిడియస్, పంచాయితీ కార్యదర్శులు, వైద్యఆరోగ్యశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరైనారు.

## ప్రభుత్వ వైద్యశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

**విజయవాడ, జులై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని కీలక ప్రభుత్వ వైద్యశాలల్లో 41 స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ 590 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఎపి మెడికల్ సర్వీసెస్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర వైద్యశాఖలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) పరిధిలోకి ఈ పోస్టులు వస్తాయి. ఈ నెల 17 నుంచి వెబ్‌సైట్ ఆన్‌లైన్ అప్లికేషన్‌లు అందుబాటులో ఉంచుతారు. ఈ నెల 26 దరఖాస్తుకు చివరి గడువు,. ఇక ఓసీ అభ్యర్థులు రూ.1000, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇడబ్ల్యుఎస్, దివ్యాంగుల అభ్యర్థులు రూ.500లు చొప్పున దరఖాస్తు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐదు కొత్త వైద్య కళాశాలలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన కడప మానసిక ఆరోగ్యవైద్యశాల, పలాస కిడ్ని రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వైద్య పోస్టుల భర్తీకి అనుమతులు వచ్చాయి. ఈ పోస్టులు భర్తీలో భాగంగా తాజా నోటిఫికేషన్ విడుదల చేసారు. ప్రభుత్వాస్పత్రుల్లో ఒక్క పోస్టు కూడా ఖాళీగా ఉండకుండా చర్యలు తీసుకోవాలన్న సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖ 50వేలకుపైగా పోస్టులను భర్తీ చేసింది. అంతే కాకుండా ఇప్పటికి ఆయా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీలుగా ఉన్న పోస్టులను గుర్తించి వెంటవెంటనే భర్తీచేసే దిశలో వైద్యఆరోగ్యశాఖ చర్యలు తీసుకుంటుంది. ల్యాబ్‌లు, రేడియాలజీ విభాగాల్లో సాంకేతిక సిబ్బంది విషయంలో ఖాళీలను వెనువెంటనే భర్తీ చేయాలని నిర్ణయించింది.

భూమి నుంచి అంత రిక్షంలోకి కేవలం 16 నిమిషాల వ్యవధిలోనే వెళ్లిన ఉపగ్రహం భూభ్రమణం 24 రోజులు చేయాల్సి ఉంది. ఆ తర్వాత చంద్రకక్ష్యలో 17రోజులు పరిభ్రమించాల్సి ఉంది. అనంతరం అసలు సిసలైన జాబిలి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది. ఇదంతా 41 రోజుల పరిశోధనలతో ముగిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటి నుంచే ఉపగ్రహాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకొని భూకేంద్రాల నుంచి దాని గమనాన్ని నిర్దేశిస్తున్నారు. ఇంత దూరం ఎంతో భారమైనప్పటికీ దీన్ని 'భలేమంచి చౌకబేరంగా' కొందరు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇతర దేశాలు ఇంకా తక్కువ కాలంలోనే తమ ఉపగ్రహాలను చంద్రునిపైకి పంపుతున్నాయని కొందరు లెక్కలు తేలుస్తున్నప్పటికీభారత్‌కు ఉన్న వనరులను బట్టి గ్రహాలపై పరిశోధనల్లో ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తున్న మన ఇస్రోఈ మార్గాన్నే దగ్గరదారిగాభావించకతప్పదు. చంద్రయాన్-3 ఉపగ్రహంలోని ల్యాండర్, రోవర్‌అనే శక్తివంతమైన పరికరాలు ఆగస్టు 23లేదా 24తేదీలలో చంద్రుని దక్షిణధ్రువంపై క్షేమంగా దిగి 14రోజుల పాటు పరిశోధనలు జరపాల్సి ఉంది. వాస్తవానికి అది జరిగినప్పుడే మన ప్రయోగంలో పూర్తివిజయం సాధించినట్లు లెక్క వేయాల్సి ఉంది. అయితే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యకు చేర్చిన క్షణాల్లోనే దేశ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తల్లో ఉత్సాహం ఇనుమడించింది. ఈసారి గతంలోలాగా కాకుండా జాబిలిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి తీరుతుందని దేశ ప్రజల్లో గట్టి నమ్మకం ఏర్పడింది.



# ప్రయోగం ముగిసింది.. ప్రయాణం మిగిలింది

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి**

చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగం దిగ్విజయంగా ముగిసింది. ఇక దాని ప్రయాణం మిగిలి ఉంది. సుమారు మూడు లక్షల 84 వేల కిలోమీటర్ల దూరం చంద్రయానం జరగాల్సి ఉంది. 41 రోజుల తర్వాత జాబిలిపై పరిశోధనలకు సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే అంతర్జాతీయంగా మన ఇస్రోకు పెద్దపేరు వస్తుంది. గత వారంరోజులుగా భారత దేశంలోని అన్ని భాషల పత్రికలు, మీడియా, సోషల్ మీడియా అనే తేడాలేకుండా చంద్రయాన్-3 మీద ఎన్నో ఆసక్తికర కథనాలు ప్రచురించడం, చూపించడం, వినిపించడం జరిగింది. మన బాహుబలి రాకెట్ శుక్రవారం చంద్రయాన్-3ని కేవలం 16 నిమిషాల 6 సెకన్ల వ్యవధిలో వడివడిగా అంతరిక్షానికి మోసుకెళ్లింది. భూమికి 170 కిలోమీటర్ల తక్కువ దూరం, 36,500 కిలోమీటర్ల ఎక్కువ దూరంలో నిర్దేశిత దీర్ఘ వృత్తాకార కక్ష్యలో ప్రవేశపెట్టింది. శ్రీహరికోట నుంచి ఉపగ్రహాలను మోసుకెళ్లిన రాకెట్లలో ఇది 89వది. ఎల్‌విఎం3-ఎం4 పేరుతో ఈ బలశాలి అయిన రాకెట్‌ను ఇస్రోశాస్త్రవేత్తలు రూపొందించారు. అంతకుముందు జిఎస్‌ఎల్‌వి మార్క్3 పేరుతో ఇదే తరహా రాకెట్లను మూడింటిని నిర్మించి ఉన్నారు. అయితే జిఎస్‌ఎల్‌వి మార్క్2 పేరుతో కూడా నాలుగు దశలతో నిర్మించే ఇంకో తరహా రాకెట్ ఉన్న కారణంగా ఇస్రో జిఎస్‌ఎల్‌వి మార్క్3 పేరును ఎల్‌విఎం3-ఎం4గా మార్చింది. కొత్త సిరీస్‌లో నాలుగు బాహుబలి రాకెట్లు రూపొందించారు. ఇవన్నీ విజయవంతం అయ్యాయి. నాలుగు వేల టన్నుల బరువైన ఉపగ్రహాలను అంతరిక్షంలోకి అలవోకగా తీసుకెళ్లే సామర్థ్యం ఈ బాహుబలి రాకెట్లకుఉంది. చంద్రయాన్-3 ఉపగ్రహం కూడా దాదాపు అంతే బరువు కలిగి ఉంది. ఒక్క ఏడాది కాలంలోనే ఈ తరహా అతి బరువైన రాకెట్లను మూడింటిని విజయవంతంగా ప్రయోగించి ఇస్రో హ్యాట్రిక్ కొట్టింది. 642 టన్నుల బరువు కలిగిన ఈ రాకెట్లు పదేపదే నిర్మించడం అంత ఆషామాషీ కాదు. ఇందుకు 400 టన్నుల ఘన ఇంధనం, 110 టన్నుల ద్రవ ఇంధనం, 25 టన్నుల క్రయోజనిక్ ఇంధనం సమకూర్చుకోవాల్సి ఉంది. ఇందులో అతిశీతల క్రయోజనిక ఇంధనాన్ని అతిభద్రంగా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రానికి తీసుకొచ్చి భద్రపరచాల్సి ఉంది. పైగా శాటిలైట్లలో అదనపు ఇంధనం తప్పనిసరి. చంద్రయాన్-3 ఉపగ్రహంలో అయితే దాని ప్రయాణం సుదీర్ఘకాలం జరగాల్సిన కారణంగా ఎక్కువ ఇంధనం ఏర్పాటు చేయక తప్పలేదు. భూమి నుంచి అంతరిక్షంలోకి కేవలం 16 నిమిషాల వ్యవధిలోనే వెళ్లిన ఉపగ్రహం భూభ్రమణం 24 రోజులు చేయాల్సి ఉంది. ఆ తర్వాత చంద్ర కక్ష్యలో 17రోజులు పరిభ్రమించాల్సి ఉంది. అనంతరం అసలు సిసలైన జాబిలి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది. ఇదంతా 41 రోజుల పరిశోధనలతో ముగిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటి నుంచే ఉపగ్రహాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకొని భూకేంద్రాల నుంచి దాని గమనాన్ని నిర్దేశిస్తున్నారు. ఇంత దూరం ఎంతో భారమైనప్పటికీ దీన్ని 'భలే మంచి చౌకబేరంగా' కొందరు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇతర దేశాలు ఇంకా తక్కువ కాలంలోనే తమ ఉపగ్రహాలను చంద్రునిపైకి పంపుతున్నాయని కొందరు లెక్కలు తేలుస్తున్నప్పటికీ భారత్‌కు ఉన్న వనరులను బట్టి గ్రహాలపై పరిశోధనల్లో ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తున్న మన ఇస్రో ఈ మార్గాన్నే దగ్గర దారిగా భావించక తప్పదు.



చంద్రయాన్-3 ఉపగ్రహంలోని ల్యాండర్, రోవర్ అనే శక్తివంతమైన పరికరాలు ఆగస్టు 23 లేదా 24 తేదీలలో చంద్రుని దక్షిణ ధ్రువంపై క్షేమంగా దిగి 14రోజుల పాటు పరిశోధనలు జరపాల్సి ఉంది. వాస్తవానికి అది జరిగినప్పుడే మన ప్రయోగంలో పూర్తి విజయం సాధించినట్లు లెక్క వేయాల్సి ఉంది. అయితే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యకు చేర్చిన క్షణాల్లోనే దేశ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తల్లో ఉత్సాహం ఇనుమడించింది. ఈసారి గతంలోలాగా కాకుండా జాబిలిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి తీరుతుందని దేశ ప్రజల్లో గట్టి నమ్మకం ఏర్పడింది. శాస్త్రవేత్తలు కూడా ధీమాగా కనిపిస్తున్నారు. ఈ రాకెట్ ప్రయోగంతోనే తాము పూర్తి విజయం సాధించలేదని అటు శాస్త్రవేత్తలకు తెలుసు. ఇటు దేశ ప్రజలకూ తెలుసు. అయినప్పటికీ భారతదేశ ప్రజలు తొలిదశ చంద్రయానాన్ని అంటే మన బాహుబలి రాకెట్ ఘన విజయాన్ని చాలా గొప్పగా చెప్పుకున్నారు. అసలు ఈ ప్రయోగం వీక్షించడానికే పోటీలు పడ్డారు. షార్ వారు వీక్షకులను ఆన్‌లైన్ ద్వారా ఆహ్వానిస్తే కేవలం గంటన్నర వ్యవధిలో 9వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారు. దీనితో ఎన్నో వేలమంది ఔత్సాహికులు నిరాశ చెందక తప్పలేదు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా దేశంలోని విభిన్న ప్రాంతాల ప్రజలు చంద్రయాన్‌ను వీక్షించడానికి దరఖాస్తులు చేసుకుంటే అంతేమంది శుక్రవారం తెల్లవారుజాము నుంచి షార్ మార్గంలో బారులు తీరారు. తెలుగు రాష్ట్రాల్లోనూ అటు శ్రీకాకుళం నుంచి అదిలాబాద్ దాకా ఉత్సాహంగా తరలివచ్చారు. ప్రయోగం సమయాన ఈలలు వేశారు. చప్పట్లు చరిచారు. కేరింతలు కొట్టారు. విజయవంతం కాగానే షార్ కేంద్రం ప్రధానగేటు వద్దకు వెళ్లి అక్కడున్న నమూనా రాకెట్ల చుట్టూ చేరి ఫొటోలు తీసుకున్నారు. సెల్ఫీలు దిగారు. అభివృద్ధి చెందిన పెద్దపెద్ద నగరాల నుంచి అత్యంత ఖరీదైన కార్లు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట-శ్రీహరికోట మార్గంలో లెక్కకు మించి కనిపించాయి. చీమల బారుల్లా కార్లు నిండిపోయాయి. వచ్చిన వారంతా సాహో ఇస్రో.. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. గ్రహాల పరిశోధనలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అగ్ర రాజ్యాలకు ఏమాత్రం తీసిపోమని చంద్రయాన్ ద్వారా మరోసారి చాటి చెప్పాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ పరిశోధనలకు ఇప్పుడు బీజం పడలేదు. గతం లో ఇస్రో ఛైర్మన్లుగా పనిచేసిన ఎంతోమంది జాబిలి పరిశోధనలపై ఉత్సాహం చూపించారు. చంద్రయాన్-1ను ప్రయోగించినప్పుడు ఛైర్మన్‌గా మాధవన్ నాయర్ ఉన్నారు. చంద్రయాన్-2 ప్రయోగించినప్పుడు ఇస్రోఛైర్మన్‌కె.శివన్, ప్రస్తుతం చంద్రయాన్-3 ప్రయోగ సమయంలో ఎస్.సోమనాథ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. వీరితో పాటు అంతరిక్ష పితామహుడు, దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ అంతరిక్ష పరిశోధనల్లో తన సహచర శాస్త్రవేత్తలను ఉత్సాహపరచడం కాకుండా సుదూరంగా ఉన్న గ్రహాలను కూడా శోధించాలని పిలుపునిచ్చారు. శ్రీహరికోట కేంద్రాన్ని అంతరిక్ష ప్రయోగ కేంద్రంగా గుర్తించిన విక్రమ్ సారాభాయ్, మొదట్లో ఈ ప్రాంత వాసులతో కలిసి తిరిగిన ఇస్రో ఛైర్మన్ ప్రొఫెసర్ సతీష్‌ధవన్ యుఆర్ రావు, డాక్టర్ కస్తూరి రంగన్, కె.రాధాకృష్ణన్, ఎఎస్ కిరణ్‌కుమార్ తదితరులు కూడా ఎప్పటికప్పుడు అంతరిక్షంలో మన అభివృద్ధిని ప్రపంచానికి చాటినవారే. శుక్రవారం ఈ రాకెట్ ప్రయోగ విజయం తర్వాత కేంద్రమంత్రి జితేంద్రసింగ్ శాస్త్రవేత్తలను అభినందించి కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష ప్రయోగాలపై చూపిస్తున్న శ్రద్ధాసక్తుల గురించి ప్రముఖంగా మాట్లాడారు. ఆగస్టు 23న ఈ సంబరాలు ద్విగుణీకృతం కావాలని ఆశిద్దాం. ●

# హింసావాదం!

పశ్చిమబెంగాల్

**ఎ.వి.వి ప్రసాద్**

భవిష్యత్తులో ఎన్నికల దృశ్యాలుఎంత భయంకరంగా ఉంటాయో చెప్పడానికి తాజా ఉదాహరణ పశ్చిమ బెంగాల్.అక్కడ జరిగినవి లోక్‌సభకో, అసెంబ్లీకో జరిగిన ఎన్నికలు కావు. గ్రామస్థాయిలోని పంచాయతి ఎన్నికలు. అంటే పార్టీల కంటె వ్యక్తుల పలుకుబడికే ప్రజలు ప్రాధాన్యమిస్తారు. కానీ పరిస్థితులు మారిపోయి, జాతీయ ఎన్నికలను తలపించేవిధంగా అవాంఛనీయ దృశ్యాలకు ఆలవాలం అవుతున్నాయి. ముఖ్యంగా హింసాకాండ అవధుల్లేకుండా పెరిగిపోతోంది.గతవారం కేవలం మూడురోజుల్లో దాదాపు 45 మంది వివిధ పార్టీల కార్యకర్తలు హింసాకాండలో మరణించారంటే, పరిస్థితులు ఎంతగా దిగజారాయో తెలుస్తుంది.తుపాకి పేలుళ్లు,బాంబుల మోతలు, పేలుడు పదార్థాల విస్ఫోటాలతో పోలింగ్ కేంద్రాలు దద్దరిల్లాయి. కొన్నిచోట్ల బ్యాలట్ బాక్స్‌లు ఎత్తుకుపోయారు. మరికొన్ని చోట్ల బ్యాలట్ పత్రాలను దగ్ధం చేశారు. గత శనివారం(8,జులై) పోలింగ్ సందర్భంగా ముర్షీదాబాద్, నాడియా, కూచ్‌బెహార్, దక్షిణ 24 పరగణాలు, ఇంకా మరికొన్ని ప్రాంతాల్లో పెద్దఎత్తున హింసాత్మక ఘటనలు జరిగి దేశం అంతటి దృష్టిని ఆకర్షించాయి. విషయం తెలియగానే గవర్నర్ ఆనంద్ బోస్ స్వయంగా ఆయా ప్రాంతాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఎవరు ఎందుకు ఆ హింసాకాండకు పాల్పడుతున్నారో ఎవరికీ తెలియదు. మరణించిన కార్యకర్తల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) తోపాటు, కాంగ్రెస్, సిపిఎం, ఐఎస్‌ఎఫ్ వారు కూడా ఉన్నారు. కూచ్‌బెహార్ జిల్లాలో తొలుత ఘర్షణలు తలెత్తి, అవి హింసాత్మకంగా మారడంతో బిజెపికి చెందిన ఓ పోలింగ్ ఏజెంట్ మరణించాడు. అది తెలియగానే అనేక ప్రాంతాల్లో ఒక్కసారిగా జ్వాలలు రేగాయి. మూడంచెలున్న పంచాయతీల్లో 73,887 సీట్లకు ఎన్నికలు జరిగాయి. రెండు లక్షల మంది అభ్యర్థులు పోటీపడ్డారు. అసలు ఎన్నికలు జరుగుతున్నాయనే విషయమే తెలియకుండా జరగవలసిన చోట ఇంత హింసాకాండ జరిగిందంటే, అంతమంది మరణించారంటే ఆ పాపం ఎవరిదనాలి? అన్ని పార్టీలు అందుకు బాధ్యత వహించవలసిందే. కేంద్ర బలగాలు కూడా పెద్దఎత్తునే మొహరించాయి. స్థానిక ఎన్నికల కోసం కేంద్రబలగాలు వచ్చాయంటేనేదానిలో అనుమానించవలసిన అంశలు ఏవో ఉన్నాయనిపించింది. చివరికి అదే జరిగింది. ప్రతిపక్షాలు వెంటనే రాష్ట్రపతి పాలనను డిమాండ్ చేశాయి. అయితేతప్పు అధికారపక్షానిదే అనికూడా చెప్పలేం. ఎందుకంటే ఆపార్టీ కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలోనే ప్రాణాలు కోల్పోయారు. అంటే ప్రతిపక్షాలు కూడా భారీగా హింసాకాండకు పాల్పడినట్లే కదా! పోలింగ్ కేంద్రాల వద్ద కార్యకర్తల తలలుపగిలాయంటే అది ఎంతటి దారుణమైన పరిస్థితితో అర్థమవుతుంది. జిల్లా పరిషత్‌లు, పంచాయత్‌సమితులు, గ్రామపంచాయత్‌లుమూడు అంచెలుగా ఉన్న స్థానిక సంస్థలకు చాలా ప్రశాంతంగా ఎన్నికలు జరిగిపోతుంటాయి. కానీ లోక్‌సభ ఎన్నికలు మరికొన్ని నెలల్లోనే జరుగుతుండడంతో ఈ స్థానిక ఎన్నికలను కూడా పార్టీలుప్రతిష్టాత్మకంగా తీసుకొని తాడోపేడో నిర్ణయించుకోవాలని భావించినట్లుగా కనిపిస్తుంది. 2013లో జరిగిన పంచాయత్ ఎన్నికల్లో అడ్రస్‌లేని బిజెపికి 2018 ఎన్నికలొచ్చేసరికి ఓటుబ్యాంక్ గణనీయంగానే పెరిగింది. సిపిఎంను పక్కకు నెట్టి, రెండోస్థానంలోకి వచ్చింది. అప్పటి నుంచి అధికార పార్టీకి సమఉజ్జీ కావడానికి బిజెపి ఎన్నిప్రయత్నాలు చేయాలో అన్ని చేస్తోంది.దాదాపు పన్నెండేళ్లుగా అధికారం చెలాయిస్తున్న టిఎంసి తన మొదటిస్థానం జారిపోకుండా ఉండడానికి ఎన్నితిప్పలు పడాలో అన్నీపడుతోంది.ఈఎన్నికలలో తృణమూల్ స్థానం పదిలంగానే ఉన్నా, బిజెపి మరింత ముందుకు వెళ్లింది. టిఎంసికి మూడింట రెండువంతుల పంచాయతులు లభించాయిగాని,దాదాపు 80శాతం సీట్లలో బిజెపిచాలా దగ్గరగా వచ్చింది. రాష్ట్రంలోని 42 లోక్‌సభనియోజకవర్గాలలో 12 చోట్ల బిజెపి ఆధిక్యత సాధించే స్థితికి వచ్చింది. 34 సీట్ల పరిధిలో ఆధిక్యత సాధించాలన్నది టిఎంసి లక్ష్యం. అయితే ఆ లక్ష్యానికి గండిపడేసరికి అసహనం కట్టలు తెంచుకొంది. అందుకేనేమో! ఫలితాలు వెలువడిన తర్వాత కూడా హింసాకాండ కొనసాగుతూనే ఉంది. గెలుపొందిన ఓ కాంగ్రెస్ అభ్యర్థి తన గ్రామం నుంచి మరోరాష్ట్రానికి వెళ్లిపోతూ 'ఇప్పట్లో ఇక్కడకు రాలేం, వచ్చిఉండలేం' అని వ్యాఖ్యానించాడంటే ఎంతటిదుర్భరమైన వాతావరణాన్ని ఈ పంచాయత్ ఎన్నికలు సృష్టించాయో అర్థమవుతుంది. పార్టీలు రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఈ ఎన్నికలను ఒక 'పరీక్ష'గా భావించడం వల్లనే ఇంతటి దారుణమైన పరిస్థితులు నెలకొన్నట్లు కనిపిస్తుంది.2021అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాని మోడీ విస్తృతంగా ప్రచారం చేసినా, టిఎంసి అత్యధిక మెజారిటీతో గెలుపొందింది. అప్పటి నుంచి ఆ రెండు పార్టీల మధ్యఘర్షణ వాతావరణం మరింత పెరిగింది. రాష్ట్రప్రభుత్వ అవినీతిపై ఆరోపణలు ఎక్కువయ్యాయి. ఎఫ్‌ఎస్‌సి, బొగ్గుస్మగ్లింగ్ కేసుల్లో పలువురు టిఎంసి నేతలు అరెస్టయ్యారు కూడా. ముఖ్యమంత్రి మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై సిబిఐ గురిపెట్టింది. ఈ ఘర్షణవాతావరణం మధ్యపంచాయత్ ఎన్నికలు రావడంతో వాటిలో కూడా అదే హింస ప్రజ్వరిల్లింది.పోలింగ్ రోజునేకాదు, తర్వాత కౌంటింగ్ కేంద్రాల వద్ద కూడా పేలుళ్లు సంభవించాయి.ఈ ఎన్నికలలో గెలుపు, ఓటములు జాతీయ ఎన్నికలపై ప్రభావం చూపినా, చూపకపోయినా ఇవి వినిపించిన హింసాత్మక సందేశాన్ని మాత్రం అన్నిపార్టీలు,ప్రజలు ఖండించవలసిందే. అవి పంచాయతి ఎన్నికలైనా, జాతీయ ఎన్నికలైనా ఎన్నికలెప్పుడూ హింసాత్మకం కాకూడదు. ప్రజాస్వామ్యాన్ని బూడిద కానివ్వకూడదు. అన్ని పార్టీల నేతలు 'హింసకు పాల్పడం' అని ప్రతిజ్ఞ చేస్తేనే ఓటు ప్రాణంతో నిలబడుతుంది. ●



హింసాకాండ

# మాజీ ప్రధానికి 'రోబోడెట్' అప్రతిష్ట!

ఆస్ట్రేలియా

**గన్ని మోహన్**

ప్రపంచంలోని ఏదేశంలో చూసినా సంక్షేమ పథకాలను భారీగా అమలు చేసి ప్రజల ఆదరణను పెంచుకోవాలని తద్వారా భవిష్యత్తు ఎన్నికల్లో సైతం భారీఎత్తున లబ్ధిపొందాలని అధికారంలో ఉన్నపార్టీలు, ప్రభుత్వాలు కృషి చేస్తుంటాయి. కొన్ని అయితే లెక్కకు మించిన సంక్షేమపథకాలు అమలు చేస్తాయి. మరికొన్ని భారీ మొత్తంలో అనుచిత లబ్ధిని చేకూర్చేందుకుసైతం వెనుకాడవు. ప్రపంచంలో ఏఒక్క అగ్రరాజ్యంచూసినా ఇలాంటి అనుచిత లబ్ధిని చేకూర్చడంలో ముందుకు పోతున్నాయి. కేవలం ఓటుబ్యాంకుకోసమే ఈ రాజకీయ పథకాలన్నీ వెలుగులోకి వస్తుంటే ఒక్క ఆస్ట్రేలియాలో మాత్రం విచిత్రమైన కార్యాచరణ అమలు చేసింది. సంక్షేమపథకాలు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి తిరిగి సొమ్ములు చెల్లించేయాల్సిందేనంటూ డిమాండ్ నోటీసులు పంపించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆస్ట్రేలియాలో భారీ ఎత్తున కొనసాగిన ఈ నోటీసుల వ్యవహారాన్ని రోబోడెట్‌గా పిలుస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధిదారులు అనుచిత ప్రయోజనాలు పొందారనికాబట్టి ఆ సొమ్ము అంతా కూడా తిరిగి చెల్లించాలని నోటీసులు జారీ అయ్యాయి. అనుచిత లబ్ధిని పొందినట్లు నిర్ధారించిన మొత్తం చెల్లించాలని నోటీసుఇస్తే పర్వాలేదని అయితే ఏకంగా సంక్షేమ పథకం కింద ఇచ్చిన సొమ్మును మొత్తం చెల్లించాలంటూ నోటీసులు జారీచేయడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. కొందరు ఆత్మహత్యల పాలయ్యారు. మరికొందరు దేశం వీడి పారిపోయే పరిస్థితులు తలెత్తాయి. ఆస్ట్రేలియాలో సుమారు ఐదు లక్షలమందికిపైగా ఈరోబోడెట్ నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు.ఆల్గోరిథమ్ వ్యవస్థలో లోపాల కారణంగా ప్రజలకు ఈ నోటీసులు అందాయని, వేల డాలర్లను ఆసీస్‌ప్రభుత్వానికి చెల్లించాలని వాటిలో ఉంది. 2016 నుంచే ఈ పథకాన్ని అమలుచేస్తున్నారు. సుమారు ఐదులక్షలమంది ఇపుడు 11.6 మిలియన్ డాలర్ల మేర పొందినప్రయోజనాలను వెనక్కు చెల్లించాలన్న నోటీసులు చూస్తే లబ్ధిదారులు బెంబేలెత్తిపోయారు. చట్టవ్యతిరేకమైన రోబోడెట్ స్కీం ద్వారా అనుచిత లబ్ధిని పొందారని రాయల్‌కమిషన్‌సైతం నివేదిక ఇచ్చింది. సుమారు 990 పేజీల నివేదికలో ఆనాటిప్రధాని స్కాట్ మారిసన్ పర్యవేక్షించిన సామాజిక సంక్షేమశాఖనుంచే అమలుకావడం మాజీ ప్రధాని ఈనోటీసులను లక్ష్యపెట్టకపోవడం,స్కీంలో ఉన్న లొసుగులను పరిశీలించకపోవడంతో ఇపుడు ఐదు లక్షలమందిపై ఈ భారం పడుతోంది. అయితే తనపై వచ్చిన ఆరోపణలన్నింటినీ ఒక్క మాటగా ఖండించి స్కాట్ చేతులు దులిపేసుకున్నారు. తనశాఖలోని అధికారులు ఇచ్చిన నివేదికలు, సిఫారసుల ప్రకారమే తాను సంతకాలుచేసానని, అప్పుడే ఈస్కీం అమలు సాధ్యం కాదని చెపితే నిలిపివేసేందుకు వెనుకాడేవాడిని కాదంటూ మాజీ ప్రధాని తననుతాను సమర్థించుకునే ప్రయత్నంచేసారు. అయితే విచారణ జరిపిన రాయల్ కమిషన్ మాత్రం తననివేదికలో మాజీ ప్రధాని వైఫల్యాన్ని ఎత్తిచూపించింది. డన్‌అండ్‌బ్రాడ్‌స్ట్రీట్, నౌ ఇల్లియన్, ఆస్ట్రేలియన్ రిసీవబుల్స్,సంస్థలకు ఇందుకోసం 11.6 మిలియన్ డాలర్లు ఫెడరల్ ప్రభుత్వం చెల్లింపులు చేసిందని సమాచారం. మిలియన్లకొద్దీ డాలర్లను పన్నులరూపంలో ప్రజలు చెల్లించిన సొమ్మును దుర్వినియోగంచేసారని ప్రతిపక్షాలకు ఇపుడు రోబోడెట్ బ్రహ్మాస్త్రంగా మారింది.పైగా కొన్ని వారాలు మాత్రమే గడువు ఇచ్చి మొత్తం తిరిగి జమచేయాలన్న ఆదేశాలతో లబ్ధిపొందిన ప్రజలు ఎంతో అవమానంగా భావించారు.ఈ కుంభకోణంపై ఆస్ట్రేలియాలోని అత్యున్నత విచారణసంస్థ రాయల్‌కమిషన్ విచారణజరిపి తుదినివేదికను ఈ వారంలోనే అందచేసింది.ఈ స్కీం అత్యంత ఖరీదైన వైఫల్యంగా అభివర్ణించింది. సుమారు 11 నెలలపాటు విచారించి వందలమందినుంచి సమాచారం సేకరించి 990పేజీల నివేదికలను అందచేసింది. ఈ స్కీంకారణంగానే రోబోడెట్ లబ్ధిదారులుగా భావిస్తున్న ముగ్గురు ఆత్మహత్యలుచేసుకున్నట్లు వారి తల్లితండ్రులు కమిషన్‌కు వాంగ్మూలం కూడా ఇచ్చారు. ఒక్కొక్కరు 11 వేలఆస్ట్రేలియా డాలర్లు తిరిగి చెల్లించాలంటూ నోటీసులు అందుకున్నారు.ఈ పథకాన్ని కూడా మాజీ ప్రధాని స్కాట్‌మారిసన్ ప్రభుత్వం తీసుకువచ్చింది. పైగా ఈ స్కీం ఆమలుకు చట్టసభల ఆమోదం అవసరంలేదని ఆనాటిప్రధాని సభను తప్పుదోవపట్టించారని రాయల్‌కమిషన్ విచారణలో పేర్కొంది. ఒక సంక్షేమ విధానాన్ని రాజకీయం చేయడంవల్ల అప్పటికే సంక్షేమపథకాల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఆత్మన్యూనత భావనను మరింత పెంచినట్లయిందని రాయల్ కమిషన్ కమిషనర్ హోమ్స్ చెప్పారు. ఇకఎలాగైనా తమకు ఎదురైన పరిస్థితిని అధిగమించాలని కొందరు 2019లో ఫెడరల్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు తన విచారణలో ఇది చట్టవిరుద్ధమని తేల్చడంతో ఆనాటి స్కాట్ మారిసన్ ప్రభుత్వం ఈ కార్యాచరణకు ముగింపు పలికింది. అంతేకాదు కొందరు బాధితులకు 70 కోట్లకుపైగా ఆస్ట్రేలియా డాలర్లను పరిహారంగా అందచేసింది. ఇలా నష్టపరిహారం కోరుతూ చాలామంది బాధితులు వేసిన కేసులను పరిష్కరించి ప్రభుత్వ పెద్దలు చెల్లింపులు జరిపారు. అందుకే ఆర్థికరంగనిపుణులు, సామాజిక వేత్తలు, సమాజాన్ని ఔపోసన పట్టిన మేధావులు ఊరికే చెప్పరని, ఆచరణకు, అమలుకు సాధ్యంకాని పథకాలను నెత్తినవేసుకుని ఆపై విచారించడం, లేదా చేతులెత్తేయడం ప్రజావ్యతిరేక చర్యలకిందకే వస్తాయని అన్నారు. ఇపుడు ఆస్ట్రేలియా ప్రభుత్వం గొప్పలకుపోయి అలవికాని సంక్షేమ పథకాన్ని అమలుచేసి అనుచితలబ్ధిని పొందారని తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలంటూ నోటీసులు జారీచేయడం అంటే ప్రజలను అవమానపరచడమే. అంతేకాకుండా రాజకీయంగా కూడా ఆ పాలకపార్టీ చరమాంకంలోకి చేరినట్లే భావించాలి. ఇపుడు ఆస్ట్రేలియాలో మాజీ ప్రధాని పరిస్థితి ఇదేనని ఖచ్చితంగా చెప్పవచ్చు. ●



స్కాట్‌మారిసన్

# సంక్షోభంలో గ్రామీణ పాడి రైతులు!

**బొల్లిముంత సాంబశివరావు**

ప్రపంచంలో ఏ దేశం కన్నా భారతదేశానికి పాడి పరిశ్రమ ప్రాణప్రదమైనది.పేద రైతులకు, భూమి లేని గ్రామీణ పేదలకు పాడిద్వారా వచ్చే దినసరి ఆదాయం కుటుంబానికి భరోసాగా ఉంటుంది. దేశంలోని 15 కోట్ల మంది చిన్నరైతులు, పాల సహకార సంఘాలు,చిన్న చితక పాల వ్యాపారుల సమూహాలు వీళ్లందరి కృషివల్ల భారతదేశం పాలఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించి ప్రపంచంలోనే అత్యధిక పాల ఉత్పత్తి దేశంగా ఎదిగింది. ఇంతటి ప్రసిద్ధి పొందిన పాడి పరిశ్రమ నేడు సంక్షోభంలోపడి పాడి రైతులకు నష్టదాయకంగా మారటానికి కారణమేమిటి? దాదాపు 1966 వరకు పశుపోషణ అనేది గృహ వినియోగంగా ఉండేది. వ్యవసాయ కూలీలతో సహా గ్రామీణ ప్రాంతంలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక పాడి గేదె ఉండేది. పశుగ్రాస సమస్యల ఉండేదికాదు. పశువుల మేతకోసం ప్రతి రైతు కొంత భూమిని కేటాయించేవారు. రెండవ పంటగా వేసిన మినుము, పెసర చేలల్లో ఒడ పచ్చిగడ్డిరూపంలో విస్తారంగా లభించేది. వ్యవసాయ కూలీలు కూడా రైతుల పొలంలో పనులు చేసి వచ్చేటప్పుడు పశువులకు పచ్చిగడ్డి తీసుకువెళ్లేవారు. పాలు అమ్మకం సరుకుగా కాక,కుటుంబ ఆహార అవసరాలకు ఉపయోగించేవారు. పెరుగు,మజ్జిగ,నెయ్యి ఆహారంలో తీసుకునేవారు. చుట్టుపక్కల వాళ్లకు కూడా మజ్జిగ ఇచ్చేవారు. పండగల సందర్భంలో పాలు కూడా ఇచ్చేవారు. ఆ విధంగా పాడి అనేది గ్రామీణ ప్రజల అవసరాలను తీర్చేది. పాలకుల ఆర్థిక విధానాల ఫలితంగా కుటుంబ ఖర్చులు పెరిగి పాలద్వారా కొంత ఆదాయం పొందేందుకు చిలికిన వెన్నను స్థానిక వ్యాపారులకు అమ్మటం ప్రారంభించారు. దాని ద్వారా వచ్చే ఆదాయం కుటుంబాలకు ఆసరాగా ఉండేది. ఈ క్రమంలో కొందరు స్థానికంగా రైతాంగం నుంచి పాలను సేకరించి పట్టణ ప్రజలకు విక్రయించేవారు. ఆ విధంగా రైతాంగం పాల అమ్మకం ప్రారంభించారు. క్రమంగా గ్రామాల్లో పాలసహకార సొసైటీలు ఏర్పడ్డాయి. బ్రిటిష్ వలస పాలనలో 1919లో మొదటిసారి పాడి పశువుల లెక్కలు జరిగాయి. 1920లో భారతదేశంలో ఆధునిక పాల ప్రాసెసింగ్, మార్కెటింగ్ సాంకేతికాలు ప్రవేశపెట్టబడ్డాయి. 1937లో వెలువరించిన ఒక నివేదిక దేశంలో పాలవినియోగం రేటును సూచించింది. దాని ప్రకారం 200 గ్రాముల తలసరి వినియోగంగా ఉంది. గ్రామస్థాయి సహకార సంఘాలు,(ప్రాథమిక ఉత్పత్తి దారులు) జిల్లాస్థాయి సహకార ఉత్పత్తి దారుల సంఘాలతో కూడిన మూడు- స్థాయి సంస్థాగత నిర్మాణం, మార్కెటింగ్ కోసం రాష్ట్ర స్థాయి సమాఖ్యలు, ఈ నమూనా గుజరాత్‌లోని ఆనంద్‌లో 1946లో ప్రారంభించబడింది. ఇది దేశవ్యాప్తంగా ఆమోదించబడింది. ఫలితంగా వ్యాపారం కోసం పాల సేకరణ ప్రారంభమైనది. అధికార మార్పిడి తర్వాత పాలరైతుల్లో గూడుకట్టుకున్న అసంతృప్తినిగమనించి దేశ పాలకులు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు 1965లో స్థాపించబడింది. ఇది 1969-70లో ఆపరేషన్ ఫ్లడ్‌ను ప్రారంభించింది. సహకార సంఘాలను ఉపయోగించి పాడి పరిశ్రమను ఆధునీకరించడం,అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రకటించింది. అనేక రాష్ట్రాల్లో జిల్లాస్థాయి పాల డెయిరీ సహకార సంఘాలు ఏర్పడ్డాయి. గుజరాత్‌లో అమూల్, కర్ణాటకలో నందిని, కేరళలో మిల్మా, తెలంగాణలో విజయా డెయిరీ, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ డెయిరీ, కాళహస్తి కో ఆపరేటివ్ సొసైటీవ్యవస్థీకృత డైరీలుగా పాలుసేకరించి విక్రయించాయి. ప్రతి జిల్లాలోనూ జిల్లాస్థాయి డైరీలకు లోబడి అత్యధిక గ్రామాల్లో పాలసేకరణ సొసైటీలున్నాయి.భారతదేశంలో నేడు 1,85,903 పాల సహకార సంఘాలు పనిచేస్తున్నట్లు లెక్కలు తెలుపుతున్నాయి. వీటిల్లో 32 వేల సహకార సంఘాలను మహిళలే నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు.ఇవికాక 210 సహకార పాల డెయిరీలు, 9 పెద్దపాల ఉత్పత్తిదారుల కంపెనీలున్నాయి.2019 గణన ప్రకారం భారతదేశంలో 19,20,49 వేల పశువులు ఉంటే అందులో 10,90,85వవేల గేదెలు ఉన్నాయి. పాల ఉత్పత్తిలో సగంపైనా గేదెల నుంచే జరుగుతున్నది. పాలఉత్పత్తి లెక్కలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. 2020-21 వార్షిక సంవత్సరంలో దేశం మొత్తం మీద 209.96 కోట్ల టన్నుల పాల ఉత్పత్తి జరిగిందని కేంద్ర ప్రభుత్వం ఎకనామిక్ సర్వే 2021-22 తెలిపింది. భారత దేశంలో రోజుకు 14 కోట్ల లీటర్లపాలు ఉత్పత్తి జరుగుతుంటే, 50 కోట్ల లీటర్ల పాలు అమ్ముతున్నట్లు సోషల్ మీడియాలో పోస్టు షేర్ అయింది. అంటే 36 కోట్ల లీటర్లపాలు కల్తీవన్నది అర్థమవుతుంది. కల్తీపాల వల్ల ప్రమాదకర జబ్బులకు ప్రజలు



లోనవుతారు. ఒకప్పుడు పాల ఉత్పత్తి రైతాంగం ఆధీనంలో ఉండేది. నేడు సంపన్నవర్గాల చేతుల్లోకి వెళ్లింది. సాంప్రదాయ గేదెల,ఆవుల స్థానంలో హైబ్రీడ్ గేదెలు,ఆవులు దిగుమతి అయ్యాయి. ఒక్కో గేదెధర 30నుంచి 40వేలకుపైగా ధర ఉంది. ఇంత ధరపెట్టి పేద, మధ్యతరగతి రైతులు గేదెలను కొనలేని పరిస్థితి ఏర్పడింది. అప్పుచేసి కొన్నా దాని పోషణ భారంగా మారింది. వ్యవసాయంలో వచ్చిన మార్పులవలన వీరికి పశుగ్రాసం సమస్యగా మారింది. విదేశాల నుంచి దిగుమతి అయిన జబ్బులతో గేదె చనిపోతే చేసిన అప్పుతీర్చడం రైతుకు గగనమై ఉన్న కొద్దిపాటి ఆస్తులు అమ్మాల్సి వస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి రైతులు పశుపోషణకు దూరమవుతున్నారు. సంపన్న వర్గాలు ఒక పరిశ్రమగా గేదెలు, ఆవులు కొనుగోలు చేసి వాటి కోసం షెడ్లు నిర్మించి పాలఉత్పత్తుల ద్వారా లాభాలు గడిస్తున్నారు. దేశ పాల ఉత్పత్తిలో వీరిదే ప్రధాన భాగంగా ఉంది. ఈ విధంగా పాల ఉత్పత్తి రైతుల చేతుల నుంచి వీరి చేతుల్లోకి పోయింది. గ్రామాల్లో కూడా కొన్ని పెద్ద రైతుల కుటుంబాలు మాత్రమే గేదెల పెంపకం చేస్తున్నాయి. గ్రామీణ చిన్న రైతులకు పాల ద్వారా వచ్చే ఆదాయం గిట్టుబాటు కావడం లేదు. పశుగ్రాసం కొరతతో గేదెలకు ఇతర దాణాలు పెట్టాల్సివస్తుంది. అందుకు అవసరమైన మొక్కజొన్న, జొన్న, బియ్యం ధరలు విపరీతంగా పెరగడంతో పశుపోషణ ఖర్చుబాగా పెరిగింది. అందుకు అనుగుణంగా పాలదిగుబడులు రాకపోవడం,పాలకేంద్రాల్లో వెన్నశాతాన్ని బట్టిపాలకు ధర నిర్ణయించడం వలన లీటరకు 50 రూపాయలకు మించి లభించకపోవడంతో రైతులకు దాణా ఖర్చులు కూడా రావడం గగనమవుతున్నది.పశుపోషణ నష్టదాయకంగా మారింది. రంగనాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా పాల ద్వారా వచ్చే ఆదాయంలో రైతులకు 70 శాతం డెయిరీల నిర్వహణకు 30 శాతం కేటాయించినప్పుడే పశుపోషణ చేయగలమని రైతులు చెబుతున్నారు.పాల ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించి దేశీయ ఆదాయంలో నాలుగు శాతం భాగం పంచుకొన్ని పాడి పరిశ్రమ నేడు తీవ్రసంక్షోభంలో ఎందుకు ఉన్నది అనేదానికి సమాధానం పాలకుల విధానాలని సమాధానం వస్తుంది. ప్రజల అవసరాలకు సరిపడా దేశంలో పాల ఉత్పత్తులు పెంచేవిధానాలు అమలు జరపకుండా వాటిని పెద్దఎత్తున దిగుమతి చేసుకుంటున్నారు. అందుకోసం 2020లో మిల్క్‌పౌడర్, కొన్నిపాల వస్తువులు దిగుమతికి సంబంధించి వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ విడుదలచేసింది. పదివేల మెట్రిక్ టన్నుల దిగుమతికి అనుమతించింది. 2014-15లో స్కిమ్డ్ మిల్క్‌పౌడర్ నుండి పాలనుతయారు చేయడానికి అవసరమైన వెన్నకొవ్వును యూరోపియన్ యూనియన్, అమెరికాల నుంచి తక్కువ ధరకు పెద్ద ఎత్తున దిగుమతి జరిగింది. ఈ దిగుమతులు 25వేల నుంచి 7,04,167 కిలోలు పెరిగింది. ఇదే కాలంలో భారతదేశంలోని వెన్నకొవ్వు ఎగుమతి 2014లో 20లక్షల కిలోలుండగా 2016 నాటికి దాదాపు జీరోకు చేరింది. దిగుమతుల ఫలితంగా దేశంలో వెన్నకొవ్వు నిల్వలు అమ్ముడు కాకుండా పేరుకుపోయాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్,న్యూజిలాండ్ దేశాలు అంతర్జాతీయ మార్కెట్లో పుష్కలంగా తక్కువ ధరకు పాలు విక్రయిస్తున్నాయి.ఈ దేశాల భాగస్వామ్యం ప్రపంచ మార్కెట్‌ను స్వాధీనం చేసుకుంటున్నాయి. ఈ దేశాల రైతులకు పెద్దఎత్తున సహకారం అందుతున్నది. భారత పాడి రైతులకు అటువంటి సహాయం అందటంలేదు. ఫలితంగా భారత పాల ఉత్పత్తులు అమ్ముడుపోక పేరుకుపోతున్నాయి. దీనికితోడు భారత పాలరంగంలోకి ప్రైవేట్ సంస్థల ప్రవేశంతో దేశపాడి రంగం తీవ్ర సంక్షోభంలో పడింది. దీనికి మోడీప్రభుత్వం మరింత ఆజ్యంపోసేలా పాల ఉత్పత్తులపై 5 నుంచి 18శాతం పెంచాలని నిర్ణయించడంతో వాటి ధరలు పెరిగి కొనుగోళ్లు తగ్గనున్నాయి. పాలకుల విధానాల ఫలితంగా దేశంలోరాష్ట్రంలో అనేక పాలసంఘాలు మూతపడ్డాయి. ఫలితంగా 60వేలపాల ఉత్పత్తిదారులు సంక్షోభంలో పడ్డారు. దేశంలోనే అతిపెద్దదైన చిత్తూరులోని మూతపడిన విజయాడెయిరీని జగన్మోహన్‌రెడ్డి సహకార డెయిరీ నుంచి కార్పొరేట్ స్థాయికి ఎదిగిన అమూల్ డెయిరీ సంస్థకు 99 సంవత్సరాల లీజుకు కట్టబెట్టాడు. వేల కోట్ల విలువగల మిషన్‌లను ఉచితంగా అమూల్‌కు అప్పగించారు. పాడిరంగం సంక్షోభం నుంచి బయటపడాలంటే అధిక దిగుబడులు ఇచ్చేవిధంగా పశుశాస్త్రవేత్తలు పశువులను అభివృద్ధి చేయాలి. విదేశాల నుండిదిగుమతులు ఆపాలి.మూతపడ్డ డెయిరీలను తిరిగిప్రభుత్వమే తెరవాలి.పాడి రైతులకు పూర్తి సహకారం అందించాలి.పాలకు న్యాయమైన ధరఇవ్వాలి. దాణాధరలను తగ్గించాలి. పశుగ్రాస కొరత నివారణ చర్యలు చేపట్టాలి. ●

# కామన్ కరెన్సీగా భారత్ రూపీ

## శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే

**కొలంబో,జులై 15:** భారత్‌కరెన్సీ రూపీని కామన్ కరెన్సీగా వినియోగించడానికి తమ దేశానికి ఎలాంటి అభ్యంతరాలు ఉండవని శ్రీలంక అధ్యక్షుడు, ఆదేశ ఆర్థిక మంత్రి రణిల్ విక్రమ్‌సింఘే పేర్కొన్నారు. అయితే అమలుచేసే విధాన వ్యవస్థపై కొంత కసరత్తులుచేయాల్సి ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో శ్రీలంక పరంగా ఇతర దేశాలకు మరింత స్నేహపూర్వకంగా మెలగాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రస్తుత ప్రపంచ అధ్యయనం ప్రకారం భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్నదని, ప్రత్యేకించి ప్రధాని మోడీ



నాయకత్వంలో మరింత ప్రకాశిస్తోందన్నారు. భారత్‌నుంచి శ్రీలంకకకు ఎంతో మేలు జరిగిందని, చరిత్రపరంగా సాంస్కృతిక వారసత్వం పరంగాను, సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వాణిజ్య బంధం 2500 ఏళ్లనుంచి కొనసాగుతున్నదని అన్నారు. ఆర్థికవృద్ధి మందగమనంతో ఉన్నప్పటికీ దేశం ఆర్థిక సంక్షోభంనుంచి కోలుకుంటున్నదని అన్నారు. రుణపునర్‌వ్యవస్థీకరణ పూర్తికాగానే సమగ్ర అభివృద్ధి అజెండావైపు వస్తామన్నారు. ఇందుకోసం మన ఆర్థికవ్యవస్థ పూర్తిగా ప్రక్షాళన కావాల్సి ఉందన్నారు. 74 ఏళ్ల రణిల్ విక్రమ్‌సింఘే గోటబయ రాజపక్ష స్థానంలోనే అధ్యక్షుడిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. రుణసంక్షోభంనుంచి ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల బెయిలౌట్‌ప్యాకేజిలు, భారత్ రుణ సాయం ఆర్థిక సాయం వంటి వాటితో కోలుకుంటున్న ప్రస్తుత తరుణంలో మొట్టమొదటిసారి శ్రీలంక అధ్యక్షుడు విక్రమ్‌సింఘే భారత్‌పర్యటనకు వస్తున్నారు. భారత్‌చేయూతనిచ్చిన ఎల్ఒసిలను ఆధారంచేసుకుని నిత్యావసరాలను దిగుమతులుచేసుకోగలిగింది.

విదేశీ కరెన్సీ ఖజానా క్షీణించడంతో భారత్ స్నేహహస్తంతోనే శ్రీలంక రికవరీ కాగలిగిందన్న అభిప్రాయాన్ని శ్రీలంక అధ్యక్షుడు వ్యక్తపరిచారు. తూర్పు ఆసియాలో జపాన్, కొరియా,చైనా దేశాలు చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించాయని, ఇపుడు భారత్ వంతు వచ్చిందని, హిందూమహాసముద్రం ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా భారత్‌నిలిచిందన్నారు.

అధ్యక్ష హోదాలో విక్రమ్‌సింఘే వచ్చే వారం న్యూఢిల్లీపర్యటనకు వస్తున్నారు. భారతీయ కార్పొరేట్‌సిఇఒల సదస్సులో మాట్లాడిన విక్రమ్‌సింఘే భారత రూపీ కరెన్సీని కామన్ కరెన్సీగా వినియోగించేందుకు శ్రీలంకకు అభ్యంతరాలేమీ ఉండవని అన్నారు.



# టమాటా సాగుతో కోటీశ్వరుడైన పుణె రైతు

**పూణె, జూలై 15:** టమోటాధరలకు రెక్కలు రావడంతో దేశంలోని అన్ని ప్రాంతాల్లోను ఐంధుమించంగా టమోటాల వినియోగం భారీగా తగ్గింది. ఇదే సమయంలో టమోటా రైతులు కోటీశ్వరులవుతున్నారు. మహారాష్ట్రలోని పూణెకు చెందిన తుకారాం భగోజీ గాయకర్ అనే రైతు టమాటాను సాగుచేసాడు. తనకు ఉన్న 18 ఎకరాల భూమిలోని 12 ఎకరాల్లో తనకుమారుడు కోడలు సాయంతో టమాట పంట వేసాడు. ప్రస్తుతం టమాటా భారీ ధర పలుకుతుండటంతో నెలరోజుల్లోనే తుకారాంభాగోజీ కోటీశ్వరుడు అయ్యాడు. ఈనెలరోజుల్లో 13వేల టమోటా బాక్సులు విక్రయించి 1.5 కోట్లు సంపాదించాడు. నారాయణగంజ్‌లో ఒక్క టమాటా బాక్సు అమ్మితే 2100 వచ్చినట్లు తెలిపాడు. ఒక్కరోజులోనే 900 బాక్సుల టమోటాలను విక్రయించి 18లక్షలు వచ్చాయని అన్నాడు. తనకుమారుడు ఇష్వర్ గాయకర్,కోడలు సోనాలి సాయంతోనే 12 ఎకరాల టమాటాలను సాగుచేసానని భాగోజీ వెల్లడించాడు. కోడలు సకాలంలో నీరు, ఎరువులు అందించేదని, తనకుమారుడు వాటిని కోయడం అమ్మడం చూసుకున్నారని చెప్పాడు. తమ కుటుంబం మేలురకమైన టమోటాలను పండించిందన్నాడు. టమాటా పంటను చీడపీడలనుంచి రక్షించేందుకు సకాలంలో ఎరువులు పురుగుమందులు వేసామని అన్నాడు. గతనెలలో ఒక టమాటా బాక్సు అమ్మితే రకాన్ని బట్టి వెయ్యినుంచి 2400 వరకూ రాబడి వచ్చిందని, పూణె జిల్లాలోని జున్నార్ ప్రాంతంలో వాళాయందరైతులు భారీగా టమోటా పంటను పండించారని ధరలు అధికంగా ఉండటంతో వారంతా కోటీశ్వరులు అయ్యారని తుకారాం అన్నాడు. నారాయణగంజ్‌లో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీలో 20 కిలోల మంచిరకం టమోటాలధర 2500 ఉండగా, ఒక్కో కిలో 125కి విక్రయిస్తున్నట్లు తెలిపారు. అదే ఢిల్లీ, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో కిలో టమోటా 250 వరకూ విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈసీజన్‌లో టమాటాలకు మంచి డిమాండ్ వచ్చిందని అందుకే తమకు సాగుబడితో అధిక రాబడి సమకూరిందని తుకారాం బాగోజీ చెప్పాడు.



# హర్యానా నీటిని మళ్లించడం వల్లే ఢిల్లీలో వరదలు : ఆప్

**న్యూఢిల్లీ, జులై15:** ఢిల్లీతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో మూడు రోజులుగా వర్షాలే లేవు. అయినా యమునా నది నీటిమట్టం తగ్గకపోగా పెరుగుతోంది. లోతట్టు ప్రాంతాల్లోకి నీళ్లు చేరాయి. ఇందుకు కారణం హర్యానా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని మళ్లించడమే అని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఆరోపించారు. ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ కూడా ఇవే ఆరోపనలు చేశారు. ఢిల్లీ సర్కార్‌ను బదనాం చేయడానికే హర్యానాలోని బిజెపి ప్రభుత్వం హత్నికుండ్ బ్యారేజీ నుంచి నీటిని వదులుతోందని ఆప్ నేతలు విమర్శించారు. హత్నికుండ్ బ్యారేజీకి మూడు కెనాల్స్ ఉన్నాయని, ఒక కాలువకు నీళ్లు వదిలితే ఉత్తరప్రదేశ్‌కు వెళతాయని, మరోదాంట్లో నుంచి ఢిల్లీ, మూడో కాలువ నుంచి హర్యానాకు నీళ్లు వదలవచ్చని ఎంపి సంజయ్‌సింగ్ చెప్పారు. అయితే హర్యానాలోని బిజెపి ప్రభుత్వం మాత్రం ఢిల్లీ సర్కార్‌ను ఇరుకున పెట్టాలనే ఉద్దేశంతో మూడు కాలువలను తెరిచి నీటిని వదిలితే ఢిల్లీలో ఈ స్థాయిలో వరదలు వచ్చేవి కాదని చెప్పారు. అయితే ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఆరోపణలను హర్యానా ప్రభుత్వం ఖండించింది. ప్రభుత్వం తరపున సమాచారశాఖ ట్విటర్‌లో జవాబిచ్చింది. ఆప్ ప్రభుత్వ ఆరోపణలు ప్రజలను తప్పుదోవపట్టించేలా ఉన్నాయని ఆరోపించింది. వరదల నివారణలో తమ అశక్తతను, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కప్పిపుచుకునేందుకు ఆప్ నేతలు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని హర్యానా ప్రభుత్వం విమర్శించింది. హర్యానా ముఖ్యమంత్రి సలహాదారు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దేవేంద్ర సింగ్ ఈ విషయంపై స్పందించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం హత్నికుండ్ బ్యారేజి నుంచి విడుదల చేసే నీటి పరిమాణాన్ని బట్టి ఏ కాలువలోకి వదలాలనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. బ్యారేజ్ ఔట్‌ఫ్లో ఒక లక్ష క్యూసెక్కుల కన్నా ఎక్కువగా ఉంటే తూర్పు, పశ్చిమకాలువలోకి నీటిని విడుదల చేయకూడదని వివరించారు. ఆ రెండు కాలువల నిర్మాణాలు, గేట్ల సామర్థ్యం ఆధారంగా సిడబ్ల్యుసి ఈ సూచనలు చేసిందని చెప్పారు. అందువల్లే ఆ రెండు కాలువలను క్లోజ్ చేసి యమునా నదిలోకి నీటిని వదులుతున్నామని దేవేంద్రసింగ్ చెప్పారు.

# చిరాగ్ పాశ్వాన్‌కు ఎన్డీయే ఆహ్వానం

**న్యూఢిల్లీ, జులై15:** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాత మిత్రులను కలుపుకుని వెళ్లే ప్రయత్నంలో బిజెపి పావులు కదుపుతోంది. ఈ నెల 18న జరగనున్న జాతీయ ప్రజాస్వామ్య కూటమి సమావేశానికి హాజరుకావాల్సిందిగా లోక్‌జన్‌శక్తి పార్టీ చిరాగ్ పాశ్వాన్‌ను బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఆహ్వానించారు. ఈ విషయాన్ని నడ్డా ఒక ట్వీట్‌లో తెలియజేశారు. నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 9 యేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీలో జరిగే ఎన్‌డిఎ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షత వహించనున్నారు. కాగా కేంద్రంలోని



బిజెఐపతో ఎల్‌జెపికి పొత్తు ఉంది. 2021లో చీలిక తలెత్తడంతో ఎల్‌జెపికు ఎన్నికల సంఘం కొత్త గుర్తు కేటాయించింది. కేంద్ర మంత్రి పశుపతికుమార్ పరస్ నాయకత్వంలోని ప్రత్యర్థి ఎల్‌జెపి వర్గం రాష్ట్రీలయ లోక్‌జనశక్తి పార్టీగా కొనసాగుతోంది. ఎల్‌జెపికు లోక్‌సభలో ఒక సీటు ఉంది. ఎన్‌డిఎ సమావేశానికి బిజెపి ఆహ్వానంపై ఎల్‌జెపి చీఫ్ చిరాక్ స్పందించారు. ఎన్‌డిఎ సమావేశానికి హాజరుకావడం, లోక్‌సభ ఎన్నికల్లో అధికార కూటమితో పొత్తు విషయంపై పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సమయం సందర్భం వచ్చినప్పుడు వివిధ అంశాలపై తాము బిజెపికి మద్దతిచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

# నవజాత శిశువుల ఆకలి తీర్చిన అమ్మకు గిన్నిస్ రికార్డు

**వాషింగ్టన్, జులై 15:** తల్లి పాల గొప్పతనం ఏంటో అందరికీ తెలుసు. బిడ్డ ఎదుగుదలలో అవి ఎంతో కీలకం. అయితే కొందరు పసిపిల్లలు వివిధ కారణాలతో తల్లిపాలకు దూరం అవుతుంటారు. అలాంటి ఎంతో మంది పిల్లల ఆకలి తీర్చిందో మాతృమూర్తి ఆమె సహృదయానికి గిన్నిస్ రికార్డ్లు దక్కింది. అమెరికాలోని ఒరెగాన్‌కు చెందిన పాలిసాబెత్ అండర్సన్ సియెర్రాకు ఇద్దరు సంతానం. తన బిడ్డలకు పాలు పట్టడంతో పాటు 2015 నుంచి 2018 మధ్యలో 1599.68 లీటర్ల చనుబాలను విరాళంగా అందించింది. ఈ స్థాయిలో పాలను దానం చేయడంతో ఆమె గిన్నిస్ రికార్డు సొంతం చేసుకుంది. ఈ లెక్క కేవలం పాల బ్యాంకులకు ఇచ్చినవి మాత్రమే. ఇంక ఆమె వివిధ రూపాల్లో తన పాలను అందించింది. ఎలిసాబెత్ గిన్నిస్ వరల్డ్ రికార్డుతో మాట్లాడుతూ,' ఓ సారి ప్యూర్టోరికో'లో ఒక నవజాత శిశువుకు పాలుపట్టాను. ప్రసవం సమయంలోని సమస్యలతో ఆ బిడ్డ తల్లిని కోల్పోయింది. ఆ చిన్నారిని రక్షించుకోవడానికి తండ్రి ఒక మిల్క్ బ్యాంకు నుంచి పాలుకొంటున్నారు. నా భర్తది ప్యూర్టోరికో కావడంతో ఓ సారి నేను ఆ ద్వీపానికి వెళ్లాను. అప్పుడే ఆ బిడ్డ గురించి తెలిసి పాలిచ్చాను' అని చెప్పారు. తర్వాత అలా వేలాది మంది పసికందులకు ఆకలి తీర్చడం సంతోషంగా అనిపించేదంటూ ఆనందం వ్యక్తం చేశారు. హైపర్‌లాక్టేషన్ సిండ్రోమ్ కారణంగా ఎలిసాబెత్‌కు పాలు ఎక్కువగా ఉత్పత్తి అయ్యేవట. ఇలా తనలోని లోపం ఎందరో చిన్నారుల ఆకలి తీర్చడానికి ఉపయోగపడిందని, చివరకు గిన్నిస్ రికార్డును ఇచ్చిందని సంతోషం వ్యక్తంచేశారు. అలాగే తల్లిపాలు ఇవ్వడానికి ఉపయోగించే పరికరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

# నేనే ప్రిగోజిన్ స్థానంలో ఉంటే..

## వాగ్నర్ బాస్ గురించి బైడెన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**వాషింగ్టన్, జులై 15:** వాగ్నర్ గ్రూప్ అధినేత ప్రిగోజిన్ భవితవ్యంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తనదైన శైలిలో స్పందించారు. ఆయనపై విషప్రయోగం జరగొచ్చేమోనంటూ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ప్రిగోజిన్ చేసిన తిరుగుబాటు, ఆ తర్వాత పరిణామాలను ఉద్దేశించి బైడెన్ ఈ విధంగా స్పందించారు. 'ప్రిగోజిన్ ఎక్కడున్నారో అమెరికాకు తెలీదు. అతడి స్థానంలో నేనుంటే..నేను తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉంటాను. నా మెనూపై ఓ కన్నేసి ఉంచుతాను' అంటూ ప్రిగోజిన్‌పై విష ప్రయోగం జరగొచ్చేమోనన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. ఇక సరదా మాటలన్నీ పక్కన పెడితే, రష్యాలో ప్రిగోజిన్ భవిష్యత్తు ఏంటో ఎవరికీ కచ్చితంగా తెలియదని నేను భావిస్తున్నాను అని కూడా అన్నారు. రష్యా సైన్యంతో కలిసి ఉక్రెయిన్ యుద్ధంలో పోరాడుతోన్న వాగ్నార్ గ్రూప్, జూన్ 24న తిరుగుబాటుకు దిగిన విషయం విదితమే. దానిలో భాగంగా రొస్తోవ్-ఆన్-డాన్



నగరంలోని రష్యా సైనిక కార్యాలయాన్ని ఆధీనంలోకి తీసుకుంది. మాస్కోలోని సైనిక నాయకత్వాన్ని కూలదోసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. బెలారస్ అధ్యక్షుడు లుకషెంకో మధ్యవర్తిత్వంతో ఈ తిరుగుబాటు ఆగిపోయింది. దీని తర్వాత రష్యా అధ్యక్షుడు పుతిన్-ప్రిగోజిన్ మధ్య చర్చలు జరిగాయి. తర్వాత పుతిన్ మాట్లాడుతూ, వాగ్నర్ పిఎంసి అనేది లేదు. మా చట్టాలు ప్రైవేట్ సైన్యాలకు అనుమతి ఇవ్వవు. వాస్తవానికి వాగ్నర్ గ్రూప్ ఉంది. కానీ చట్టం దృష్టిలో మాత్రం అటువంటి సంస్థ లేదు. దీనిని చట్టపరంచేయడం ఓ ప్రత్యేకమైన విషయం. ఆ విషయాన్ని స్టేట్ డూమా చర్చించాల్సి ఉంటుంది అని పేర్కొన్నారు. అలాగే వాగ్నర్ బాధ్యతల నుంచి ప్రిగోజిన్‌ను పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రిగోజిన్‌పై విష ప్రయోగం జరగొచ్చని గతంలోనూ ఊహాగానాలు వినిపించాయి. ఈ మధ్య పుతిన్‌ను ఎదిరించిన ప్రతిపక్ష నేత అలెక్సీ నవానీ సహా కొందరిపై విషప్రయోగం జరిగినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే బైడెన్ దీనిపై స్పందించారు.

# వరదనష్టం కింద 2000 కోట్లు అందించండి

## కేంద్రానికి హిమాచల్ సిఎం విజ్ఞప్తి

**సిమ్లా, జులై 15:** హిమాచల్‌ప్రదేశ్‌లోకురిసిన భారీ వర్షాలు, వరదలకు నష్టపరిహారంగా రెండువేల కోట్లు మంజూరుచేయాలని హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు కేంద్రానికి విజ్ఞప్తిచేసారు. తాత్కాలిక పరిహారంగా అందచేస్తే ప్రజలకు ఎంతో మేలుచేసినట్లవుతుందన్నారు. రాష్ట్రంలో వరదలనష్టం ఎనిమిదివేల కోట్లకుపైగా ఉందని చెప్పిన ముఖ్యమంత్రి పరిహారం పెంపుకోసం వరద పరిహారాల నియమావళిని సైతంసవరించనున్నట్లు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మాట్లాడిన సుకుకు కేంద్రం అన్ని విధాలా సాయంగా ఉంటుందని హామీ ఇచ్చారు.తక్షణ సాయంగా 189 కోట్లు విడుదలచేస్తున్నట్లుప్రకటించారు. ప్రస్తుతం ప్రతి బాధితుడు ఐదువేల రూపాయలు సాయం పొందుతున్నాడని, ఈ మొత్తం సవరించి రెట్టింపు అందించాలనిచూస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా కూడా వరద సహాయనిధికి ఒక నెల జీతం విరాళంగా ప్రకటించినట్లుముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలోని ఐఎఎస్ అధికారులు, హిమాచల్ పాలనా సేవల అధికారులసంఘాలు కూడా సిఎం నిధికి ఒకరోజు జీతం అందచేసారు. బిజెపి ఎమ్మెల్యేలు కూడా ప్రజలకోసం జీతం



విరాళంగా అందించాలని కోరారు. రక్షణ, పునరావాసం, పునరుద్ధరణ అంశాలప్రకారం నడుస్తోందని, మొత్తం 75వేలమందికిపైగా చిక్కుకుపోయిన పర్యాటకులను రక్షించామని, లాహౌల్, స్పితిలోని మంచుప్రాంతంలో నిలిచిపోయిన 250 మందిని కూడా రక్షించినట్లు సీఎం తెలిపారు. ఇప్పటివరకూ 67 వేలమంది పర్యాటకులు సురక్షితంగా బయటకువచ్చినట్లు తెలిపారు. మౌలికవనరుల పునరుద్ధరణపై ఫోకస్‌పెంచినట్లు తెలిపారు. కసోల్, తీర్థన్ వ్యాలీల్లో కొందరు పర్యాటకులు ఉన్నారని, వారందరికీ నిత్యావసరాలను అందించినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రకృతి విపత్తుల సహాయనిధినుంచి 1100 కోట్లు విడుదలచేసిందని, ప్రజాపనులశాఖ, జలశక్తి శాఖలకు రాష్ట్ర ఉపద్రవ నివారణ సహాయ నిధి వంటివి వెచ్చిస్తున్నట్లు సుఖు వివరించారు. 180 కోట్లరూపాయలు కేంద్రంనుంచి వచ్చినట్లు తెలిపారు. కేంద్రం గతేడాదినుంచి 315 కోట్లు విడుదల చేయాల్సి ఉందని ఆమొత్తం కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. హిమాచల్‌లో ప్రకృతి విపత్తుల కారణంగా 108 మందిచనిపోయారు. ఇప్పటికే 12 మంది ఆచూకీ గల్లంతయింది. 667 ఇళ్లు ధ్వంసం అయ్యాయి. 1264 ఇళ్లు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. విద్యుత్, మంచినీరు, రోడ్లు దారుణంగా దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగింది.


# హిమాచల్‌కు మరో రూ.180 కోట్ల సాయం

**న్యూఢిల్లీ,జులై 15:** వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆర్థిక సాయం అందించింది. రాష్ట్రం వరద ప్రభావం నుంచి కోలుకోవడానికి రెండో విడత సహాయ నిధిని ముందస్తుగా విడుదల చేసేందుకు కేంద్ర మంత్రి అమిత్ షా ఆమోదం తెలిపారు. రూ.180.40 కోట్లకు ఎస్‌డిఆర్‌ఎఫ్‌కి కేటాయించారు. వరద బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశంతో కేంద్రం హిమాచల్ ఎస్‌డిఆర్‌ఎఫ్‌కి 2023-24 సంవత్సరంలో విడుదల చేయాల్సిన సహాయ నిధిని ముందుగా విడుదల చేయనున్నట్లు అధికారిక ప్రకటనలో వెల్లడించారు. ఇప్పటికే జులై 10న మొదట విడత కింద రూ.180.40 కోట్లను విడుదల చేసింది. రెండో విడతలో మరో రూ.180.40 కోట్లను విడుదల చేసేందుకు మంత్రి ఆమోదం తెలిపారు.

హిమాచల్ ప్రదేశ్‌లో ఇటీవల భారీ వర్షాలకు భీకర వరదలు సంభవించిన విషయం విదితమే. దీంతో రాష్ట్రాన్ని ఆదుకునేందుకు కేంద్రం ముందుకొచ్చింది. ఎన్డీఆర్ఎఫ్ బలగాలతో పాటు బాధితులను తరలించేందుకు ఒక పారా ఎస్ఎఫ్‌తో పాటు 205 ఆర్మీ ఏవియేషన్ స్క్వాడ్రన్లను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెండు ఎంఐ-17వి5 హెలికాప్టర్‌లను బాధితులను తరలించేందుకు పనిచేస్తున్నాయి.

# నివాసయోగ్యంకాని నగరాల్లో కరాచికి ఐదో ర్యాంకు

**కరాచి, జులై 15:** ప్రపంచంలో అత్యంత దయనీయంగాను, నివసించేందుకుఅనుకూలంగాలేని అధ్వాన్న నగరంగా కరాచీ నమోదయింది. ఇపుడు ప్రపంచంలో ఎవరూ కూడా ఈనగరంలో నివసించేందుకు ఇష్టపడరనిఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ నివేదిక విడుదలచేసింది. 2023 గ్లోబల్ లివబులిటీ ఇండెక్స్ సూచీని ఈఐయు విడుదలచేసింది. ప్రపంచంలో 173 నగరాల్లో 169వ స్థానంలో కరాచీ ఉంది. కరోనా మహమ్మారి తర్వాత సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి చేసిన ప్రయత్నాల ఆధారంగాచేసుకుని సుస్థిరత, ఆరోగ్యసంరక్షణ, సంస్కృతి, పర్యావరణ, విద్య,మౌలిక సదుపాయాలను పరిగణనలోనికి తీసుకని జీవన పరిస్థితులను అంచనావేస్తోంది. కరాచీలో వీటన్నింటి ఏర్పాటుల్లోను పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయి. పాకిస్థాన్‌లోని కరాచీని ప్రపంచంలోని మొదటి ఐదు అత్యల్ప నివాసయోగ్యమైన పట్టణ కేంద్రాల్లో ఒకటిగా



పరిగణిస్తున్నారు. లాగోస్, అల్జీర్స్, ట్రిపోలి, డమాస్కర్‌లు మాత్రమే కరాచి కింది ర్యాంక్‌లోఉన్నాయి. నివాసయోగ్యతను అంచనావేయడానికి 1-100 రేటింగ్స్‌ను నిర్ణయిస్తుంది ఇక్కడ ఒక పాయింట్ వస్తే భరించలేనిదిగాను, 100 రేటింగ్ వస్తే దానిని ఆదర్శమైనదిగాను ఎకనామిక్స్ ఇంటెలిజెన్స్‌యూనిట్‌పరిగణించింది. ఐదు అంశాల్లో కరాచీ నగరం 42.5 స్కోరును మాత్రమే సాధించింది. స్థిరత్వ సూచికలో 20 పాయింట్లు,ఆరోగ్యంసరక్షణలో 50, సంస్కృతిపర్యావరణంలో 38.7,విద్యలో 75,మౌలిక సదుపాయాల్లో 51.8 స్కోరుచేసింది. ఇది ఆదర్శం కంటే తక్కువ కావడంతో అతి తక్కువ నివాసయోగ్యమైన నగరాల్లో ఐదో ర్యాంకును దక్కించుకుంది. ఈఐయు సూచీలో కరాచి చరిత్రకూడా అంతగా లేదు.

# విద్యార్థినిని తాకింది 10 సెకన్లేనంటూ నిర్దోషిగా తేల్చిన కోర్టు!

**రోమ్, జులై 15:** విద్యార్థినిపై లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులో ఇటలీలోని ఓ కోర్టు ఇచ్చిన తీర్పు అందర్నీ నివ్వెరపర్చింది. ఈ కేసులో నిందితుడు కేవలం 10 సెకన్ల కంటే తక్కువ సమయమే ఆ విద్యార్థినిని తాకడని పేర్కొంటూ అతడిని నిర్దోషిగా తేల్చింది. దీంతో ఈ తీర్పుపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే..రోమ్‌కు చెందిన ఓ 17 యేళ్ల విద్యార్థిని స్థానిక ప్రైవేట్ స్కూల్లో చదువుతోంది. ఈ స్కూల్లో కేర్‌టేకర్‌గా పనిచేస్తున్న 66 యేళ్ల ఆంటోనియో అవోలా తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని గతేడాది ఏప్రిల్‌లో ఫిర్యాదు చేసింది. ఆ రోజు తాను స్నేహితురాలితో కలిసి స్కూల్లో మెట్లెక్కుతుండగా, కేర్‌టేకర్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని బాధితురాలు పేర్కొంది. తన వెనుక భాగంపై చేతులతో తడిమి, తన లోదుస్తులను కిందకు లాగేందుకు అతడు ప్రయత్నించినట్లు తెలిపింది. ఆ తర్వాత తనను పైకెత్తాడని, తాను భయపడిపోవడంతో జోక్ చేశానంటూ కేర్‌టేకర్ అక్కడి నుంచి వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు ఆంటోనియోపై కేసు నమోదు చేశారు. దీనిపై స్థానిక కోర్టులో విచారణ జరగ్గా, ఆ విద్యార్థినిని తాను తాకడం నిజమేనని అతడు అంగీకరించాడు. అయితే తాను సరదాగానే అలా చేశానని కోర్టుకు తెలిపాడు. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం తాజాగా అతడిని నిర్దోషిగా తేలుస్తూ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి.'కామ వాంఛతో తాను ఈ పనిచేయలేదని, కేవలం సరదాగా చేసినట్లు నిందితుడు చెప్పిన వాదనను మేం అంగీకరిస్తున్నాం. బాలికను అతడు కేవలం 5 నుంచి 10 సెకన్ల లోపు మాత్రమే తాకాడు. నేరంగా పరిగణించడం అనాలోచితమంది.

## ఆస్ట్రేలియాలో దారుణం

# భారతీయ విద్యార్థిపై ఇనుపరాడ్లతో దాడి

**మెల్‌బోర్న్, జులై 15:** ఖలిస్తానీ తీవ్రవాదాన్ని వ్యతిరేకించే ఓ భారతీయ విద్యార్థిపై ఆస్ట్రేలియాలో దాడి జరిగింది. అతడిని ఖలిస్తానీ మద్దతుదారులు ఇనుపరాడ్లతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. సిడ్నీ నగరంలోని మేరీలాండ్‌లో ఈ ఘటన జరిగింది. భారతీయ విద్యార్థి తన వాహనంలో బయటకు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా అయిదుగురు ఖలిస్థానీ వాదులు యువకుడిని చుట్టుముట్టారు. కారులో ఉన్న అతడి దవడపై ఇనుపరాడ్డుతో పొడిచాడు. ఈ లోపు మరికొందరు వాహనం తలుపు తెరిచి విద్యార్థిని బయటకు లాగి కింద పడేసి ఇనుపరాడ్లతో ఇష్టారీతిన దాడి చేశారు. ఖలిస్థానీ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తే ఇలాగే జరుగుతుందని అతడికి వార్నింగ్ ఇచ్చారు. ఈ ఘటనను ఓ గుణపాఠంగా భావించాలని యువకుడికి సూచించిన వారు అతడి తీరు మారకపోతే ఇలాంటి గుణపాఠాలు మరిన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. యువకుడికి తల, చేతులు, కాళ్లపై తీవ్ర గాయాలు కావడంతో అతడు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసుకున్న న్యూసౌత్ వేల్స్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా, మేరీలాండ్ ఎంపి ఈ ఘటనను ఖండించారు. తమ ప్రాంతంలో హింసాత్మక చర్యలకు స్థానం లేదని వ్యాఖ్యానించారు.

# అధ్యక్ష భవనానికి తెగిన వేలు పార్సిల్, ఫ్రాన్స్‌లో కలకలం



**పారిస్, జులై 15:** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అధికారిక నివాసం ఎలిసీ ప్యాలెస్‌లో 'తెగిన వేలు'తో ఉన్న ప్యాకేజీ కలకలం సృష్టించింది. ఈ వారం ఆరంభంలో అధ్యక్ష భవనానికి వచ్చిన ఓ ప్యాకేజీలో ఈ వేలును సిబ్బంది గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను పారిస్ ప్రాసిక్యూటర్ అధికారి తాజాగా ధ్రువీకరించినట్లు వెల్లడించాయి. దీనిపై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ వేలు.. ప్యాకేజీని పంపించిన వ్యక్తిదే అయి ఉంటుందని ప్రాసిక్యూటర్ అధికారి అనుమానిస్తున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అతడి మానసిక స్థితి సరిగా లేకపోయి ఉండొచ్చని భావిస్తున్నట్లు తెలిసింది. ఈ వార్తలపై ఎలిసీ ప్యాలెస్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇటీవల ఫ్రాన్స్‌లో పెద్ద ఎత్తున అల్లర్లు చోటు చేసుకున్న కొద్ది రోజులకే అధ్యక్ష భవనానికి ఇలా తెగిన వేలితో బెదిరింపులు రావడం విశేషం. గత నెల పోలీసుల కాల్పుల్లో ఓ 17 యేళ్ల యువకుడు మృతి చెందడటంతో పెద్ద ఎత్తున అల్లర్లు చోటు చేసుకున్న విషయం విదితమే.

వేలాది మంది ఆందోళనకారులు కొన్ని వారాల పాటు రోడ్లపై చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. పలు ప్రభుత్వ భవనాలు, వాహనాలకు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య జరిగిన ఘర్షణల్లో పలువురు గాయపడ్డారు. దీంతో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఆందోళనకారులు శాంతించాలని పిలుపునిచ్చారు.

# దేశంలోని 50శాతం ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ,జులై 15:** దేశంలో సుమారు సగం మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్‌కేసులు ఉన్నాయని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ప్రకటించింది. 29 శాతం మంది ఎమ్మెల్యేలపై హత్య, అత్యాచారం వంటి తీవ్రమైన నేరాభియోగాలుకూడా ఉన్నాయి. సుమారు 44శాతంమందిప్రజాప్రతినిధులపై ఈక్రిమినల కేసులున్నట్లుఎడిఆర్ వివరించింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీల్లోని 4001 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలో ఇచ్చిన అఫిడవిట్లను పరిశీలించి ఈ నివేదికను రూపొందించామని ఎడిఆర్ వెల్లడించింది. 1136 మంది ఎమ్మెల్యేలు తమపై అత్యంత తీవ్రమైన క్రిమినల్ కేసులున్నాయని వెల్లడించారు. హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపైనేరాలు వంటి ఆరోపణలు వీరిపై ఉన్నాయి. అత్యధికంగా కేరళలో 70శాతంమంది మొత్తం 135 మంది ఎమ్మెల్యేల్లో 95 మంది సిట్టింగ్‌లపై క్రిమినల్‌కేసులున్నాయి. ఆ తర్వాత బీహార్‌లోని 242 మంది ఎమ్మెల్యేల్లో 161 మందిపై కేసులున్నట్లు తేలింది. అలాగే దేశరాజధాని ఢిల్లీలోని 70 మంది ఎమ్మెల్యేల్లో 44 మందిపై కేసులున్నాయి. మహారాష్ట్రలోని 284 మంది ఎమ్మెల్యేల్లో 175మందిపైనా, తెలంగాణలోని 118 మంది ఎమ్మెల్యేల్లో 72 మందిపైనా కేసులున్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. తమిళనాడులోని 224 మందిలో 134 మంది క్రిమినల్‌కేసులు ఎదుర్కొంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని 403 మంది ఎమ్మెల్యేలకుగాను 155 మందిపై తీవ్రమైన క్రిమినల్‌కేసులున్నాయి. ఢిల్లీలో 53శాతం, బీహార్‌లో 50శాతం, మహారాష్ట్రలో 40శాతం, జార్ఖండ్‌లో 39శాతం, తెలంగాఈణలో 39శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్రస్థాయి నేరాలతో అభియోగాలున్నాయి. దేశవ్యాప్తంగా 114 మంది ఎమ్మెల్యేలు మహిళలపై నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా 14 మందిపై అయితే అత్యాచారంచేసినట్లుగా కేసులున్నాయి. ఇక దేశంలోని అన్నిరాష్ట్రాల ఎమ్మెల్యేల ఆస్తులను పరిశీలిస్తే ఎమ్మెల్యేల సగటు ఆస్తి 13.63 కోట్లుగా ఉంది. అత్యధికంగాకర్ణాటకలో ఎమ్మెల్యేల సగటు ఆస్తి 64.39 కోట్లుగా ఉంటే తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో సగటున ఒక్కో ఎమ్మెల్యేకు 28.24 కోట్లు ఆస్తి ఉంది. అత్యల్పంగా త్రిపురలో ఎమ్మెల్యేల సగటు ఆస్తి 1.54కోట్లుగా ఉంది. మొత్తం 4001 మంది ఎమ్మెల్యేల్లో 88మంది బిలియనీర్లు వీరిలో ఒక్కొక్కరికి 100 కోట్లకుపైనే ఆస్తులున్నాయి. కర్ణాటకలో అత్యధికంగా 32 మంది బిలియనీర్ ఎమ్మెల్యేలున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లలోనూ కొందరు ఎమ్మెల్యేల ఆస్తులు 100 కోట్లకుపైనే ఉన్నట్లు ఎడిఆర్ తన నివేదికల్లో స్పష్టంచేసింది.


మొత్తం ఎమ్మెల్యేల్లో 88 మంది బిలియనీర్లు

కర్ణాటకలో 32 మంది బిలియనీర్ ఎమ్మెల్యేలు

ఎన్నికల అఫిడవిట్లు అధ్యయనంచేసిన ఎడిఆర్ నివేదిక

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం జులై 16 2023





# వజ్ర వారాహి అఖండ హెూమం



**అమలాపురం, జులై 15, (ప్రభాతవార్త):** ఆషాఢమాసం ఆదివారం అమావాస్య పునర్వసు నక్షత్రయుక్త మకరలగ్నం తాంత్రిక సాధనలకు, రహస్య విద్యలకు అత్యంత విశేషమైన తిథిగా అనేక శాస్త్రాలు పేర్కొన్నాయని పూర్ణ దీక్షాపరులు పరానందనాథ తెలిపారు. భూ సంభందిత వివాదాలు, కోర్టు తగాదాలు, దాయాదుల పోరుతో విసిగిపోయిన వారు, నిర్ధారణ కాని వ్యాధుల వలన మరియు తీవ్రమైన రోగాలతో బాధపడేవారు, దీర్ఘకాలిక సమస్యలున్నవారికి ఈ హెూమం విశేష ఫలితమిస్తుందన్నారు. అలాగే అపమృత్యు దోషం ఉన్నవారు, దుష్ట ప్రయోగాల వలన అష్టకష్టాలు పడేవారు, కుటుంబ కలహాలు, ఋణ, శత్రు బాధలతో దిక్కుతోచని వారు ఈ అహెూరాత్రి హెూమంలో పాల్గొని అమోఘమైన ఫలితాలు పొందవచ్చునన్నారు. తననాశ్రయించిన వారిని అన్ని దిక్కుల నుండి రక్షించి రక్షణా కవచాన్ని ఏర్పరిచే దండనాథ దేవత వారాహిని సాధకులు రాత్రి సమయంలో ఆరాధించి చక్కటి పరిష్కారాలు పొందగలరని బ్రహ్మశ్రీ పరానందనాథ వివరించారు.

# సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తానేటి వనిత



**చాగల్లు, జులై 15, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాలు ముగింపు దశకు వచ్చాయి... ఈ సందర్భంగా స్థానిక చాగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో శనివారం నాడు హెూం శాఖ మంత్రి తానేటి వనిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్క అర్హులైన వారందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్న ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. గత ప్రభుత్వం మాటలకే సరిపోయిందని మన ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తూ ముందుకు సాగుతుందని కడప గడపకు కార్యక్రమంతో ప్రజలతో మమేకమయ్యే విధంగా ప్రజాప్రతినిధులందరూ ఇంటికి వచ్చి ఈ సమస్యలు అడుగుతున్నారని అలానే జగనన్న సురక్ష కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఏమైనా సమస్యలు ఉంటే ఎంత ప్రాతిపదికలు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఇవన్నీ కూడా మీకోసమే మన ముఖ్యమంత్రి జగనన్న ఆలోచించి తీసుకున్న నిర్ణయాలనీ సందర్భంగా తెలియజేశారు.. ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మళ్లీ మన జగనన్నని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. అనంతరం మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. మండల అభివృద్ధి అధికారి రాంప్రసాద్ మాట్లాడుతూ చాగల్లులోని రెండు సచివాలయాలకు సంబంధించి మొత్తంగా 1343 సర్టిఫికెట్స్ జారీ చేయడం జరిగిందని ఇదే సమయంలో ఆధార్ సేవలు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు సచివాలయ సిబ్బంది వైసిపి ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి : ఇన్చార్జి మంత్రి జోగి రమేష్



**ముమ్మిడివరం, జులై 15, (ప్రభాతవార్త):** నియోజకవర్గాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియో జకవర్గ స్థాయిలో సమీక్షా సమావేశాల కార్యక్రమాలు చేపట్టారని జిల్లా ఇన్చార్జ్, గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన ముమ్మిడివరంలో మీడియాతో మాట్లాడుతూ గతంలో సమీక్ష సమావేశాలు అన్ని రాజధాని, జిల్లా కేంద్రాల్లోనే జరిగేవి అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా యంత్రాంగాన్ని నియోజకవర్గానికి తీసుకువచ్చి స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన పనులు నిలిచిపోయిన పనులు ఇంకా జరగవలసిన పనులపై సమీక్షించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. మంత్రులు స్థాయిలో జరిగితే అక్కడకక్కడే కలెక్టర్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని పెద్ద సమస్య అయితే సీఎం వద్ద పరిష్కరించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు ఆసుపత్రులు ఇరిగేషన్ కాలువల వంటి పనులు ఎక్కడ చేపట్టాలి అనే విషయంపై సమీక్షించమన్నారు. తొలిసారిగా జిల్లాలో ముమ్మిడివరం నియోజకవర్గంలో నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించమన్నారు. ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ ముఖ్యమంత్రి, ఓఎన్జిసి, రిలయన్స్, జిల్లా కలెక్టర్లతో చర్చించి ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. తాజాగా కోతకు గురవుతున్న లంక గ్రామాల రక్షణకు గ్రోయెన్స్ నిర్మాణానికి 70 కోట్లు మంజూరు చేయించి టెండర్లు పిలిచారని త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. 100 నివాస గృహాలు ఉన్న మారుమూల ప్రాంతాలకు కూడా మంచి నీరు పైపులైను ఏర్పాటు చేసి తాగునీరు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు.

**పవన్ కళ్యాణ్‌వి అర్థం లేని ఆరోపణలు**

తాము అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థ సచివాలయ వ్యవస్థను రద్దు చేస్తామని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు లోకేష్‌లు పేర్కొనటం విడ్డూరంగా ఉందన్నారు వాలంటీర్స్ అంటే గ్రామంలో ఉన్న మన పిల్లలు గ్రామాల్లో సేవ చేస్తున్న మన పిల్లలను అరాచక శక్తులుగా ఆడపిల్లలను అపహరించే వారికి సమాచారం ఇచ్చే వారిగా చిత్రీకరించడం దారుణం అన్నారు. వ్యవస్థలను ధ్వంసం చేసేది సమాచారం చేరవేసే నైజం చంద్రబాబుకే ఉందన్నారు. అందుకే ఆయనకు నేడు ఈ గతి పట్టిందన్నారు. వాలంటీర్లు కించపరిచే పవన్ కళ్యాణ్‌కు దమ్ము ధైర్యం చీము నెత్తురు ఉంటే టిడిపితో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా పోటీ చేస్తే అతనిపై వాలంటీర్‌ను పెట్టి ఓడిస్తామన్నారు. పవన్ కళ్యాణ్‌ను ఓడించటానికి తాను గాని ఎమ్మెల్యే సతీష్ అవసరం లేదని ఒక వాలంటరీతోనే ఓడిస్తామన్నారు. దమ్ము ధైర్యం ఉంటే తమ ఛాలెంజ్‌ను పవన్ కళ్యాణ్ సేకరించాలన్నారు. పవన్ కళ్యాణ్ ఏమీ చేయలేని అసమర్ధుడని వాలంటరీ అన్న సచివాలయం అన్న అంత భయం ఎందుకో అర్థం కావడం లేదన్నారు. వారంతా కూడా వచ్చి జగన్‌పై ఏదో మాట్లాడుతున్నారు. వీరుడు వీరుడు అయిన జగన్‌ను ఓడించాలంటే వారి వల్ల ఏమీ కాదని ముందు తమను దాటుకుని వెళ్లాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణరావు బొమ్మి ఇజ్రాయిల్ కలెక్టర్ హిమన్స్ శుక్లా డిఆర్ఓ సత్తిబాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ లబ్దిదారులకు చెక్కులను అందజేసిన పరిపాలన అధికారి



**యానాం, జులై 15, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గం యానాం గృహ నిర్మాణ లబ్ధిదారులకు శనివారం పరిపాలన అధికారి ఆర్ మునిస్వామి చెక్కులను అందజేశారు. స్లమ్ క్లియరెన్స్ బోర్డు ద్వారా గృహ నిర్మాణాలు చేసుకుంటున్నా 53 మంది లబ్ధిదారులకు 58,80,000 లక్షల రూపాయలను స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అందుబాటులో లేకపోవడంతో శనివారం ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయంలో పరిపాలన అధికారి మునిస్వామి మొదటి విడత, రెండో విడత, మూడో విడతకు సంబంధించి చెక్కులను అందజేశారు. నాలుగో రోజులలో లబ్ధిదారు ఖాతాలలో నగదు జమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్ క్లియరెన్స్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# ఓఎన్జిసి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం


**రాజమహేంద్రవరం, జులై 15, (ప్రభాతవార్త):** పర్యావరణ కాలుష్యము నివారణకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ఓఎన్‌జిసి (డ్రిల్లింగ్) గ్రూప్ జనరల్ మేనేజర్ పి.కేశవరావు అన్నారు. శనివారం ఉదయం ఒ ఎన్ జి సి ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ కింద స్థానిక సాయి నగర్, మాధవ్ నగర్, ద్వారక నగర్ సమీపంలో వున్న పార్క్ అభివృద్ధి కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీజీఎం కేశవరావు మాట్లాడుతూ, స్వచ్ఛత పక్వాడలో భాగంగా నగరంలో క్లీన్ అండ్ గ్రీన్ కింద పలు సామాజిక చైతన్యవంతమైన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతొందని అన్నారు. అందులో భాగంగా ఇప్పటికే పుష్కర్ ఘాట్, మార్కండేయ ఘాట్ వద్ద నది జలాల నుంచి ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలను తొలగించడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థతో కలిసి నగరంలో మూడు పార్కులు అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. మొక్కలు ద్వారా ఆక్సిజన్ శాతం అధికంగా రావడమే కాకుండా ఒక మొక్క వలన 10 మందికి సరిపడే ఆక్సిజన్ ఉత్పతి అవుతుందన్నారు. ఒక మొక్క నాటి వాటిని పరిరక్షించాలని పిలుపు నిచ్చారు. వర్షా కాలంలో మొక్కను, కనీసం విత్తనాలు నాటడం (మిగతా 6వ పేజీలో)

# పంట పొలంలో గ్యాస్ మంటలు



**అమలాపురం, జులై 15, (ప్రభాతవార్త):** బోరు బావి నుంచి గ్యాస్ మంటలు ఎగిసి పడుతున్న ఘటన డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శనివారం కలకలం రేపింది. ఘటనపై సమాచారం అందుకున్న ఓఎన్జీసీ,అగ్నిమాపక సిబ్బంది ఎగిసిపడుతున్న మంటలను ఆర్పేందుకు కృషి చేశారు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం రాజోలు మండలం శివకోటిలోని ఓ రైతు ఆక్వా చెరువు కోసం తన పొలంలో బోరు బావిని తవ్వించారు. దాదాపు 350 మీటర్లున్న ఆ బోరు బావిలోంచి శనివారం ఉదయం నుంచి మంటలు, గ్యాస్ ఎగిసి పడటం ప్రారంభమయ్యాయి. ఘటనపై సమాచారం అందుకున్న ఓఎన్జీసీ, అగ్నిమాపక, రెవిన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చేం దుకు ప్రయత్నించారు. రైతు పొలం నుంచే ఓఎన్జీసీ పైపులైన్ వెళ్తుండటంతో బోరు బావి తవ్వే క్రమంలో గ్యాస్ పైపులైన్ లీకైందని స్థానికులు ఆందోళన చెందారు. అందువల్లే మంటలు ఎగిసిపడుతున్నాయని వాదన వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉంటే 20 సంవత్సరాల క్రితం గ్యాస్ నిక్షేపాలు వెలికితీసే క్రమంలో సిస్మిక్ సర్వేల్లో భాగంగా ఇదే ప్రాంతంలో బోరు వేశారని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం అదే ప్రదేశంలో మరింత లోతుకు బోరు వేయటంతో గ్యాస్ బయటకు వచ్చి, మంటలు వస్తున్నాయని వారు వెల్లడించారు. భూ పొరల నుంచే గ్యాస్ మంటలు వ్యాపించినట్లు అంచనా వేశారు. ఈ పరిస్థితుల్లో మధ్యాహ్నంకి మంటలు అదుపులోకి వచ్చాయి. అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# మందపల్లి ఆలయంలోకి పోటెక్కిన భక్తులు



**కొత్తపేట, జూలై 15 (ప్రభాతవార్త) :** కొత్తపేట మండలం మందపల్లి మందేశ్వర (శనీశ్వర) స్వామి ఆలయంలో అధిక సంఖ్యలో భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు భక్తులకు దూర ప్రాంతం నుండి వచ్చినటువంటి భక్తులందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు శనివారం భక్తులు శనీశ్వర స్వామికి తైలాభిషేకాలు, పూజలు నిర్వహించుకున్నారు ఊహించిన దానికంటే అధికంగా వచ్చిన భక్తులకు అన్ని విధాల దేవస్థానం సిబ్బంది విధి నిర్వహణ నిర్వహించారు వచ్చిన భక్తులు సిబ్బంది సేవలను సంతోషించారు.


# రైతు బజారు ద్వారా సూపర్ ఫైన్ బియ్యం కిలో రూ.46 లకే విక్రయం : జిల్లా కలెక్టరు మాధవీలత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 15, (ప్రభాతవార్త):** మార్కెట్‌లో బియ్యం ధర పెరిగిన కారణంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు బజార్లు ద్వారా సూపర్ ఫైన్ మసూరి బీబీటీ రకం బియ్యాన్ని కిలో రూ.46 రూపాయలకే విక్రయించడం జరుగుతోందని జిల్లా కలెక్టరు డా. కే.మాధవీలత పేర్కొన్నారు. శనివారం స్థానిక వై.జంక్షన్ వద్ద గల రైతు బజారులో జిల్లా కలెక్టరు డా.కే.మాధవీలత, జాయింట్ కలెక్టరు ఎన్.తేజ్ భరత్‌తో కలసి బియ్యం విక్రయ స్టాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాధవీలత మాట్లాడుతూ వివిధ కారణాలు కారణంగా మార్కెట్ లో బియ్యం ధరలు పెరిగిన కారణంగా రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాలు శాఖ ఆధ్వర్యలో రైతు బజార్లు ద్వారా చౌక ధరకు విక్రయించేందుకు గాను నిర్ణయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. సూపర్ ఫైన్ మసూరి బీబీటీ రకం బియ్యం మార్కెట్ లో కిలో రూ.55 లు విక్రయిస్తున్నారన్నారు. అదే రకం బియ్యం ప్రభుత్వం తరుపున పౌరసరఫరాలు శాఖ ద్వారా రాజమహేంద్రవరంలో గల ఐదు రైతు బజార్ల ద్వారా 9 రూపాయలను తగ్గించి కిలో బియ్యాన్ని నేటి నుంచి రూ. 46 లకే విక్రయించడం జరుగుతోందన్నారు. ప్రతి కుటుంబానికి ఒక ఆదార్ కార్డు ద్వారా ఐదు కిలోల బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. నగర ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్, మార్కెటింగ్ శాఖ ఏడీ యం.సునీల్ వినయ్, డీటీ మల్లేశ్వరీ, రైతు బజారు ఎస్టేట్ అధికారి రోజియా తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

## - ఆదాయం 20 లక్షల 222 రూపాయలు



**ఆత్రేయపురం, జులై 15, (ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఈ ఒక్కరోజే స్వామికి 20 లక్షల 222 రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు కాలినడకన వివిధ మార్గాల ద్వారా వాడపల్లి గ్రామానికి చేరుకున్నారు. గౌతమీ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. ఇక్కడ ఏడు శనివారాలు స్వామిని దర్శించుకోవడం ఏడేడు జన్మల పుణ్య ఫలమని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణన్, రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పేర్చర్ల సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, రొట్టె రాజబాబు, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి ఆలయ అర్చకులు సిబ్బంది ఆధ్వర్యంలో ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసి సహకరించారు.

అలాగే ఆత్రేయపురం ఎస్ఐ డివై కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు వాడపల్లిలో ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఆలయ ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు.

# ప్రజా ప్రభుత్వం రావాలి..ఫ్యూడల్ రాజ్యం పోవాలి

### బిజెపి భూస్వాముల అధ్వర్యంలో బిఆర్ఎస్ అరాచక పాలనపై అవగాహన కోసమే పాదయాత్ర

### కాంగ్రెస్ శాసనభ పక్షనేత భట్టి విక్రమార్క



శనివారం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

**హైదరాబాద్,జులై 15 ప్రభాతవార్త:** దేశంలో క్యాపిటలిస్టు వరల్డ్‌జాతి సంస్థల ఆధ్వర్యంలో రాష్ట్రంలో భూస్వాముల ఆధ్వర్యంలో అరాచక పాలన నడుస్తున్నదని ప్రజలకు అవగాహన కలిపించేందుకు పాదయాత్ర చేశానని కాంగ్రెస్ శాసనసభ పక్షనేత భట్టీ విక్రమార్క చెప్పారు. ఇందిరాభవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ బలంగా ఉందని తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలని భట్టివిక్రమార్క ఆకాంక్షను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఫ్యూడల్, దేశంలో క్యాప్టలిస్టులు కలిసి తెలంగాణని ఇబ్బంది పెడుతున్నారని భట్టి మండిపడ్డారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండే ప్రభుత్వాన్ని తీసుకొస్తామని ధీమాను వ్యక్తంచేశారు. సంపద, వనరులు స్వేచ్ఛ పాలకులకు మాత్రమే పరిమితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్ళలో ఏదో అద్భుతం జరుగుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు భ్రమ కలిపిస్తున్నారు అని విస్మయం వ్యక్తం చేశారు. తెలంగాణ వనరులు ప్రభుత్వ పెద్దలు దోచేస్తున్నారని ఆరోపించారు. ధరణి అనేది ఒక మహమ్మారిగా మారిందని విమర్శించారు. ధరణిలో మా భూములు మాకు కాకుండా చేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన విమర్శంచారు. తెలంగాణలో యువత నిరాశలో ఉన్నారని టెబుల్ టెన్నిస్ మహిళా క్రీడాకారిణి జీవితాన్ని భట్టి వివరించారు. టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి దళిత మహిళ ఉద్యోగం దొరకక పోవడంతో సోడాలు కొట్టుకొని బ్రతుకుతున్నదని ఆయన చెప్పారు. వ్యాయామ ఉపాధ్యా శిక్షణ పొందిన ఆ మహిళ తొమ్మిదేళ్ళగా టీచర్ల భర్తీ నియామక ప్రక్రియ చేపట్టక పోవడంతో నిరుద్యోగిగా ఉందని ఆయన చెప్పారు. వృత్తికులాలు నిర్లక్ష్యం చేయడంతో బిసిలు, మద్దతు ధర చెల్లించకపోవడంతో రైతుల అన్యాయానికి గురవుతున్నారని ఆయన అన్నారు. చేనేత కార్మికులు జిఎస్‌టి వల్ల ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. సింగరేణిని బొందపెడుతున్న బిఆర్ఎస్‌ను బొందపెట్టాలని కాంగ్రెస్‌కి పట్టంకట్టాలని నిరుద్యోగులు విద్యార్థులు భావిస్తున్నారని ఆయన చెప్పారు. ఇరిగేషన్‌లో కెసిఆర్ టోటల్‌గా ఫైల్ అయ్యారని ఆయన చెప్పారు. కెసిఆర్ పాలనలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరు. స్వేచ్ఛలేకుండా పోయింది. భయం భయంగా బతుకాల్సిన పరిస్థితి తెలంగాణలో వుంది.

తెలంగాణలో సామాజిక ఆర్థిక అంతరాలు కూడా పెరుగుతున్నాయి. వేల కోట్ల కాంట్రాక్టులు పొందిన కాంట్రాక్టర్లు ఒక పక్క తినడానికి తిండిలేని ప్రజలు మరోపక్క, 20మిలియన్ స్వ్కేర్‌ఫీట్స్ రియల్టర్లు ఒక పక్క 20 గజాల స్థలం కూడా లేని పేదలు మరో పక్క ఉన్నారని అందుకే ఇందిర్మరాజ్యం రావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అందుతున్న సాగునీరంతా కాంగ్రెస్ చలవే, కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల నుంచి నీరు అందుతుంది. కొత్తగా కట్టిన ప్రాజెక్టునుంచి ఎకరం భూమికి కూడా నీరు అందడం లేదు. ఏ ఐ సి సి ఆదేశాల మేరకు మార్చి 16 నుంచి జులై 2 వరకు 1364 కి.మి మేరకు పీపుల్ మార్చ్ చేశానని ఆయన చెప్పారు. త్వరలో కాంగ్రెస్ హాయాంలో నిర్మించిన ప్రాజెక్టులు సందర్శించి సెల్ఫీలు తీసుకుంటాం వాటి ప్రాముఖ్యతను నిర్మాణ వ్యయాలను ప్రజలకు వివరిస్తాం అని భట్టీ విక్రమార్క అన్నారు.

## 18న రైతుల రుణమాఫీ కోసం ఆందోళన

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గత ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ప్రేమేందరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.2018లో కెసిఆర్ ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రైతుల అన్ని రుణాలను మాఫీ చేస్తామని వాగ్దానం చేసి అధికారంలో వచ్చిందన్నారు.అధికారంలోకి వచ్చినప్పటికీ రుణామాఫీ ఇప్పటి వరకు జరగలేదన్నారు. తక్షణమే రైతులకు ఇచ్చిన రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 18ననిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.రైతులకు లక్షరూపాయలలోపు ఉన్న రుణాలను వెంటనే మాఫీచేయాలని డిమాండ్‌చేస్తూ నిరసనలు చేపడతామన్నారు.

## నేటి నుంచి పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర

### జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ప్రారంభం

### సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** సీపీఎస్‌ను రద్దు చేసి.. పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో నేటి(ఆదివారం) నుంచి సంకల్ప యాత్రను సీపీఎస్ యూనియన్ ప్రారంభించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల గుండా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులను సామాజిక భద్రత కలిగించే పాత పెన్షన్ ఆవశ్యకతను ప్రభుత్వ దృష్టికి తెలియజేడానికి సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, కోశాధికారి ఈడిగ నరేష్ గౌడ్ రాష్ట్ర బృందం నేడు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో మొదలై రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా, రెవిన్యూ కేంద్రాల్లో జులై 31 వరకు ఈ యాత్ర కొనసాగనుందని సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞతెలిపారు. ముగింపు యాదాద్రి జిల్లాలోని శ్రీలక్ష్మినరసింహాస్వామి క్షేత్రంలో ముగుస్తుందని తెలిపారు. టిప్పటికే రాష్ట్రంలోని టీజీవో, టీఎన్‌జీవో, పీఆర్‌టీయూ టీఎస్, రెవిన్యూ, ట్రెసా, జ్యూడిషియల్, అగ్రికల్చర్, ఇరిగేషన్, వైద్య, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, ఎస్‌టీయూ టీఎస్ ఇతర ఉపాధ్యాయ సంఘాలు సీపీఎస్ చేస్తున్న సీపీఎస్ సాధన సంకల్ప యాత్రకు సంపూర్ణ మద్దతు తెలిపాయని చెప్పారు. ఇప్పటికే దేశంలో 5 రాష్ట్రాలు సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్‌స్కీమ్‌ను అమలు చేయనున్నట్లు ప్రకటించాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలి

### జిల్లాలకు అదనపు కలెక్టర్లు, డిపిఓలు, డిఆర్‌డిఓలకు మంత్రి ఎర్రబెల్లి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలని, హరితహారంలో లక్ష్యానికనుగుణంగా గ్రామాల్లో మొక్కలు విరివిగా నాటాలని, దశాబ్ది సంపద వనాలు, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులలో వేగం పెంచాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు, డిపిఓలు, డిఆర్‌డిఓలతో పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావు, స్పెషల్ కమిషనర్ ప్రసాద్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లిదయాకర్ రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అన్ని గ్రామాలను కడిగిన ముత్యంలా చేశారన్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలలో 6544 గ్రామపంచాయతీ భవనాలు ఉన్నాయన్నారు. మిగిలిన 6,255 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. హరితహారంలో భాగంగా పంచాయతీరాజ్ శాఖకు 6.7కోట్ల మొక్కలు నాటే లక్ష్యం ఇవ్వగా ఇప్పటి వరకు 2.25కోట్ల మొక్కలు నాటినట్లు మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. మిగిలిన మొక్కలను కూడా త్వరగా నాటాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొత్త వ్యవసాయ భూముల్లో దశాబ్ది సంపదవనాలు ఏర్పాటు చేయాలని, హార్టికల్చర్ ప్లాంటేషన్‌ను 50వేలచోట్ల చేయాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, డిఆర్‌డిఓ, డిపిఓలు, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్

### 18, 19 తేదీల్లో మండలాల్లో బైక్ ర్యాలీలు

### ఆగస్టు 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నాలు

### దశల వారీగా పోరాట కార్యక్రమాలు ప్రకటించిన యుఎస్‌పిసి

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పిసి) నిర్ణయించింది. అలాగే జులై18, 19 తేదీల్లో మండలాల్లో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్టు యుఎస్‌పిసి నేతలు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించడం కోసం యుఎస్‌పిసి శనివారం టీఎస్ యూటిఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించింది. సమావేశంలో స్టీరింగ్ కమిటీ నాయకులు చావ రవి జంగయ్య, లక్ష్మారెడ్డి, వై అశోక్ కుమార్, పి నాగిరెడ్డి, ఎం సోమయ్య, లింగారెడ్డి, పోచయ్య, సైదులు, బి.కొండయ్య,హరికృష్ణ, శ్రీను నాయక్, సయ్యద్ షౌకత్ అలీ, కొమ్ము రమేష్, విజయకుమార్, జాదవ్ వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.స్టీరింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సమావేశం అనంతరం నాయకులు మీడియాకు వెల్లడించారు. తెలంగాణ మొదటి పీఆర్‌సీ కమిటీ గడువు ముగిసినందున వెంటనే రెండవ పీఆర్‌సీని నియమించాలని తీర్మానించారు. జులై 1,2023నుండే మధ్యంతర భృతిని ప్రకటించాలి, రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌విధానాన్ని అమలు చేయాలి. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల కోడ్‌ను రూపొందించాలి, జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్స్‌కు 40 శాతం ప్రమోషన్ కోటాను పునరుద్ధరించాలి. ఉద్యోగుల ఆరోగ్య పథకం(ఇహెచ్ఎస్) ఉద్యోగులపై భారం పడకుండా సమర్థవంతంగా అమలు చేయాలని సమావేశం తీర్మానించిందని తెలిపారు. జీవో 317 అమలు అనంతరం బ్లాక్ చేసిన 13 జిల్లాల స్పౌజ్ బదలీలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను, 2015లో రేషనలైజేషన్ సందర్భంగా సర్ప్లస్ పేరుతో డీఈవో పూల్‌లో ఉంచిన మరొక 6వేల ఖాళీ పోస్టులను బదలీలు, పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని సమావేశంలో తీర్మానించినట్టు తెలిపారు.

## ఫుడ్ కమిషన్ సభ్యులు, ఇంచార్జ్ చైర్మన్‌గా గోవర్ధన్‌రెడ్డి



**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులుగా, అదేవిధంగా ఇంచార్జ్ చైర్మన్‌గా కొంతం గోవర్ధన్‌రెడ్డిని ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. శనివారం ఈ మేరకు పౌరసరఫరాలు, ఫుడ్ అండ్ సివిల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న ఈ ఖాళీ స్థానంలో గోవర్ధనను నియమిస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొంది.

## దొరపాలనలో ఆత్మహత్యలే శరణ్యం

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో దొర పాలనలో జనాలకు ఆత్మహత్యలే శరణ్యమే, ఉరి తాళ్లే దిక్కు అని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు, జీతాలు రాక ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాలాగా మరొకరికి కష్టం రాకూడదని లేఖలు రాసి మరీ ప్రాణాలు వదులుతున్నారన్నారు. చివరకు పథకాలు దక్కాల్నా గుండెలు ఆగాల్సిందేనన్నారు. నల్గొండలో మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేసిన, దంపతులను పొట్టపెట్టుకున్న పాపం బందిపోట్ల అధ్యక్షులు కెసిఆర్‌దే అన్నారు. గతంలో జీతాలు రావడం లేదని భర్త మహేష్ ఆత్మహత్య చేసుకుంటే భార్య పుష్పలత సైతం అదేకారణంతో ప్రాణాలు విడిచిందన్నారు. అనాథలైన ఇద్దరి బిడ్డల శాపం ఈ సర్కారుగా ఖచ్చితంగా తగులుతుందన్నారు. అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పే మంత్రి హరీష్‌రావుకైనా మిషన్ భగీరథ కార్మికుల కష్టాలు పట్టడం లేదన్నారు.మిషన్ భగీరథలో పనిచేసే 16వేలమంది కాంట్రాక్టు ఉద్యోగులకు శ్రమకు తగ్గవేతనాన్ని పెంచి, వారికి ఉద్యోగ భద్రతకల్పించాలన్నారు. ఇంకో కుటుంబంప్రాణాలు తీసుకోకముందే మొద్దునిద్ర వీడాలన్నారు.

## వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి: మందకృష్ణ మాదిగ



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (సికింద్రాబాద్), జూలై 15 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఎన్నికల ప్రచారం కోసం 2013లో వచ్చిన మోడీ బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తామని చెప్పారని, ఇందుకు సాక్షం కూడా వెంకయ్య నాయుడు, కిషన్‌రెడ్డిలేనని మందకృష్ణ మాదిగ తెలిపారు. పార్సిగుట్టలోని జాతీయ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిపిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తామని ఇచ్చిన హామీని తప్పారని అన్నారు. ప్రధాని మోడి ఇప్పటికే మూడుసార్లు హామీ ఇచ్చారని, ఇచ్చిన ప్రతిసారి కిషన్‌రెడ్డి కూడా పక్కనే ఉన్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని పెట్టాలని మందకృష్ణ మాదిగ కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం బీజేపీలో సాధారణ కార్యకర్త నుంచి అందరు అంగీకరిస్తున్నారని, పార్లమెంట్‌లో మాత్రం బిల్లు పెట్టడం లేదని తెలిపారు. ఇంకా ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థంకావడం లేదని అన్నారు. ఇంకా జాప్యం చేస్తే దక్షిణాదిలో మాదిగలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేసినట్లుగా బీజేపీని నిందించే పరిస్థితి వస్తుందని తెలిపారు. వర్గీకరణ సాధించుకునేందుకు కార్యచరణ సిద్దం చేసుకుంటామని తెలిపారు. ఆగస్టు రెండో వారంలో మాదిగల శక్తిని బీజేపీ చూడాల్సి వస్తుందన్నారు. విశ్వరూప మహాసభ, ఆగస్టు రెండోవారంలో హైదరాబాద్ శివారులో మీటింగ్ జరుపుకుంటున్నట్లు తెలిపారు.వర్గీకరణ విషయంలో రాష్ట్ర బీజేపీ ప్రముఖులు చొరవతీసుకోవాలని కోరారు. లేందటే వారివారి ఇళ్ళను ముట్టడిస్తామని మందకృష్ణమాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు రాగటి సత్యం మాదిగ, మంద కుమార్ మాదిగ, తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సోమశేఖర్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యాదర్శి రాగల్ల ఉపేందర్, ఎంఎస్‌పీ సికింద్రాబాద్ కోఆర్డినేటర్ డప్పు మల్లికార్జున్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వినర్ గణేస్ మాదిగ, బిక్కి మురళి కృష్ణ, నర్సయ్య మాదిగ, రవి మాదిగ, అరుణ్ మాదిగ, శ్రీశైలం, అజిత్, మహేష్, నరసింహ్మా, రేణుక, నర్సింగ్, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిహరీష్‌రావు సమక్షంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నాటి సమైక్య పాలనలో తెలంగాణ దుర్భిక్షంగా ఉండేదని..నేడు సిఎం కెసిఆర్ నేతృత్వంలో స్వపరిపాలనలో సుభిక్షంగా అభి వృద్ధి, సంక్షేమంలో దేశానికే అదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మెదక్, సంగారెడ్డి నియోజ వర్గాలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అయా పార్టీలకు రాజీనామా చేసి జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యా లయంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే హ్యాండ్లుమ్యూ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌ల అధ్వర్యంలో శనివారం మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మంత్రి హరీష్‌రావు గులాబీ కుండువాలు కప్పి పార్టీలోకి అహ్వా నించారు. కార్యక్రమంలో జయరాములు, కృష్ణ, అంజనేయులు, లక్ష్మయ్య, శ్రీనివాస్‌గౌడ్, మన్నే



అవగాహన ఒప్పంద పత్రాలతో మంత్రి మల్లారెడ్డి, టాస్క్, పలు సంస్థల ప్రతినిధులు

## మరో ప్రపంచంగా హైదరాబాద్ : మంత్రి మల్లారెడ్డి

### గచ్చిబౌలిలో ఘనంగా వరల్డ్ యూత్ స్కిల్స్ డే

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూలై 15 ప్రభాతవార్త:** డిగ్రీలు, పీజీలు చేశామా అనేది ముఖ్యం కాదని, నైపుణ్యం ఉంటేనే జీవితంలో రాణిస్తారని తెలంగాణ కార్మిక, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. వరల్డ్ యూత్ స్కిల్స్ డే సందర్భంగా తెలంగాణ టాస్క్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ ఎక్సైజ్, యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు ఉత్తమ నైపూణ్యాన్ని పెంపొందించుకోవాలని, స్కిల్‌ని అందిపుచ్చుకున్న వారే జీవితంలో ముందడుగు వేస్తారన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టాప్ ఐటి ఉద్యోగులు, ఐటి సంస్థల అధినేతలు, డాక్టర్లు, ఇంజనీర్లు భారతీయులేనని, అందులోనూ తెలుగువారు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. హైదరాబాద్‌ను మరో ప్రపంచంగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ఐటిశాఖ మంత్రి కెటి.రామారావుకు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్,మంత్రి కెటిఆర్ స్కిల్‌తో నేడు హైదరాబాద్ నగరం ప్రపంచ ఐటిరాజధానిగా మారుతుందన్నారు.మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ చదువుతో నిమిత్తం లేకుం డా ప్రతి ఒక్కరిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి జీవితంలో ఉత్తమ శిఖరాలను చేరుకునే విధంగా చేస్తుంది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. బతకలేక ఇతరరాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి నుంచి బతికేందుకు తెలంగాణ రావాలనే స్థితికి నేడు తెలంగాణ రాష్ట్రం చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాణి కుమిదిని, ఐటి శాఖ కార్యదర్శి జయేష్ రంజన్‌లతో పాటు పలు సంస్థలు, విద్యా సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు మరో పోరాటానికి సిద్ధం కావాలి

### టిఎస్ఆర్‌టిసి జెఎసి చైర్మన్ అశ్వద్ధామరెడ్డి, కన్వీనర్ హనుమంతు ముదిరాజ్

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు మరో పోరాటానికి సిద్దం కావాలని టిఎస్ఆర్‌టిసి జేఏసీ కన్వీనర్ హనుమంతు ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆర్టీసి సమస్యల పరిష్కారంలో, ఉద్యోగులు, కార్మికుల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో టిఎస్ఆర్‌టిసి జేఏసీ ఆధ్వర్యంలో బస్‌డిపోలను సందర్శించి కార్మికులకు కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని జేఏసీ చైర్మన్ అశ్వద్ధామరెడ్డితో కలిసి పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్ఆర్‌టిసిలో కార్మికులపై అధికారు వేదింపులు తారస్థాయికి చేరడంతో కార్మికులు మృతి చెందుతున్నారని, పే స్కేల్ చేయకుండా డిఏలు ఇవ్వకుండా రావాల్సిన బకాయిలు ఇవ్వకుండా ఆర్థికంగా ఆర్టీసి కార్మికులను ఆర్టీసి కార్మికులను టిఆర్ఎస్‌ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. ఇప్పటికైనా ఆర్టీసి కార్మికులు మేల్కొని పోరాటానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోకన్వీనర్‌లు నరేందర్, అబ్రహం, సుద్దాల సురేశ్, హరికిషన్, ఎర్రస్వామి, జేఏసీ భాగస్వామ్య మిత్రులు పాల్గొన్నారు.

## ఒయులో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల మహా ధర్నా

**హైదరాబాద్ (ఉప్పల్), జూలై 15 ప్రభాతవార్త :** కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఒయులో తలపెట్టిన మహా ధర్నా విజయవంతమైంది. రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీల నుంచి హాజరైన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఒయు అర్ట్స్ కళాశాల ప్రధాన రహదారి పక్కన మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఒయు టీచర్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ ప్రొఫెసర్ జి.మల్లేష్ హాజరై మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బోధన, పరిశోధన, పరిపాలన విధుల్లో కాంట్రాక్ట్ ప్రొఫెసర్లు పనిచేస్తున్నారని చెప్పారు. రెగ్యులరైజ్ చేయాలనే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డిమాండ్ చాలా న్యాయబద్ధమైందని పేర్కొన్నారు. ఒయు మ్యాథమెటిక్స్ హెడ్ ప్రొఫెసర్ కిషన్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లతోనే నేడు యూనివర్సిటిలు నడిపిస్తున్న పరిస్థితి ఉందన్నారు. రెగ్యులర్ టీచింగ్ ప్యాకల్టీలతో సమానంగా అన్ని అర్హతలతో యూనివర్సిటిలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పనిచేస్తు న్నారన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎస్.నాగేశ్వర్‌రావు మాట్లా డుతూ అన్ని అర్హతలతో ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల పట్ల శ్రమదోపిడికి పాల్పడుతుందన్నారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు ఉదయ్ మాట్లాడుతూ యూనివర్సిటిల పట్ల రాష్ర ంట ప్రభుత్వంనిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఒబిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేలాద్రి, విద్యార్థి నాయకులు రామకృష్ణ, సుమంత్, జెఎసి స్టేట్ కన్వీనర్ డా.కరుణాకర్‌రావు, బైరి నిరంజన్, డా.రాజేష్, డా.పరందాములు, డా.దత్తహరి, నారాయణగుప్త, డా.చింతా శ్యాంసుందర్, డా.భూమయ్య, రవికుమార్; డా.యశ్వంత్, డా.సురేష్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఒయులో శనివారం ధర్నా నిర్వహిస్తున్న 12వర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

## దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకాలు : ఎమ్మెల్యే రఘునందన్‌రావు



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**దుబ్బాక, జూలై 15, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో కొందరు నాయకులు అడుగడుగునా అటంకాలు కల్పిస్తున్నారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు వాపోయారు. దుబ్బాక పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. 2016లో సిఎందుబ్బాకకు వచ్చినప్పుడు అగ్నిమాపక కేంద్రానికి ఎకరం భూమి రైతు ఇస్తే ఇంత వరకు ఎలాంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. సాక్షాత్తు సిఎం కెసిఅర్ మున్సిపల్ భవనానికి ఇచ్చిన హామీకి అతిగతిలేదన్నారు. గజ్వేల్,సిద్దిపేటలో అఘామేఘాల మీద భవనాలు నిర్మిస్తున్నారు కానీ దుబ్బాకలో మాత్రం నిర్మించడంలేదన్నారు. దుబ్బాకలో అభివృద్ధి పనులకు శిలాఫకా లు వేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో బిఅర్ఎస్ నాయకులు సమా ధానం చెప్పాలన్నారు. దుబ్బాక నియోజకవర్గానికి రావాల్సిన నిదులు, పెం డింగ్ భవనాలు, అభివృద్ధి కోసం రూ.50 కోట్లు మంజూరు చేయాలని మంత్రులు హరీష్‌రావు, కెటిఅర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. దుబ్బాక మీద ప్రేమ ఉంటే ఉప ఎన్నికలో హరీష్‌రావు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

## సిద్దిపేట అభివృద్ధికి నాశక్తి ధారపోస్తా: మంత్రి హరీష్‌రావు



2003 డీఎస్సీ ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** మీ ప్రేమ..అదరాభిమానం..ఉన్నంత కాలం సిద్దిపేట అభివృద్ధికి నా శక్తి ధారపోస్తానని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం లైట్ మోటారు వెహికిల్ అసోసియేషన్, భట్రాజ్ సంఘం, మొండివారు, మొండి సంఘం, మొబైల్ అసోసియేషన్‌లకు స్థల భవనాల మంజూరు చేసిన పత్రాలను అందజేసి మాట్లాడారు.గత పాలకులు కుల సంఘాలను పట్టించుకోలేదన్నారు.కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి,వివిధ అసోసియేషన్‌ల నాయకులు వెంకటట్, సునీల్,రాజిరెడ్డి, రమేష్, దయానంద్, అశోక్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి హరీష్‌రావు:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సమీపంలోని దీ కొండ మైసమ్మ అలయంలో అషాడ మాసం పురస్కరించుకొని బోనాల పండుగ ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ మేరకు శనివారం మంత్రి హరీష్‌రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని 41వ వార్డు శ్రీ సత్యసాయిబాబా తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి అయన ప్రారంభించారు. అలాగే సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి గ్రామం లో నిర్వహించిన అషాడ మాసం ఉత్సవా లలో మంత్రి పాల్గొని పోచమ్మ, మహాంకాలమ్మ అలయంలో అమ్మవార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలి:** పిఅర్‌టియు అధ్వర్యంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి నేతృత్వం లో శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వెయ్యి మంది ఉపాధ్యా యులు మంత్రి హరీష్‌రావును కలిసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తిం చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అంద జేశారు. ఈ సంద ర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లా డుతూ సిఎం కెసిఅర్ దృష్టికి తీసుకెళ్లి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తించేటట్లు చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో పిఅర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షలు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, కుషాల్,మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రిని కలిసి మీసేవ ఆపరేటర్లు**

తెలంగాణ మీ సేవ సంఘం అసోసియేషన్ అధ్వర్యంలో మీసేవ అపరేటర్లు పడుతున్న సమస్యలపై మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందజేశారు. మీసేవ అపరేటర్ల సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మీ సేవ అపరేటర్ల గౌరవ సలహాదారులు పాల సాయిరాం, అధ్యక్షులు గందె నాగరాజు, ఉపాధ్యక్షులు సికిందర్, ప్రధాన కార్యదర్శి అడప్ప మహేష్, కార్యదర్శులు కోట శ్రీకాంత్, ఫెరోజ్

## బీరెల్లి కుట్ర కేసు ఎత్తివేసి, 'ఉపా' రద్దుకై ప్రజాకళాలు-గళాల గర్జన

**హైదరాబాద్(చిక్కడపల్లి), జూలై 15 ప్రభాతవార్త:** గాయనీ విమలక్క, మోహన్‌బైరాగి తదితర ప్రజా కళాకారులపై ఉపా' కేసులు ఎలా పెడతారని వక్తలు ప్రశ్నించారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య(ఏసీఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీరెల్లి కుట్ర కేసు ఎత్తివేత,' ఉపా' రద్దుకై పోరాడుదామని' ప్రజాకలాలు-గళాల గర్జన' కార్యక్రమం ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. కార్యక్రమానికి ముందు ప్రజాకళారూపాల నిరసన ప్రదర్శనలను ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు ప్రారంభించారు. అనంతరం' ఆట-పాట-మాట' కార్యక్రమాన్ని ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ ప్రారంభించారు. రచయిత మిత్ర రచించిన, గానం చేసిన విమలక్క, రాకేశ్‌ల వీడియో గీతం' పాటల గొంతున ఉపా కత్తి' అంబటి నాగయ్య ఆవిష్కరించగా,' హల్లా బోల్ దీర్ఘ కవితాగానం'ను భూపాల్ ఆవిష్కరించారు.

బైరాగి మోహన్ రచించగా రాచకొండ రమేశ్ గానం చేశారు.' ఏం జరుగుతోంది తెలంగాణ రాష్ట్రంలో' ఆడిటో పాటను సినీ డైరెక్టర్ బాబ్జీ ఆవిష్కరించగా ఆ పాటను సురేశ్ రచించి గానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రతినిధులు ప్రొఫెసర్ హరగోపాల్, అంబటి నాగన్న, న్యాయవాది ఆచార్య కట్టా భగవంత్‌రెడ్డి, రచయిత ఎనిశెట్టి శంకర్, సనుగుల రంజిత్, రచయిత్రి దాసోజు లలిత, రాచకొండ రమేశ్, రచయిత జయరాజు, రచయిత్రి జ్వలిత, రచయిత జూపాక సుభద్ర తదితరులు మాటలు, పాటలు, కవితా గానం చేశారు.

## ఒడిగోస్ సేవలు కాకినాడలో ప్రారంభం



**కాకినాడ రూరల్, జులై 15, (ప్రభాతవార్త):** రూరల్ మండలం రమణయ్యపేట గ్రామంలో ఏపీఎస్పీ వద్ద విజేఏస్ఆర్ ఒడిగోస్ టెక్నాలజిస్ సేవలను మేనేజింగ్ పార్టనర్ వార వినోద్ ఆధ్వర్యంలో సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మూర్తిరాజు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి నాయకులు జాంగా గగారిన్, మచ్చ బుజ్జి, పోస్టల్ నాయకులూ వార సత్యనారాయణ పాల్గొని ఒడిగోస్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా ఒడిగోస్ మేనేజింగ్ పార్టనర్ వార వినోద్ మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు లేని నిరుద్యోగులకు వారి అర్హతకి అనుగుణంగా సాఫ్ట్ వేర్ కోర్సులలో శిక్షణ ఇచ్చి ఆయా కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం మూర్తి రాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ సమయాన్ని వృధా చెయ్యకుండా ఇలాంటి కోర్సెస్ నేర్చుకోవడం సునాయాసంగా ఉద్యోగాలు పొం దవచ్చు అని తెలియజేసారు. ఒడిగోస్ దినదిన అభివృద్ధి చెంది విద్యార్థులకు మార్గదర్శంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిమ్ విల్సన్, పాస్టర్ జాషువా గిరి, ట్రస్ట్ శ్రీనివాస్, మేరీ జ్యోతి, చిన్నబాబు, ప్రవీణ్, సుభాష్, విద్యార్థుల తలిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత విమర్శలు తగవు



**జగ్గంపేట, జులై 15, (ప్రభాతవార్త):** నియోజవర్గ పరిధిలో ఉన్న వైసిపి క్యాడర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు తోట నరసింహం తన తనయుడుతో కలిసి నియోజకవర్గ పరిధిలో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యేతో పాటు రెండో క్యాడర్ను వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. వైసిపి క్యాడర్ అంతా అధిష్టానం ఏం చెప్తే దానికి కట్టుబడి ఉంటాం అన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగత విమర్శలు మానుకోకుంటే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ ప్రాజెక్టు కేంద్రాల్లో మార్పులు

**- కొత్తపేట పరిధిలోకి ఆలమూరు మండలం**



**కొత్తపేట, జులై 15, (ప్రభాతవార్త):** జిల్లాల పునర్విభజన నేపథ్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలానికి సంబంధించిన ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల పరిధులను మార్పులు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు కొత్తపేట ఐసీడీఎస్ సీడీపీఓ పి.శారద తెలిపారు. శనివారం కొత్తపేటలో ఆమె మాట్లాడుతూ జిల్లాల విభజన తర్వాత పాలనాపరమైన సౌలభ్యం కోసం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాలను మార్పు చేసారన్నారు. దీంతో ఆలమూరు మండలంలోని 76 అంగన్వాడీ కేంద్రాలను కొత్తపేట కేంద్రంగా ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోకి తరలించారన్నారు. కపిలేశ్వరపురంలో ఉన్న ఐసీడీఎస్ కార్యాలయాన్ని మండపేట ప్రాజెక్టు పరిధిలోకి తరలించారన్నారు. ప్రస్తుతం కొత్తపేట కేంద్రంగా ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోకి కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం మండలాలతో పాటు ఆలమూరు మండలాన్ని తరలించడంతో మొత్తం 285 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. శనివారం నుంచి ప్రజలకు కొత్తపేట కేంద్రంగా సేవలు అందిస్తామని ఆమె తెలిపారు.

## చిరకాల సమస్యకు పరిష్కారం...కోటి రూపాయలతో బీటీ రోడ్ నిర్మాణం



**అమలాపురం రూరల్, జులై 15, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామ పరిధి చిట్టమ్మ చెరువు నుండి ఎంఎస్ఎన్ కాలనీ వరకు బీటీ రోడ్ నిర్మాణం చేపట్టారు. గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ చొరవతో 25 సంవత్సరాల చిరకాల సమస్యకు పరిష్కారం లభించింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులు కోటి రూపాయలతో చిట్టెమ్మ చెరువు నుండి ఎంఎస్ఎన్ కాలనీ వరకు తారు రోడ్డు నిర్మాణం చేశారు. ఈ రోడ్డు నిర్మించాలంటూ స్థానికులు ఎన్నోఏళ్ల నుండి పోరాటం చేస్తూనే వస్తున్నారు. కానీ సమస్యకు పరిష్కారం దొరకలేదు. అయితే ఈ సమస్యను స్థానికులు ప్రస్తుత సర్పంచ్ అరుణకుమారి చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో ఈ రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ అలుపెరగని పోరాటం చేశారు. ఎట్టకేలకు మంత్రి విశ్వరూప్ సహకారంతో రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరయ్యాయి. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల నిధులతో చిట్టెమ్మ చెరువు నుండి ఎమ్ఎస్ఎన్ కాలనీ వరకు బీడీ రోడ్డు చేపట్టారు. స్థానికుల కోరిక మేరకు తాను కలలు కన్న బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి కావడం ఎంతో ఆనందంగా ఉందని సర్పంచ్ అరుణకుమారి చంద్రశేఖర్ సంతోషం వ్యక్తం చేశారు రోడ్డు నిర్మాణానికి సహకరించిన మంత్రి విశ్వరూప్ కు గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల అమలాపురం పట్టణానికి వెళ్లేందుకు ఇటు స్థానికులకు, అటు ప్రయాణికులకు దగ్గర మార్గమంగా ఉపయోగపడుతుంది.

## రాష్ట్రంలో జగనన్న సురక్ష ఓ అధ్యాయం : రాపాక



**మలికిపురం, జులై 15, (ప్రభాతవార్త):** జగనన్న సురక్ష కార్యక్రమం మలికిపురం మండలంలోని శంకరగుప్తం-1 మరియు శంకర గుప్తం-2 గ్రామ సచివాలయాల్లో నిర్వహించారు. పౌరులకు అవసరమయ్యే 11 రకాల ధ్రువపత్రాలు, ఆధార్ సేవలు అందించడం జరిగినది. శంకరగుప్తం లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి సర్పంచ్ రాపాక ఆనంద్ కుమార్ అధ్యక్షత వహించారు. రాజోలు శాసన సభ్యులు రాపాక వరప్రసాదరావు ముఖ్య అతిధిగా హాజరై జగనన్న సురక్ష ధృవ పత్రాలు పంపిణీ చేశారు. శంకరగుప్తం - 1 లో 1545 ధ్రువపత్రాలు, 55 ఆధార్ సేవలు అందించారు. శంకరగుప్తం-2లో 1501 ధ్రువపత్రాలు, 60 ఆధార్ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎం.పి.డి.ఓ. ముత్యం వీరాస్వామి నాయుడు, తహశీల్దార్ వి. వి. ఎల్ నరసింహా రావు, ఇ.ఓ. (పి.ఆర్.&ఆర్.డి) బి.మంగాదేవి, డెప్యూటీ తహశీల్దార్ సి. ఎస్. రాజు, ఉపాధి హామీ పథకం ఎ. పి. ఓ. ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. స్థానిక ఎం.పి.టి.సి. సభ్యురాలు మానుకొండ ప్రమీల, ఎం.ఎం.సి. ఛైర్మన్ గుబ్బల రోజా రమణి, జగనన్న సురక్ష ఇన్-చార్జి చింతా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## లైవ్ ఫిష్ ట్రాన్స్ ఫోర్ట్ ఆటోని ప్రారంభించిన హోంమంత్రి తానేటి వనిత



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జులై 15, (ప్రభాతవార్త):** 'ఫిష్ ఆంధ్ర' షాపుల ద్వారా స్థానికంగా తలసరి మత్స్య ఉత్పత్తుల వినియోగం పెంచడమే కాకుండా నాణ్యమైన, బతికిఉన్న, తాజా మత్స్య ఉత్పత్తులను ప్రజలకు అందించడం జరుగుతుందని రాష్ట్ర హోం మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. హోంమంత్రి క్యాంపు కార్యాలయం ఆవరణలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (పీఎంఎంఎస్‌వై) ద్వారా త్రీ వీలర్ (ఆటో) వాహనాన్ని శనివారం రాత్రి ప్రారంభించారు. కొవ్వూరు పట్టణంలోని అచ్చాయమ్మ కాలనీకి చెందిన పేరూరి శివరామకృష్ణ కు 3 లక్షల విలువైన త్రీ వీలర్ లైవ్ ఫిష్ ట్రాన్స్ ఫోర్ట్ వాహనాన్ని ఆమె అందించారు.. పీఎంఎంఎస్‌వై పథకం ద్వారా బతికి ఉన్న చేపలు, చేపల విత్తన రవాణా కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో ఈ వాహనం అందించడం జరిగిందని హోంమంత్రి తెలిపారు. 40 శాతం సబ్సిడీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ వాహనం అందించడం జరిగిందన్నారు. ఫిష్ ఆంధ్ర కార్యక్రమం ద్వారా శివకి ఉపాధి సాధించడంతో పాటు తన వ్యాపారం అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం వాహనంలో ఉన్న పరికరాలను హోంమంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కాండ్రేగులలో జగనన్న సురక్ష కార్యక్రమం




**పెదపూడి, జులై 15, (ప్రభాతవార్త):** పెదపూడి మండలం కాండ్రేగుల గ్రామ సచివాలయం పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు టీం-2 సభ్యులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి విజయ భాస్కర్, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ వి నాగరాజు, మండల డిప్యూటీ తహసిల్దార్ కె ఆర్ సి రెడ్డి, కాండ్రేగుల పంచాయతీ సిబ్బంది, సహపురం పంచాయతీ కార్యదర్శి వై ఉమామహేశ్వరరావు, పెద్దాడ పంచాయతీ కార్యదర్శి జీ త్రినాధరావు, అదనపు విధులతో గొల్లల మామిడాడ -4, గండ్రేడు సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. ప్రజలకు వివిధ రకాల ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల గ్రామ సర్పంచ్ కుడుపూడి వీర వెంకట సత్యనారాయణ, జడ్పిటిసి సభ్యులు పేపకాయల వెంకటలక్ష్మి రమణ, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు వహించాలి




**ఆలమూరు, జులై 15, (ప్రభాతవార్త):** దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలని పెద్దపళ్ల, చొప్పెల్ల పిహెచ్సి వైద్యాధికారులు పి.భవానిశంకర్, ఆర్.సుదర్శన్ బాబు, డి.మల్లికార్జున, డి.సువర్చలా నాయుడు అన్నారు. వారి నేతృత్వంలో ఆరోగ్య పర్యవేక్షకులు పివి. రమణారావు, వెంకటేశ్వరరావు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ఆలమూరు మండలంలోని పలు గ్రామంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు సహకారంతో స్థానిక ప్రజలకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులతో పాటుగా కుష్టు వ్యాధి, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార భద్రత అలవాట్లుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా మలేరియా, డెంగ్యూ రెండూ దోమల ద్వారా వ్యాపించే వ్యాధులని,ఇవి మరే ఇతర వ్యాధి లేని విధంగా ప్రజలను భయపెడుతున్నాయన్నారు. దోమల సమూహాలు అపరిశుభ్రమైన ఇళ్లకు చేరుకుని భయాందోళనలకు గురి చేస్తాయని ,ఇంటి పరిసర ప్రాంతాలలో వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ మురికి నీటి నిలవలు లేకుండా చూడాలన్నారు. డెంగ్యూ మలేరియా ద్వారా సాధారణ లక్షణాలు తలనొప్పి, తీవ్రమైన కండరాల నొప్పి, నడుము నొప్పి, జ్వరం వంటి లక్షణాలు ఏర్పడతాయన్నారు. ఇప్పటికే గ్రామస్థాయిలో వాలంటీర్లు ద్వారా 50వ ఫీవర్ సర్వేను ఈనెల 25వ తేదీ వరకు నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగా కరోనా నిర్ధారణను సూచించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఇచ్చి ఉన్నారని ఇతర దేశాల నుండి వచ్చిన వ్యక్తులు ఎవరైనా ఉంటే వాలంటీర్లకు సరైన సమాచారం అందజేస్తే కరోనా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వైద్యాన్ని అందజేస్తామన్నారు. అనంతరం కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పీ వెంకటరత్నం, రాధాకృష్ణ, వైద్య సిబ్బంది, ఏఎన్ఎమ్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం : జడ్పీటీసీ గన్నవరపు



**అయినవిల్లి, జులై 15, (ప్రభాతవార్త):** ప్రజల కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని, ఈ కార్యక్రమం వల్ల పేద ప్రజలుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అయినవిల్లి జడ్పిటీసీ గన్నవరపు శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని నేదునూరు సచివాలయం-2 పరిధిలో శనివారం సర్పంచ్ గుమ్మడి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి జడ్పీటీసీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేదలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఇంకా ఎవరైనా అర్హులకు ఏదైనా సంక్షేమ పథకం అందకపోతే తక్షణం వారికి అందించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు 11 రకాల సేవలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఏ సర్టిఫికెట్ తీసుకోవాలన్న రోజుల తరబడి నిరీక్షించాల్సిన అవసరం ఉండేదని, ప్రజలు కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల ప్రజలు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కల్లేపల్లి సుబ్బరాజు, ఇందుగుల వెంకటరామయ్య, మాజీ సర్పంచ్ కామన కృష్ణమూర్తి, వార నరసింహారామ్, కుడుపూడి నాగేశ్వరరావు, కమిడీ వెంకటేశ్వరరావు, పెనుమాల సత్యనారాయణ, బూల జాను, అయితాబత్తుల రాజశేఖర్, గుత్తాల రాజమోహన్, తరపట్ల ప్రకాష్ రావు, ఎంపీడీవో తాడి శ్రీ వెంకటాచార్యులు, డిప్యూటీ ఎమ్మార్వో అశోక్,ఎంఈఓ 2 శ్రీనివాస్, ఏపీఎం వెంకటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి మూర్తి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్ఐ గణేష్ కుమార్



**గండేపల్లి, జులై 15, (ప్రభాతవార్త):** జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న గ్రామస్థులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని గండేపల్లి ఎస్ఐ యర్రంశెట్టి గణేష్ కుమార్ సూచించారు. గండేపల్లి మండలం నీలాద్రిరావు పేట, తాళ్లూరు గ్రామంలలో రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామస్తులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలని, హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని,రోడ్డుకి రాంగ్ రూట్‌లో వాహనాలు నడపకూడదని రోడ్డు ప్రమాదాల బారిన ప్రజలు పడకుండా అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 ధ్విగ్విజయంతో వివేకానందలో సంబరాలు



**మలికిపురం, జులై 15, (ప్రభాతవార్త):** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో 10 ఏళ్ల కళ నెరవేరింది ముచ్చటగా మూడోసారి చంద్రయన్-3 ప్రయోగం విజయవంతమై, మూడు దశల ఎల్.వి యమ్3 యమ్4 రాకెట్ చంద్రయాన్ 3 ఇన్ వన్ మిషన్‌ను విజయవంతంగా రోదసీలోకి చేర్చి కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా దేశమంతా సంబరాల్లో మునిగింది. ఇంతటి విజయానికి కారణమైన శాస్త్రవేత్తలు బంధానికి అభినందనలు తెలియజేస్తూ స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం విశ్వేశ్వరపురంలోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విజయోత్సవ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రయాన్ త్రీ ప్రయోగం విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు విజయానికి కారణమైన శాస్త్రవేత్తలు బృందానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. జయహో ఇస్రో అంటూ జయహో భారత్ అంటూ విద్యార్థులు నినాదాలు చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు చంద్రయాన్ ప్రయోగ ప్రయోగం వివరాలను వివరించి, విజయానికి కారణమైన శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

# నగలు ధరించేటప్పుడు..

నగల ఎంపిక విషయంలో జాగ్రత్త తీసుకోవాలంటున్నారు నిపుణులు. సమయం, సందర్భాలకు తగినట్లుగా ధరించాలని సూచిస్తున్నారు. లేదంటే అలర్జీలొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

సాధారణంగా పార్టీలు, శుభకార్యాలు, పర్యటనలకు ఎక్కువగా వెళ్తుంటారు. టూర్స్‌కు వీలైనంత సాధారణంగా అనిపించే మినిమల్ జ్యూవెలరీని ఎంపిక చేసుకోవాలి. పెళ్లిళ్లకు ప్రయాణంలో తేలికైనవి ఎంచుకొని, వివాహ సమయంలో గ్రాండ్‌గా ఉన్నవి కాసేపు ధరించి తీసి భద్రపరచాలి. బంగారం కాకుండా వేరే లోహాలతో చేసినవి కొనాలనుకుంటున్నారా? అయితే వాటితో అలర్జీలొచ్చే అవకాశం ఉంటుందన్నది గుర్తు పెట్టుకోవాలి.



**అందంతోపాటు..** నగలు అందాన్ని పెంచొచ్చు. అయితే వీటిని ధరించడం ద్వారా చర్మానికి హాని కలగ కూడదు. తక్కువ ధరకు వచ్చే నకిలీ నగలు చూడటానికి ఆకర్షణీయంగా ఉండొచ్చు. అయితే వీటి వల్ల చర్మంపై దురద, మంట, మచ్చలు వంటి ఇంకేవైనా ఎలర్జీలు వచ్చే ప్రమాదం ఉంది. ప్లేటెడ్ బ్రాస్, కాపర్ వంటివి కొందరికి పడకపోవచ్చు. వీటిని ధరించాక చెమ్మలతో తడిసి చర్మంపై ప్రభావం చూపిస్తాయి. కొన్ని సార్లు వీటి వల్ల వచ్చే మచ్చలు చాలాకాలం బాధిస్తాయి. అలాకాకుండా స్టెర్లింగ్ సిల్వర్ లేదా బంగారం, ముత్యాల నగలు చూడటానికి హుందాగా ఉంటాయి. అలాగే చర్మంపై ఎటువంటి ప్రభావాన్నీ చూపవు.

**జాగ్రత్తలు ...** నగలను ధరించిన తర్వాత సరైన రీతిలో భద్ర పరచకపోతే మురికిపట్టడం, నల్లబడటం జరుగుతాయి. కళాహీనంగా కనిపిస్తాయి. బయటికి వెళ్లి వచ్చిన తర్వాత బంగారం, వజ్రాలు, వెండి, ముత్యాల నగలను కాసేపు గాలికి ఆర నివ్వాలి. ఆ తర్వాత మెత్తని వస్త్రంలో విడివిడిగా చుట్టి చెక్క లేదా గాజు బాక్సులో భద్రపరిస్తే సహజ కళను కోల్పోవు. ❑

# బోనాలు మన సంస్కృతి, సంప్రదాయం



**బోనం అంటే భోజనమే. గత యేడాది తమ ఊరిని పంటపొలాలను, పిల్లాపాపలను రక్షించుకునేందుకు గ్రామస్తుందరూ సామూహికంగా గ్రామదేవతలకు భోజనాలు సమర్పించడమే బోనాల పండుగ. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో జరిపే బోనాల పండుగకు గ్రామ ప్రాంతాల్లో జరిపే బోనాల పండుగకు కొంత తేడా ఉంటుంది. ప్రాంతాలను బట్టి కూడా బోనాల పండుగ నిర్వహించే పద్ధతుల్లో చిన్న చిన్న తేడాలుంటాయి. గ్రామదేవతల ప్రీతికోసమే బోనాలు నిర్వహిస్తారు. ఈ తంతును ఊరడి అంటారు.**

కొన్ని ప్రాంతాల్లో దీన్ని పెద్ద పండుగ అని కూడా అంటారు. ఈ ఊరడే పట్టణాల్లో బోనాలుగా మారింది. సాధారణంగా ఊరి మధ్యలో బొడ్రాయి ఉంటుంది. బొడ్రాయి ఉన్న ప్రాంతం ఊరికి నాభి స్థానంలో ఉంటుంది. ఊరి చివరలో పంటపొలాలకు వెళ్లేదారిలో పోచమ్మ, ఊరి చెరువు గట్టుమీద కట్టమైసమ్మ, పచ్చికబీళ్ల వద్ద ఉప్పలమ్మ ఆలయాలు ఉంటాయి. బోనాల ఊరేగింపు బొడ్రాయి దగ్గర ప్రారంభమై, పోచమ్మ ఆలయానికి చేరుకుని కట్టమైసమ్మ ఆలయం దిశగా సాగిపోతుంది. ఇలా ఆ ఊరేగింపు డప్పుశబ్దాలు, పూనకాలతో గ్రామదేవత దగ్గరికి వెళుతుంది. అక్కడ బలి కార్యక్రమం ఉంటుంది. గ్రామదేవతలు శక్తి ఆరాధనకు ముందరి ఆదిమదేవతారూపాలు. కాలక్రమేణా గ్రామదేవతకో స్పష్టమైన రూపాన్ని, భావాన్ని నిర్మించారు. ఆ భావజాలం బలపడుతూ దాని చుట్టూ అనేక క్రతువులు, నమ్మకాలు వచ్చి చేరాయి. అలా గ్రామదేవతల వ్యవస్థ బలపడింది. సాధారణంగా ప్రతి గ్రామదేవత ఆలయం ప్రాంగణంలో వేపచెట్టు తప్పక ఉంటుంది. హైదరాబాద్‌లో గోల్కొండ మొదలుకుని చాలా చుట్టుపక్కల చాలా ప్రాంతాల్లో ఒక్కో ప్రాంతానికి ఒక్కో చెరువు ఉండేది. గ్రామదేవతలు కూడా ఉండేవారు. ఈ గ్రామదేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ, కట్టమైసమ్మలను కలిపి చేసే పండుగే బోనాల పండుగ. ఇప్పుడు చెరువులు లేవు. గ్రామాలు లేవు కానీ బోనాలున్నాయి. మారుతున్న నగర జీవితంతో పాటే బోనాల పండుగ నిర్వహణ రీతులు కూడా కొన్ని మార్పులు చెందాయి. కుమ్మరి ఇంటి నుంచి కొత్త కుండ తెచ్చి కుండకు సున్నం రాసి పసుపు రాసి కుంకుమతో బొట్టు పెడతారు. కొందరు జాజుతో కుండపై జానపద చిత్రాలను డిజైన్లుగా చిత్రీకరిస్తారు. కుండ చుట్టు వేపాకులు కడతారు. తెల్లని వస్త్రంలో నవధాన్యాలు పోసి చిన్న ముల్లెగా కట్టి ఆ గుడ్డ నాలుగు అంచులను పైకి ఒత్తిగా పేనుతారు. మట్టి మూతలో నూనె పోసి ఆ వత్తిని అందులో పెడతారు. బోనం ఎత్తే ముందు వత్తిని వెలిగిస్తారు. కుండలో అమ్మవారి కోసం చేసిన ప్రత్యేక భోజనం పెడతారు. కింది కుండలో నీరు, పై ముంతలో నైవేద్యం ఉంటుంది. ఆ నీటితో అమ్మవారికి అభిషేకం చేసి, నైవేద్యాన్ని అర్పించి కల్లుతో సాకపెడతారు. కొందరు నైవేద్యంగా తీపి వంటకాలనే పెడుతున్నారు. కల్లు, సారా సాకలు కూడా తగ్గాయి. బోనాలకు కూతుర్లను, అల్లుళ్లను ఇంటికి పిలుచుకుంటారు. ప్రతి ఇంటికి వేపాకు, మామిడి తోరణాలు కడతారు. ముంగిట్లో పసుపు నీళ్ల చల్లుతారు. కళ్లాపి చల్లి ముగ్గులు పెడతారు. ఎవరి తాహతును బట్టి వారు అమ్మవారికి కోడినో, పొట్టేలునో హారం ఇస్తారు. హారంగా ఇచ్చిన మాంసంతో కూర, బగారా అన్నం వండి అమ్మవారికి బోనంగా సమర్పిస్తారు. కల్లుతోగాని సారాయితోగాని సాక పెడతారు. కొత్తగా తల్లిదండ్రులైన దంపతులు అమ్మవారికి తొట్టెలను సమర్పిస్తారు. ఘల్లుఘల్లుమనే పెద్ద మువ్వలు, కాళ్లకు చిరుగజ్జెలు, నోటిలోపల, దవడలకు రెండు నిమ్మపండ్లు చేతిలో పెద్ద కొరడా, కంటికింద నల్లటి కాటుక, జులపాల జుట్టు, ఒళ్లంత బండారు



పూసుకుని పోతురాజులు ప్రత్యేకంగా నృత్యాలు చేయడం హైదరాబాద్ బోనాల్లో ప్రత్యేకంగా ఉంటుంది. ఒకప్పటి బైండ్ల పూజారి ప్రతిరూపమే ఈ పోతురాజు. గ్రామదేవతల సోదరుడు పోతురాజు. పోతురాజె నృత్యం దరువు ప్రత్యేకంగా ఆకర్షణీయంగా ఉంటాయి. ఆడపడుచులు, కొత్తకోడళ్లు నూతన వస్త్రాలు ధరించి నగలు అలంకరించుకుని బోనం ఎత్తుకుంటారు. బోనాలతో గుంపులు గుంపులుగా బయలుదేరతారు. బోనాలు ముందు డప్పులు, బ్యాండుమేళం ఉంటుంది. వీరితో పాటే పూనకంతో ఊగిపోతూ పోతురాజులు ఉంటారు. పోతురాజులతోపాటు నెత్తిమీద బోనం పెట్టుకుని రెండు చేతుల్లో వేపమండలు పట్టుకుని కొందరు మహిళలు లయబద్ధంగా పూనకంతో ఊగిపోతూ ఊరేగింపుతో



సాగిపోతుంటారు. పోతురాజులతో పాటు పాదం కలుపుతూ యువకులు తీన్‌మార్ దరువుకు అనువుగా నృత్యం చేస్తారు. మొత్తం మీద బోనాల ఊరేగింపు ఉత్సాహవంతమైన ఉత్సవంగా సాగిపోతుంది. ఏ బస్తీ వరాఉ ఆ బస్తీలో పూర్వం నుంచి ఉన్న ఎల్లమ్మ, పోచమ్మల గుడి దాకా వెళ్లి బోనం సమర్పించి అంతే ఉత్సాహంగా వెనక్కి తిరిగి వస్తారు. బోనాల పండుగకు మాంసాహారంతో పాటు మద్యం కూడా ఉం టుంది. వర్షాకాలం ఆరం భంలో వచ్చే అంటు వ్యాధుల నుండి కాపాడుతూ పాడిపంటలు బాగుండాలని గ్రామదేవతల ప్రీత్యర్థం గ్రామస్తులందరూ కలిసి చేసే పండుగ ఇది. జంటనగరాల్లో మొదటి బోనాల పండుగ ఆషాఢమాస ఆరంభంలో గోల్కొండలో జరుగుతుంది. ఆ తర్వాత ఎవరి వీలుని బట్టి ఆ మాసంలో వారు ఒక్కో వారం ఒక ప్రాంతంలో బోనాల పండుగను జరుపుకుంటారు. సంస్కృతి కరణ ప్రభావం క్రమంలో పోచమ్మ స్థానంలో పార్వతి, మైసమ్మ స్థానంలో మహేశ్వరి ఇతర గ్రామదేవతల స్థానాల్లో కాళిమాత వచ్చి చేరుతున్నాయి. జంటనగరాల్లో జరిపే బోనాల పండుగనే గ్రామాల్లో ఊరపండుగ లేదా పెద్ద పండుగగా నిర్వహిస్తారు. నెత్తిమీద ఫలహారం గంప పెట్టుకుని ఊరంతా ఫలహారం చల్లుతూ తిరుగుతారు. ఊరిలో ఊరి పొలాల్లో ఫలహారం చల్లుతూ తిరుగుతారు. సికింద్రాబాద్ మార్కెట్‌లో ఉన్న మహంకాళి ఆలయంలో పూర్వం అమ్మవారి దారు శిల్పం ఉండేది. సుమారు 1815కి క్రితం ఉజ్జయిని నుంచి ఒక సైనికోద్యోగి తెచ్చిన కాళికా దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి నిర్మించిన గుడి ఇది. నర్సయ్య అనే సైనికుడు 1813లో మధ్యప్రదేశ్ లోని ఉజ్జయినికి బదిలీపై వెళతాడు. అప్పుడు అక్కడ కలరా వ్యాపించి ఉంటుంది. ఆ కలరా బారిన పడకుండా తనను సికింద్రాబాద్‌కు క్షేమంగా చేరిస్తే అక్కడ అమ్మవారి గుడి కడతానని ఉజ్జయినిలోని కాళికాలయంలో మొక్కు కుంటాడు. ఆ మొక్కు ఫలితమే నేటి డి. కాలక్రమంలో బాగా అభివృద్ధి చెందిన మహంకాళి గుడిలో ఇప్పుడు బోనాల ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. మహంకాళి బోనాలకు కనీసం నాలుగైదు రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారు. సికింద్రాబాద్ బోనాలను ఇక్కడ స్థిరపడిన అన్ని కులాలవారు, అన్ని ప్రాంతాల వారు జరుపుకుంటారు. ఇప్పుడు జరుగుతున్న ఉత్సవాలు గ్రామదేవతల ఆరాధన పద్ధతులతో పాటు ఉత్తరాది శాక్తేయ ఆచారాలు, శిష్టదేవత ఆరాధన రీతులలో కలగలసి ఉంటుంది.

**- బూర మీనాక్షి**

# కలుపు తొలగింపు ఇలా..

చినుకులు పడుతున్నాయి. గార్డెనింగ్‌ని ఇష్టపడేవారు రకరకాల విత్తనాలు, మొక్కలతో సిద్ధమైపోతారు. సమస్యల్లా కలుపు మొక్కలతోనే ! వీటినీ ఇప్పుడే తీసేస్తే మేలు కదూ! రసాయనాలొద్దంటే సహజంగానూ ప్రయత్నించొచ్చు ఇలా..



- చినుకులు పడగానే పాదులు చేసుంటారుగా ! ఆ మట్టితో కలుపు మొక్కలను కప్పేయండి. ఎదగడానికి వాటికి సూర్యరశ్మి కావాలి. అది దొరక్కపోతే చనిపోతాయి. అయితే కాస్త మందంగా మట్టితో కప్పగలగాలి మరి లేదూ మందమైన పేపర్లతో కపినా మంచిదే.
- జిడ్డు, నూనె మరకలకు వెనిగర్‌పై ఎక్కువగా ఆధారపడుతుంటాం. పిచ్చి మొక్కల విషయంలోనూ దీని సాయం తీసుకోవచ్చని తెలుసా? దీనలిటని ఎసిటిక్ యాసిడ్ కలుపు మొక్కల్లోని తేమను తీసేసి, చనిపోయేలా చేయగలవు. బాగా ఎండగా ఉన్నప్పుడు ఈ మొక్కలపై వెనిగర్‌తో పిచికారీ చేయండి. కొన్ని రోజుల్లోనే చనిపోతాయి.
- సమాన పరిమాణాల్లో లిక్విడ్ డిష్‌వాష్, వెనిగర్, ఉప్పు తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కలుపు మొక్కలపై పిచికారీ చేసి కూడా వాటి బాధ వదిలించుకోవచ్చు.
- ఉప్పు తీసుకొని కలుపు మొక్కలపై కాస్త మందంగా చల్లి చూడండి. సమస్య దెబ్బకు దూరం. అసలే వర్షాకాలం. కరిగి వేరే మొక్కకీ ఉప్పు నీరు చేరొచ్చు. ఇది వాటిపైనా దుష్ప్రభావం చూపగలదు. కాబట్టి.. నీరు పారినా వేరే మొక్కలపై ప్రభావం పడదన్నప్పుడే దీన్ని పాటించడం మేలు. ❑

# వారి క్షేమం కోసం ప్రార్థిద్దాం

'రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య ఏడాదిన్నర నుంచి యుద్ధం జరుగుతూనే ఉంది. ఉక్రెయిన్‌లో డ్యామ్‌లు, ప్రభుత్వ భవనాలు, చర్చిలు, గృహాలు ధ్వంసం అవుతున్నాయి. కోట్లాది రూపాయల ఆస్తులు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. అన్నింటికంటే మించి రెండు దేశాలకు చెందిన లక్షలాదిమంది ప్రజలు, సైన్యం మరణిస్తున్నారు. మణిపూర్‌లో గత మూడునెలల నుంచి మైతీస్, కుక్కీలకు మధ్య చిచ్చు రగులు తూనే ఉంది. రెండు జాతుల మధ్య చెలరేగిన విద్వేషాల ఫలితంగా వేలాది ఇళ్లు కాలిపోయాయి, వందలాదిమంది మరణించారు. ప్రజలు తాత్కాలిక పునరావాస కేంద్రాల్లో తల దాచుకుంటున్నారు. సరైన ఆహారం లేక, తాగేందుకు నీరు దొరకక మహిళలు, చంటిబిడ్డల రోదన అరణ్యరోదనగా మారింది. ఉత్తరాఖండ్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లలో తుఫాన్ల బీభత్సం అంతాఇంతా కాదు. ఎక్కడ చూసినా, అతివృష్టి, అనావృష్టి తాండవిస్తోంది. మనచుట్టూ విషాదకరమైన సంఘటనలే జరుగుతున్నాయి. అయినా దేవుడిపై మనకు భయం లేదు. భీతి అంతకన్నా లేదు. దేవుడిని విశ్వసించినవారు సైతం తమ విశ్వాసాన్ని బలపరుచుకునే విషయంలో విఫలమవు తున్నారు. 'మేమందరము అపవిత్రులవంటి వారమైతిమి మా నీతిక్రియలన్నియు మురికిగుడ్డవలెనాయెను. నీ నామమునుబట్టి మొఱ్ఱపెట్టువాడొకడును లేకపోయెను నిన్ను ఆధారము చేసికొనుటకై తన్నుతాను ప్రోత్సాహపరచుకొనువాడొకడును లేదు. నీవు మాకు ముఖము చాటు చేసికొంటివి (యెషయా 64:6,7). మన నీతిక్రియలు అన్నీ మురికిగుడ్డల వంటివే. అతిశయించేగుణం, గర్వం, కోపం, స్వార్థం ఇవన్నీ మనల్ని వెంటాడే దేవుడి వ్యతిరేక క్రియలే. మనల్ని మనం ఎంతగా తగ్గించుకుంటే దేవుడు మనల్ని అంతగా హెచ్చిస్తాడు. ఈ సత్యాన్ని గ్రహించలేకుండా అతిశయించే మనసే మనల్ని సమస్యల వలయంలో చిక్కుకునేలా చేస్తున్నాయి. ప్రభువు నామం బట్టి ప్రార్థించే విషయంలో బలహీనమైపోతున్నాం. మన ఆధ్యాత్మిక జీవితం కూడా తీవ్రమైన వాంఛతో కాకుండా ఏదో సాదాసీదాగా సాగదీస్తున్నాం. అందుకే మనచుట్టూ యుద్ధవాతావరణం, ద్వేషాలతో ఒకరినొకరు హానికలిగించుకుంటున్నాం. ఇప్పటికైనా మించిపోయింది లేదు.



మణిపూర్ గురించి, రష్యా, ఉక్రెయిల గురించి కోట్లాదిమంది ప్రజలు ప్రార్థిస్తూనే ఉన్నారు. ఈరోజు ఉక్రెయిన్, మణిపూర్ ప్రజలు అల్లాడి పోతున్నారు. ఈ పరిస్థితులు మనకూ రావచ్చు. వారి అవిధేయతను బట్టి వారికి ఈ ఉపద్రవం వచ్చిందని నా భావన కాదు. మనమంతా దారితప్పిపోయిన వారమే. మనలో మంచి అనేది ఏదియు లేదు. ప్రార్థనలో, పరిశుద్ధతలో, విశ్వాసంలో బలహీనమైపోయిన వారమే. కాబట్టి దేవుడి కరుణాసాయం కోసం మరింత కన్నీటితో, భారంతో ప్రార్థించాల్సిన అవసరం ఉంది. ప్రార్థన ఒక్కటే మన సమస్యలకు పరిష్కారం. ప్రార్థన ఒక్కటే మనల్ని ధైర్యంగా ఉంచుతుంది. ప్రార్థనే మనల్ని బ్రతికిస్తుంది. అదే మన ఊపిరిగా ఉండాలి.

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

# వానల్లో వేడివేడిగా..

కాస్త వర్షం పడితే చాలు.. వేడివేడి పకోడీనో సమోసానో తినాలనిపిస్తుంటుంది ఎవరికైనా. అయితే ఎప్పుడూ ఒకేరకమైన స్నాక్స్ కాకుండా వెరైటీఆ ట్రై చేస్తేనో...

## కార్న్ ఫ్రిట్టర్స్..

**కావలసినవి :** మొక్కజొన్న గింజలు : 2 కప్పులు, ఉల్లిపాయ్ ఒకటి, వెల్లుల్లి రెబ్బలు: రెండు, పచ్చిమిర్చి: రెండు, బేకింగ్ పౌడర్ టీస్పూను, బేకింగ్ సోడా, అరటీస్పూను, సెనగపిండి: టేబుల్‌స్పూను, మైదా, టేబుల్ స్పూను, జీలకర్ర పొడి, అరటీస్పూను, కొత్తిమీర తురువు: టేబుల్‌స్పూను, పాలు: 2 టేబుల్ స్పూన్లు, కారం: టీస్పూను, నూనె వేయించడానికి సరిపడా.



**తయారు చేసే విధానం....**
- పాన్‌లో ఉల్లిముక్కలు, వెల్లుల్లిరెబ్బలు, మొక్కజొన్న గింజలు, పచ్చిమిర్చి వేసి రెండు నిమిషాలు వేయించాలి.
- చల్లారాక వీటిని మిక్సీలో వేసి రుబ్బాలి. తరవాత అందులో సెనగపిండి, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, జీలకర్ర పొడి, కొత్తిమీర తురుము, ఉప్పు, కారం అన్నీ వేసి కలపాలి. ఇప్పుడు మిశ్రమాన్ని చిన్న ఉండల్లా చేసి కాగిన నూనెలో వేయించి తీయాలి.

## ఆలూ దాల్ టిక్కి

**కావలసినవి :** బంగాళాదుంపలు, అరకిలో, బ్రెడ్ స్లైసెస్ :మూడు, ఉప్పు, తగినంత, కారం:2 టీస్పూన్లు, జీలకర్ర పొడి, టీస్పూను, ధనియాలపొడి అరటీస్పూను, సెనగపప్పు: కప్పు, పచ్చిమిర్చి, నాలుగు, నిమ్మరసం: కొద్దిగా, కొత్తిమీర తురుము:2 టేబుల్‌స్పూన్లు, నూనె: వేయించ డానికి సరిపడా.



**తయారు చేసే విధానం : 1.** బంగాళాదుంపలు ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. సెనగపప్పుని మెత్తగా కాకుండా కచ్చాపచ్చాగా ఉడికించి ఉంచాలి.
- బ్రెడ్ స్లైసెస్‌ని చిదమాలి.
- చిదిమిన బంగాళాదుపంలో ఉడికించిన సెనగపప్పు, కొత్తిమీర తురుము, నిమ్మరసం, సన్నగా తరిగిన పచ్చిమిర్చి వేసి కలపాలి. తరవాత జీలకర్ర పొడి, ధనియాల పొడి, కారం, ఉప్పు, రెండు చుక్కల నూనె వేసి కలపాలి.

ఇప్పుడు మిశ్రమాన్ని గుండ్రని బిళ్లల్లా చేసికాగిన నూనెలో బంగారు రంగులోకి మారేవరకూ వేయించి తీయాలి.

## మిక్స్‌డ్ వెజిటబుల్ పకోడా...



**కావలిసినవి :** సెనగపిండి, పావుకిలో, బంగాళాదుంప: ఒకటి, క్యాబేజి తురుము: కప్పు, కొత్తిమీర తురుము:కప్పు, కాలీఫ్లవర్ ముక్కలు: కప్పు, పచ్చిమర్చి:రెండు, అల్లంవెల్లుల్లి ముద్ద: టీస్పూను, ఉప్పు: రుఇకి సరిపడా, కారం: 2 టీస్పూన్లు, బేకింగ్ పౌడర్, టీస్పూను, చాట్‌మసాలా: కొద్దిగా, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారు చేసే విధానం : 1.** ఓ గిన్నెలో సన్నగా తరిగిన క్యాబేజీ తురుము: కొత్తిమీర తురుము, కాలీఫ్లవర్ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, ఉడికించి మెదిపిన బంగాళాదుంపలు అన్నీ వేసికలపాలి. తరవాత అల్లంవెల్లుల్లి, ఉప్పు, కారం, బేకింగ్ పౌడర్, సెనగపిండి వేసి కలపాలి. తరవాత తగినన్ని నీళ్ల పోసి పకోడీల పిండిలా కలిపి కాగిన నూనెలో వేయించి తీశాక చాట్ మసాలా చల్లి వేడివేడిగా అందించాలి.

## బ్రెడ్ కట్‌లెట్స్..

**కావలసినవి :** బ్రెడ్ స్లైసెస్ : రెండు, అల్లం తురుము: టీస్పూను, వెల్లుల్లి తురుము : 2 టీస్పూన్లు, పచ్చిమిర్చి తురుము: ఒకటిన్నర టీ స్పూన్లు, బంగాళా దుంపలు: రెండు, ఉల్లిముక్కలు: 4 టేబుల్‌స్పూన్లు, క్యారెట్ తురుము: పావుకప్పు, కొత్తిమీర తురుము: టేబుల్‌స్పూను, ఉప్పు: తగినంత, బ్రెడ్ పొడి: అరకప్పు, నూనె: తగినంత



**తయారు చేసే విధానం ...**
- బంగాళాదుంపలు ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి.
- బ్రెడ్ స్లైసెస్‌ని నీళ్లలో ముంచి తీయాలి. నీళ్ల పిండేసి అందులో ఉడికించి మెదిపిన బంగాళాదుంపలు, ఉల్లిముక్కలు, క్యారెట్ తురుము, కొత్తిమీర తురుము, ఉప్పు వేసి బాగా కలపాలి. తరవాత మిశ్రమాన్ని చిన్న ఉండల్లా చేసి గుండ్రని పట్టీల్లా చేయాలి. వీటిని బ్రెడ్ పొడిలో దొర్లించి పెనంమీద కొంచెం కొంచెంగా నూనె వేస్తూ రెండువైపులా వేయించి తీయాలి. ❑

## చెలి చిట్కా

ప్లాస్టిక్ వస్తువులకు అంటిన నూనె మరకలు వదలాటంటే వంటసోడాలో నీళ్ల కలిపి ఆ మిశ్రమంతో రుద్ది కడిగితే సరి. ❑

# విరామంతో కొత్త శక్తి..


**పరిపూర్ణ ఆరోగ్యం సాధించాలనుకునే వాళ్లకి విరామం ముఖ్యం అంటున్నారు నిపుణులు. దీంతో శారీరకంగానే కాదు మానసికంగా నూతనోత్తేజం వస్తుందంటున్నారు. అందుకేం చేయాలంటే..**

- పొద్దున్న లేస్తే.. ఇల్లు, పిల్లలు, ఆఫీసు.. ఇన్ని పనుల మధ్య విరామం దొరకడం కష్టమే. అయితే ఈ పనుల్ని మరింత ప్రభావవం తంగా, సృజనాత్మకంగా, సంతోషంగా చేయాలంటే విరామం అవసరం. విశ్రాంతి అంటే నిద్ర సమయమే అనుకుంటారు చాలామంది. అది మాత్రమే కాదు పని, ఆలోచనలు, వ్యాయామం, భావోద్వేగాలు.. వీటన్నింటినుంచీ విరామం ఉండాలి.
- దీని కోసం ప్రకృతిని ఆశ్రయించండి. ఒక పార్కులోనో లేదంటే సరస్సు, సముద్ర తీరాన నడిచి చూడండి.
- మీకు సరదానిచ్చే, మీరెంతో ఇష్టపడే హాబీకి కొంత సమయం కేటాయించండి. ఇందులో ఒక రకమైన ఆనందం ఉంటుంది.



అది మీ సృజనాత్మకతను పెంచుతుంది. లేదంటే మ్యూజియాలకు వెళ్లి వేరొకరి సృజనాత్మకను పరిశీలించండి. అది స్ఫూర్తినీ కలిగిస్తుంది.
- ఏవైనా రెండు పనులు మధ్య ఒద్దీ సేపు విరామం ఉండేలా చూసుకోండి.
- వీలున్నప్పుడల్లా మీ ఫోన్,దూరంగా ఉండండి.
- ఇష్టంలేని పార్టీలకు వెళ్లకండి. ఆ సమయం మీకు ఇష్టమైన పనులకి కేటాయించుకుని రీచార్జ్ అవ్వండి.
- ఆర్థిక ప్రయోజనంకంటే మానసికంగా సంతృప్తినిచ్చేలా ఏదైనా సామాజిక కార్యక్రమంలో వాలంటీరుగా పనిచేయండి. ❑

## మట్టి ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు



**రావులపాలెం, జూలై 14 (ప్రభాతవార్త) :** రావులపాలెం మండలం పొడగట్లపల్లి, లక్ష్మీ పోలవరం గ్రామాల పరిధిలోని గోదావరి లంక భూముల నుండి మట్టి తవ్వి తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. శుక్రవారం రాత్రి పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో లంక మట్టిని తరలిస్తుండగా పొడగట్లపల్లి గ్రామంలో చెరువు సెంటర్ వద్ద గ్రామస్తులు అడ్డుకున్నారు. అక్రమ తవ్వకాలను నిలిపి వేయాలని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన బత్తుల



**కోరుకొండ, జులై 15, (ప్రభాతవార్త):** కోరుకొండ మండలం దోసకాయలపల్లి, మధురపూడి, గ్రామాలలో ఇటీవలె పలు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించారు. దోసకాయలపల్లి గ్రామానికి చెందిన బత్తిన వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, కలకల సత్యవతి, కుటుంబ సభ్యులను, ఎల్లేటి కాటయ్యస్వామి అలాగే మధురపూడి గ్రామానికి చెందిన ఆకుల వీరబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో గల్లా శ్రీను, పరిమి సూరిబాబు, నల్లమిల్లి సత్తిబాబు, గల్లా దర్గా, కోరుకొండ సాయి, అన్యం మణికంఠ, కొల్లు రమేష్, సన్నప రాజా, చింతల సత్తిబాబు, గండేపల్లి ప్రసాద్ గండేపల్లి సత్తిబాబు పాలిశెట్టి సతీష్, పాలిశెట్టి సత్యనారాయణ జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## రైతు బజార్లలో సూపర్ ఫైన్ రకం బియ్యం అమ్మకాలు




**రావులపాలెం, జులై 15, (ప్రభాతవార్త) :** రావులపాలెం రైతు బజార్లో సూపర్ ఫైన్ రకం బియ్యం అమ్మకాలను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ జి.సుబ్బారావు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో బియ్యం ధరలు పెరుగుతున్నందున బియ్యం ధరలకు కళ్లెం వేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 13వ తేదీన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు, మిల్లర్స్ అసోసియేషన్, డాల్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి రైతు బజార్లు, పాఠశాలల వద్ద సూపర్ ఫైన్ రకం బియ్యం కేజీ రూ.46 కే విక్రయించాలని ఆదేశించారన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రావులపాలెం రైతు బజారులో బియ్యం కౌంటర్ ఏర్పాటు చేసి అమ్మకాలు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైసు మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తి రామయ్య, తహశీల్దార్ బండి మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ వియోగంలో ఉన్న వైసిపి నాయకున్ని ఎమ్మెల్యే కన్నబాబు పరామర్శ



**కాకినాడ కలక్టరేట్, జూలై 15 (ప్రభాత వార్త):** కాకినాడ రూరల్ మండలం చీడిగ గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు గుడాల నానిబాబు మాతృమూర్తి వేదవతి మరణించడంతో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ మాజీమంత్రి కురసాల కన్నబాబు పరామర్శించారు ముందుగా ఆమె చిత్ర పటానికి పూల మాలను సమర్పించి సంతాప సభలో పాల్గొన్నారు తరువాత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి సానుభూతిని తెలియచేశారు. వారితో పాటు వైయస్ఆర్ సిపి చీడిగ ఇన్చార్జ్ కొప్పిశెట్టి గణేశ్ దెయ్యాల అప్పారావు పితాని వెంకటేశ్వరరావు పార్టీ కార్యకర్తలు బంధువులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి సాధనకు జనాభా పెరుగుదల అవరోధం : డీఆర్ఓ సత్తిబాబు



**అమలాపురం కలెక్టరేట్, జులై 15, (ప్రభాతవార్త):** జనాభా పెరుగుదల వల్ల సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనకు అవరోధంగా మారుతుందని జిల్లా రెవిన్యూ అధికారి సి హెచ్ సత్తిబాబు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ లో శనివారం ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాన్ని డిఆర్వో అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ సత్తిబాబు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా ప్రపంచ ఆహార ఉత్పత్తి వ్యవస్థపై ఒత్తిడి తెచ్చి, ఆహార కొరత, పోషకాహార లోపం, ఆకలి సమస్యలను కలిగిస్తుందన్నారు. అధిక జనాభా వల్ల సరైన మౌలిక సదుపాయాలు, ప్రాథమిక సౌకర్యాలు అందక పోవడంతో ప్రజారోగ్యం, శ్రేయస్సుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందన్నారు. పెరుగుతున్న జనాభ నియంత్రణ కొరకు స్త్రీలు ట్యుబెక్టమి, పురుషులు వేసక్టమి శస్త్ర చికిత్సలు చేయించుకుని కుటుంబ నియంత్రణ దిశగా తమ వంతు భాగస్వామ్యం వహించాలని సత్తిబాబు తెలియజేశారు. జిల్లాలో ఈ పి పి ఐ యు సి డి విధానాలను రామచంద్రపురం ప్రాంతీయ ఆసుపత్రికి చెందిన డాక్టర్ బి వీరభద్రుడు 202 మంది చేత అవలంబింప చేయించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారని ఆయనకు ప్రోత్సాహంగా ఎన్ హెచ్ ఎం నిధుల ద్వారా 7000 రూపాయలు బహుమతిగా అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి వైద్యురాలు జె బి మౌనిక పి పి ఐ యు సి డి విధానాన్ని 109 మంది చేత అవలంబింపజేసి రెండో స్థానంలో నిలిచారని వీరికి ప్రోత్సాహంగా 5000 రూపాయలు అందించడం జరిగిందన్నారు. వేసక్టమి శస్త్ర చికిత్సలు నిర్వహణలో లక్కవరం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ఎం దుర్గాప్రసాద్ ఏడు నిర్వహించి మొదటి స్థానంలో నిలిచారని వీరికి నాలుగు వేలు ప్రోత్సాహకం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా వేసక్టమి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్న సఖినేటిపల్లి మండలం రామేశ్వరం చెందిన మోకా ప్రవీణ్ ఎంపికయ్యారని వీరికి కూడా 5000 నగదు బహుమతిని ప్రోత్సహంగా అందించామన్నారు. జిల్లాలో బెస్ట్ ఏఎన్ఎం ఇద్దరూ బెస్ట్ ఆశా వర్కర్లు ఇద్దరిని ఎంపిక చేసి ఒక్కొక్కరికి 2500 చొప్పున ప్రోత్సాహంగా అందించామన్నారు ఇద్దరు ఆర్ ఎం ఎన్ సి హెచ్ ఎంపిక చేసి ఒక్కొక్కరికి 3000 చొప్పున ప్రోత్సాహంగా అందించామని డి ఆర్ ఓ సత్తిబాబు తెలియజేశారు. అనంతరం పి పి ఐ యు సి డి కుటుంబ నియంత్రణ పద్ధతులు చేయించుకున్న వారిని డిఆర్ఓ లక్కీ డ్రా తీయగా స్థానిక మండల పరిధిలో జనుపల్లి కి చెందిన సి అలేఖ్య, రామచంద్రపురం మండలం ముచ్చుమిల్లికి చెందిన లంక లక్ష్మి ఎంపిక అయ్యారు. వీరి ఇరువురికి ఒక్కొక్కరికి 5000 చొప్పున ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు పుష్కలంగా సాగునీరు : ఎమ్మెల్యే జక్కంపూడి

**సీతానగరం, జులై 15, (ప్రభాతవార్త):** ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా ప్రతి ఎకరాకు పుష్కలంగా సాగునీరు అందిస్తున్నామని రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలో తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం నుంచి లక్ష 40 వేల ఎకరాలకు, తోర్రిగడ్డ ఎత్తిపోతల పథకం నుంచి 13వేల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగు నీటి పథకాలు పెద్ద ఎత్తున ఏర్పాటుచేసి రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాలు సాగులోకి తీసుకొచ్చిన రాజశేఖరరెడ్డి వారసుడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు రైతులకు ఎంతో మేలు చేస్తూన్నాయని అన్నారు. గత ప్రభుత్వాలు ఇచినట్టుగా కాకుండా ముందస్తుగానే నీరు ఇవ్వాలని తద్వారా దిగుబడులు ముందుగా రావడానికి మూడు పంటలు పండించుకోవడానికి వీలుగా సాగు నీటి పథకాల నుంచీ నీటిని విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంతో పాటు మెట్ట ప్రాంత రైతాంగం కూడా సాగునీటి వనరుల ద్వారా లబ్ది పొందేందుకు పుష్కర పథకం నుంచీ నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. తొర్రిగడ్డ పరిధిలో 13 వేల ఎకరాల్లో రైతాంగం కోసం ప్రతీసారి గతం కంటే ముందుగా నీటి విడుదల చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తోర్రిగడ్డ ఆయకట్టుకు మరింత వేగంగా నీరు అందించేందుకు కాలువల ఆధునీకరణ పనుల్లో భాగంగా జైకా నిధుల ద్వారా చేపడుతున్న పనులను మరింత వేగవంతం చేశామన్నారు. గత ప్రభుత్వాల కంటే కూడా ఎక్కువ



ఆయకట్టుకు నీరందించేందుకు రైతులను అన్నివిధాల ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, వీటితోపాటు చాగలన్నాడు, వెంకటనగరం పథకాల నుంచీ నీటిని విడుదల చేశామని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. ఇరిగేషన్ ఈఈ రంగారావు మాట్లాడుతూ రెండు పంపుల ద్వారా 350 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని 2022- 23 ఆర్థిక సంవత్సరంలో 2.9 కోట్ల రూపాయలతో పుష్కర ఎత్తిపోతల పథకం నిర్వహణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. తొర్రిగడ్డ డీఈ ఆనందబాబు మాట్లాడుతూ ఒక పంపుతో 25 క్యూసెక్కుల నీటిని ఆయకట్టుకు అందిస్తున్నామని జైకా నిధులలో ఇప్పటివరకు సుమారుగా 9కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోస్న, వైస్ ఎంపీపీ సత్యం మదన్ బాబు, పెదపాటి రమేష్ బాబు, గంటా శ్రీనివాసరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అడబాల చిన్నబాబు, ఎంపీడీవో రమేష్, ఏఈ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు

**- కట్టిన ఫీజులు ఏటువంటి రసీదు ఇవ్వని యాజమాన్యం - అనుమతులు లేకుండా రెండో అంతస్తు నిర్మాణాలు - మండల పరిషత్ సమావేశంలో ప్రశ్నించిన ప్రజాప్రతినిధులు - అంతా సక్రమమే అని సర్దిచెబుతున్న విద్యాశాఖ అధికారులు - ప్రభుత్వ ఆదాయానికి గండి**



**శంఖవరం, జులై 15, (ప్రభాతవార్త):** ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు చదువు సాకుతో విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు ఏటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి అందుకు విద్యాశాఖ అధికారులు కూడా పరోక్షంగా విద్యాసంస్థలకు సహకరిస్తున్నారని ఆరోపణ కూడా ఉన్నాయి. ఇందుకు నిదర్శనం శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో ఉన్న ఒక ప్రైవేట్ విద్యా సంస్థ బాగోతం వెలుగు చూసింది, మండల ప్రజా పరిషత్ సమావేశంలో సైతం ప్రజా ప్రతినిధులు ప్రశ్నించే స్థాయిలో ఆ విద్యాసంస్థ ఆగడాలు ఉన్నాయి స్కూల్లో చేరిన విద్యార్థులు కట్టిన ఫీజులకు విద్యాసంస్థ యాజమాన్యం ఎటువంటి రసీదులు ఇవ్వడం లేదని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి అలాగే ఒక క్లాస్ నుండి మరో క్లాస్కి ప్రమోట్ చేయాలంటే అదనంగా నగదు కట్టించుకుంటున్నారని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక మొత్తంలో ఫీజులు కట్టించుకున్నప్పటికీ పాఠశాలలో అందుకు తగిన సౌకర్యాలు కూడా కల్పించడంలో యాజమాన్యం విఫలం అవుతుంది వారిని ప్రశ్నించే వారు లేకపోవడంతో వారు ఆగడాలు ఎక్కువవుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు అయినప్పటికీ విద్యాశాఖ అధికారులకు ఏమాత్రం పట్టదు కనీస తనిఖీలు కూడా నిర్వహించిన దాఖలాలు లేవు దీనికి తోడు పాఠశాల భవన నిర్మాణం పనుల్లో భాగంగా ఒక అంతస్తుకు అనుమతి తీసుకుని రెండు అంతస్తు నిర్మాణం కూడా చేపట్టారు దీనికి సంబంధించి ఎవరు ప్రశ్నించిన అనుమతులు ఉన్నాయని కట్టుకథలు చెపుతూ వచ్చారు. అయితే ఈ మధ్య జరిగిన మండల పరిషత్ సమావేశంలో కొంతమంది ఎంపీటీసీలు అనుమతులు లేకుండా రెండు అంతస్తు నిర్మాణాలు చేపడుతున్నారని పాఠశాలలో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని అధికారులు దృష్టికి తీసుకువచ్చారు అయితే పాఠశాల యాజమాన్యం మాత్రం ప్రజాప్రతినిధులను సైతం మోసం చేసి పర్మిషన్లు ఉన్నాయంటూ చెప్పుకొచ్చారు ఈ విషయంపై పాఠశాల యాజమాన్యాన్ని సమర్ధిస్తూ విద్యాశాఖ అధికారులు కూడా అనుమతులు ఉన్నాయంటూ చెప్పడం గమనార్హం ఈ విషయంపై కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అధికారులు పంచాయతీ అధికారులను ఆరా తీయగా ఎటువంటి అనుమతులు లేవని తెలిసింది దీంతో శనివారం కత్తిపూడి పంచాయతీ సెక్రెటరీ చక్రవర్తి నిర్మాణ పనులు నిలిపివేయాలంటూ పాఠశాల యజమాన్యంకు నోటీసు అందజేశారు అలాగే విద్యా వ్యవస్థలో జరుగుతున్న అధిక ఫీజు వసూళ్లు బుక్స్ యూనిఫామ్ పేరుతో అధిక మొత్తంలో వసూళ్లు చేస్తున్న అక్రమాలపై కూడా విద్యాశాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా కోరుకుంటున్నారు. గ్రామాల్లో జరుగుతున్న నిర్మాణ పనులను పర్యవేక్షించి ప్రభుత్వ ఆదాయానికి గండి లేకుండా క్షేత్రస్థాయి అధికారులు పర్యవేక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత యూనిఫాం పంపిణీ



**అయినవిల్లి, జులై 15, (ప్రభాతవార్త):** మండలంలోని ముక్తేశ్వరంలో నరహరిశెట్టి వేంకట్రావు ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులకు శనివారం ఉచిత యూనిఫాంను అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ దేవరపు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసించడం వలన అతి తక్కువ ఫీజులతో పరిపూర్ణమైన విద్యను నేర్చుకొనుటకు అవకాశం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో మెలిగి ఉన్నత ఫలితాలను సాధించాలని ఆయన కోరారు. ఈ కళాశాలలో గత 6 సంవత్సరాలుగా ప్రిన్సిపాల్గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు, సివిక్స్ లెక్చరర్ బి.సామ్ అబెల్, తెలుగు లెక్చర్ కే స్వర్ణ కుమారి సమకూర్చిన సొంత నిధులతో విద్యార్థులకు యూనిఫాం అందిస్తునందుకు వీరిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, బి రఘు, పి వెంకట్రావు, జి వి వి రమణ మూర్తి, కే సంతోష్ కుమార్, ఎం పద్మజ, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అశోక్ పుట్టినరోజు వేడుకలు



**ముమ్మిడివరం, జులై 15, (ప్రభాతవార్త):** టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి చెల్లి అశోక్ పుట్టినరోజు వేడుకలను శనివారం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో కేకును కట్ చేసి వేడుకలు చేసుకున్నారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అద్దాని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటు ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ గోలకోటి దొరబాబు పొద్దుకు నారాయణరావు దొమ్మేటి రమణ కుమార్లు పాల్గొని అశోక్ పార్టీ అందించిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గోపి మిమ్మితి చిరంజీవి చిక్కాల అంజి అడపాల సతీష్ కుమార్ పిల్లి నాగరాజు యాళ్ళ ఉదయ్ నడింపల్లి శ్రీనివాసరాజు వాసంశెట్టి అమ్మాజీ బొక్క రుక్మిణి కొండేటి వెంకటలక్ష్మిలతోపాటు పలువురు పాల్గొన్నారు.


## వచ్చే ఎన్నికల్లో వాలంటీర్ల కుటుంబాలు బుద్ధి చెప్పాలి



**రౌతులపూడి, జులై 15, (ప్రభాతవార్త):** వచ్చే ఎన్నికల్లో వాలంటీర్ల కుటుంబాలు వాలంటీర్లను కించపరిచిన పార్టీలకు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని గుమ్మరేగులలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలలో పార్టీలకతీతంగా 90% సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సంక్షేమ పథకాలను అందించడంలో వాలంటీర్లు ముఖ్య భూమిక వహిస్తున్నారన్నారు. అటువంటి వారిని తప్పుడు మాటలతో కించపరచడం ఎంతవరకు సబబు అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. జగనన్న సురక్ష ద్వారా అందిస్తున్న 11 రకాల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వాన్ని గుర్తించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపర్తి రామకృష్ణ, ఉప్పంపాలెం సర్పంచ్ ఎనుముల కోటి బాబు, జడ్పిటిసి గొల్లుచిన దివాణం, ఏఎంసీ చైర్మన్ రమణమ్మ, డిప్యూటీ తాసిల్దార్ పి వి సత్యనారాయణ, ఇన్చార్జి ఈ ఓ పి ఆర్ డి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం చేయడమే సీఎం జగనన్న లక్ష్యం

## - సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఆర్థిక సహాయ మంజూరు పత్రాలు పంపిణీ సభలో ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం బ్యూరో, జులై 15, (ప్రభాతవార్త):** పేదల సొంతింటి కల సాకారం చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. శనివారం నగరంలోని శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో 'నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ళు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకం' కింద సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఆర్థిక సహాయ మంజూరు పత్రాలను ఎంపీ భరత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. 223మంది లబ్ధిదారులకు ఈ పత్రాలను ఎంపీ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కో లబ్ధిదారునికి రూ. 1.8 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తాయని తెలిపారు. అలాగే గృహనిర్మాణానికి అవసరమైన ఇసుక, ఐరన్, సిమెంట్ తదితర మెటీరియల్ ను సబ్సిడీ పై అందజేసి సహకరించనున్నట్టు తెలిపారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలలో అర్హులైన పేదలు 32 లక్షల మందికి సొంత గూడు కల్పించాలని ఎంతో పట్టుదలతో ఉన్నారని, ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు పెట్టినా అనుకున్నది సాధించే వరకూ నిద్రపోని సీఎం జగన్ విజయం సాధించారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇల్లు కవాలన్నా, పెన్షన్ కావాలన్నా జన్మభూమి కమిటీలనో, టీడీపీ నేతలనో, వారి అనుచరులనో..లేక సానుభూతిపరులకు అదీ లంచం ఇస్తేనే పని అయ్యేదని, ఇప్పుడా దుస్థితి లేదన్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా లంచం ఇవ్వకుండా పేదలకు పారదర్శకంగా లబ్ధిని అందజేస్తున్న ప్రభుత్వం జగనన్న పాలనలోనే సాధ్యమైందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎటువంటి ఇబ్బందీ లేకుండా సమర్థవంతంగా అర్హులైన పేదలందరికీ అందుతున్నాయంటే దానికి కారణం వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ కారణమని అన్నారు. ఈ వ్యవస్థలు నీతి నిజాయితీగా పనిచేయడం, ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుండటంతో ప్రతిపక్షాలు చూసి ఓర్వలేక వాలంటీర్ల వ్యవస్థపై బురద జల్లేపని ప్రారంభించాయని ఎంపీ భరత్ ధ్వజమెత్తారు. సీఎం జగన్ ప్రభుత్వానికి పేరొస్తోందనే ఈర్ష్యతో వాలంటీర్ వ్యవస్థపై ఈ విధమైన దాడులకు ప్రతిపక్షాలు దిగుతున్నాయని అన్నారు. ఇది చాలా విచారకరమని, ప్రజలంతా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 32 లక్షల మంది పేదలకు సొంతిల్లు కట్టించాలన్నది సీఎం జగన్ లక్ష్యమని, ఇది దేశ చరిత్రలోనే రికార్డు అన్నారు. ప్రస్తుతం మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ళను నిర్మించుకోవాలని, దశల వారీగా వారికి ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుందని ఎంపీ భరత్ తెలిపారు. ఆయా వార్డు ఇన్చార్జులు దగ్గరుండి లబ్ధిదారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ పీ సత్యవేణి, జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి జీ పరశురామ్, హౌసింగ్ డీఈఈ కే సూరిబాబు, హౌసింగ్ ఏఈ కే ఉమాశంకర్, రాజమండ్రి అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాజమండ్రి నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, పాలిక శ్రీను, మార్గాని సురేష్, మింది నాగేంద్ర, పిల్లి నిర్మల, అన్నపూర్ణ రాజు, బర్రే కొండబాబు, మజ్జి అప్పారావు, కాటం రజనీకాంత్, దుంగా లక్ష్మి, హసీనా బేగమ్, బ్యుల్డర్ చిన్న, లంకా ప్రసాద్, మేడబోయిన సునీల్ కుమార్, గుత్తుల భాస్కర్, బళ్ళా శ్రీనివాస్, తిరగాటి దుర్గ తదితర వైసీపీ నాయకులు, వార్డు ఇన్చార్జులు, వార్డు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఏపీపీజి సెట్‌లో వెంకటేశ్వరా డిగ్రీ విద్యార్థులు విజయభేరీ




**అమలాపురం టౌన్, జులై 15, (ప్రభాతవార్త):** స్థానిక శ్రీ వెంకటేశ్వరా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు, నిన్న రాత్రి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ నిర్వహించిన పి.జి.సెట్ ఫలితాలలో స్టేట్ టాప్ ర్యాంక్‌లు సాధించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.వి.అర్.ఎన్ నరసింహ రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. పి.జి సెట్ పీజిక్స్ విభాగంలో చిక్కాల లక్ష్మీ కీర్తి స్టేట్ 9వ ర్యాంక్ సాదించి కోనసీమ కీర్తి ని ఇమిడింపచేసినట్లు తెలిపారు. అదేవిధంగా సత్తి భవ్య 13వ ర్యాంక్, అల్లు వెంకట లక్ష్మి 15వ ర్యాంక్, ఉప్పుగంటి పావని 19వ ర్యాంక్, స్టాటిస్టిక్ విభాగంలో చీకట్ల మౌనిక దేవి 29 వ ర్యాంక్, సి.హెచ్ రూప 78వ ర్యాంక్లతో పాటు అనేక అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. స్టేట్ టాప్ ర్యాంకర్స్‌ను నేడు కళాశాలలో జరిగిన అభినందన సభలో ప్రిన్సిపాల్ కె.ఎస్.వి.ఎన్ మనోహర్, ఏ. ఓ కరాటం ప్రవీణ్, చైర్‌పర్సన్ మల్లిపూడి విజయలక్ష్మి, ఆఫీసర్స్ కె.శ్రావణ్ దిలీప్, డా.కె.హేమావిజిత, సీనియర్ లెక్చరర్స్ వై.వరప్రసాద్, సి.హెచ్. జాన్ పాల్, శ్రీలక్ష్మి, సూర్యకుమారి, సూరిబాబు, పలువురు అధికారులు, ప్రముఖులు జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్టార్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

## సంక్షేమ అర్హులను ప్రభుత్వమే గుర్తిస్తుంది




**యు.కొత్తపల్లి, జులై 15, (ప్రభాతవార్త):** సంక్షేమ పథకాలకు అర్హత ఉంటే ప్రభుత్వమే వారిని గుర్తించి అందజేస్తుందని ఇసుకపల్లి సర్పంచి సన్నిబోయిన రిబ్కా అన్నారు. మండలంలోని పాత ఇసుకపల్లి గ్రామ సచివాలయం కార్యాలయం వద్ద శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వివిధ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క సంక్షేమ పథకానికి అర్హతను గ్రామ సచివాలయ, వాలంటీర్ల ద్వారా గుర్తించి అందజేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలకు దూరం చేయడానికి ఎవరి ప్రమేయము ఎట్టి పరిస్థితులలోనూ ఉండదన్నారు. సంక్షేమం ప్రతి ఒక్కరికి అందాలన్నదే సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్ష అన్నారు. కార్యక్రమంలో కొత్త ఇసుకపల్లి సర్పంచి తమిలిశెట్టి సుబ్బారెడ్డి, ఎంపీడీవో అబ్రహం లింకన్, ఈఓపిఆర్డి భాస్కర రావు, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసరావు, గ్రామ సచివాలయ కన్వీనర్ ఎరకం దివాకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, కార్యదర్శి వారిజ తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రిరావు పేటలో జగనన్న సురక్ష



**గండేపల్లి, జూలై 15 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట సచివాలయం 2 వద్ద సర్పంచ్ ములంపాక సురేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో 341 సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. ప్రజలకు అవసరమయ్యే సర్టిఫికెట్లను ఉచితంగా అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దారబల్ల శివ గోవిందు, ఎంపీడీవో వెంకట రామన్, తహసిల్దార్ కెవివి సత్యనారాయణ, ఈవోపిఆర్డి మూర్తి, కార్యదర్శి తరంగిణి, సిసి బుల్లయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఏపీ పీజీ సెట్-2023లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు ర్యాంకుల హవా



**తుని, జులై 15, (ప్రభాతవార్త):** శ్రీ ప్రకాష్ అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏపీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కామన్ ఎంట్రెన్స్ (ఏపీ పీజీ సెట్) ఫలితాలలో విశేష ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించారు. కెమిస్ట్రీ విభాగంలో కే.రేష్మ 5వ ర్యాంకు, ఎస్.శృతి 32వ ర్యాంకు, జువాలజీ విభాగంలో ఈ.పార్థ సారథి అయ్యంగార్ 52 వ ర్యాంకు, ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఎస్ ఎస్‌డి.వరప్రసాద్ 42 వ ర్యాంకు, కంప్యూటర్స్ విభాగంలో కే.సౌమ్య 51వ ర్యాంకు, సైకాలజీలో అంబటి ఆదిత్య నాగలహరి 66వ ర్యాంకు, లైఫ్ సైన్స్ విభాగంలో టీ.సౌజన్య 128వ ర్యాంకు, మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వీర్రాజు తెలిపారు. ఈ సందర్భంగా తమ కళాశాలలో బ్యాచిలర్ డిగ్రీతో పాటు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం ద్వారా తమ విద్యార్థులు ఇంత మంచి ర్యాంకులు సాధించారని ఆయన తెలిపారు.

విజయం సాధించిన విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత సిహెచ్.వికే.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సి.హెచ్ విజయ్ ప్రకాష్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.సుబ్బారావు, డిపార్ట్మెంట్ హెడ్స్ మరియు అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## ఓటర్ల జాబితా ప్రక్రియలో పూర్తి హేతుబద్ధత ఉండాలి : జిల్లా కలెక్టర్ డా కే.మాధవీలత



**రాజమహేంద్రవరం బ్యూరో, జులై 15, (ప్రభాతవార్త):** కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు ఓటర్ల జాబితా సవరణ విషయంలో నియోజక వర్గ ఎన్నికల అధికారులు పూర్తి నిబద్ధతతో కూడి విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఎస్ఎస్ఆర్ 2024 పై నియోజక వర్గ, మండల స్థాయి ఎన్నికల అధికారులు, సిబ్బందితో జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, డిఆర్వో జి.నరసింహంతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, 2024 లో సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎస్ ఎస్ ఆర్ 2024 రూపొందించే క్రమంలో ప్రతి ఒక్కరూ హేతబద్ధీకరణతో కూడి ఓటరు జాబితా రూపొందించాల్సి ఉంటుందన్నారు. ఆ క్రమంలో మానవ వనరులు, పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్, వలరబుల్ పోలింగ్ కేంద్రాల, మౌలిక సదుపాయాలు పై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఓటర్లు నమోదు, తొలగింపు విధానం, సర్వీస్ ఓటర్ల నమోదు సంబంధించి జవాబుదారీతనం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ వారితో నియోజక వర్గ స్థాయిలో సమావేశం నిర్వహించాలని, బుధవారం జిల్లా స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, డిఆర్వో జీ. నరసింహులు, నియోజక వర్గ ఎన్నికల అధికారులు అనపర్తికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గెయిల్ (ఐ) లిమిటెడ్) ఏబీవీఎస్బి శ్రీనివాస్, కొవ్వూరు (ఎస్సి)కి కొవ్వూరు ఆర్డీవో ఎస్.మల్లి బాబు, రాజమండ్రి రూరల్ ఆర్డీవో ఏ.చైత్రవర్షిణి, రాజానగరం స్పెషల్ కలెక్టర్ ఎస్. సరళా వందనం, నిడదవోలుకి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పి ఐ పి ఆర్ ఎమ్ సి యూనిట్-1, కొవ్వూరు కే. గీతాంజలి, గోపాలపురం (ఎస్సి) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఏ) ఓఎన్ జిసి, రాజమహేంద్రవరం టిఇఎం రాజు, డిప్యూటీ కలెక్టర్ ఏ. కుమార్, సహాయ ఎన్నికల అధికారులు, తహశీల్దార్లు, తదితరులు హాజరయ్యారు.

## ఓఎన్జిసి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

(5వ పేజీ తరువాయి)

ద్వారా మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించి తమ వంతుగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. భవిష్యత్తు తరాల కోసం పెట్టుబడిగా ఈ మొక్కలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మనం నాటే మొక్కల్లో కనీసం 50 శాతం మొక్కలుగా రూపాంతరం చెందితే మనం అనుకున్న లక్ష్యాలను సాధించడానికి ఆస్కారం వుంటుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించడానికి ఓ ఎన్ జి సి ముందుంటుందని అన్నారు. కాలనీ కి చెందిన శివ కనక ప్రసాద్ మాట్లాడుతూ ద్వారక నగర్ లే అవుట్ నందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఓ ఎన్ జి సి, మునిసిపల్ కార్పొరేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి కాలనీల్లో మొక్కలు పెంచే కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించి ముందుంటామని హామీ ఇచ్చారు. ఓ ఎన్ జి సి హెచ్ ఆర్ జీ ఎం రావ్ నవీద్ మాట్లాడుతూ, ఈప్రాంతంలో పరిశుభ్రతను పాటించడంలో కాలనీ వాసులు, ప్రజల భాగస్వామ్యం స్ఫూర్తి ని కలుగ చేస్తోందని అన్నారు. ప్రజల భాగస్వామ్యం ద్వారా మాత్రమే పర్యావరణ పరిరక్షణ, శుభ్రత పాటించడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, ఆర్ ఎం సి సిబ్బంది, ఒ ఎన్ జి సి అధికారులు, సిబ్బంది5, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 48వ డివిజన్‌లో వస్తున్నా మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి




**కాకినాడ రూరల్, జూలై 15 (ప్రభాతవార్త):** కాకినాడ 48 డివిజన్ కు సంబంధించిన ఎస్.అచ్యుతాపురం గ్రామంలో శనివారం వస్తున్న మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి, తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో జరుగుతున్న దుర్మార్గపు పాలన గురించి, ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకే సాధ్యమని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందిం చమన్నారు. సీఎం జగన్ సంక్షేమ పథకాలు పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర భవిష్యత్ కోసమే 4 వేల కిలోమీటర్ల లక్ష్యంతో 400 రోజుల పాద యాత్ర చేపట్టారన్నారు. లోకేష్ పాదయాత్రకు వెల్లువెత్తుతున్న ప్రజానీకాన్ని చూసి వైసిపి నాయకులు గుండెల్లో వణుకు పుడుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు, సరిదే నాగ హరినాథ్, 48వ డివిజన్ కోనాల కృష్ణ, నూకల ఉదయ భాస్కర్, వెలుపుకొండ రాంబాబు, లావేటి శ్రీను, గౌతుసూర్యనారాయణ, చింతపల్లి సత్తిబాబు, బోజ్జ భవాని సాంబశివరావు, పిల్లి విజయ్ గోపాల్, చల్మాజీ, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిజి సెట్‌లో ఆర్బిఆర్విఎన్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల హవా



**ముమ్మిడివరం, జులై 15, (ప్రభాతవార్త):** ఆంధ్రా యునివర్సిటీ పిజిసెట్‌లో ముమ్మిడివరంలోని రావ్ బహుదూర్ రఘుపతి వెంకరత్నం నాయుడు మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనపరచి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల కరస్పాడెంట్ గణేశుల బ్రహ్మానందం తెలియజేశారు. విద్యార్థినుల వివరాలు నేరేడుమిలి వెంకటశిరీష 421 ర్యాంకులు, మొల్లి లక్ష్మీ దుర్గా 560, పోలిశెట్టి నదియా సుఖన్య 620, బొక్క హరి సత్య ప్రియ 803, జుయాలజి సబ్జెక్ట్‌లోనూ పోలిశెట్టి నదియా సుకన్య 1461, జనిపల్లి మౌనిక 3000 ర్యాంక్‌తో లైఫ్ సైన్స్ సబ్జెక్ట్ లోనూ నల్లా నాగ హస్స్విత 4460, బొక్క హరి సత్య ప్రియ 4210, దొంగ నవ్య 5500 ర్యాంక్ కెమిస్ట్రీ లోనూ ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను అభినందన సభలో కరస్పాడెంట్ బ్రహ్మ నందం, ప్రిన్సిపాల్ గంధం శ్రీరామముర్తి, జగతా సురేష్, గణేశుల సతీష్, కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## నేడు జనసేన పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం



**గోకవరం, జులై 15, (ప్రభాతవార్త):** ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి దోసపాటి సుబ్బారావు ఇంటి వద్ద జనసేన మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని గోకవరం మండల అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం తెలిపారు. ఈ సమావేశంపై గోకవరం జనసేన పార్టీ టౌన్ కన్వీనర్ పదిలం మురళి మాట్లాడుతూ జనసేన పార్టీ గోకవరం మండలం విస్తృతస్థాయి సమావేశానికి ప్రతి ఒక్క జన సైనికుడు మరియు జనసేన పార్టీ అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు అందరూ తప్పకుండా హాజరు కావాలని కోరారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిని చేసేంతవరకు ప్రతి జన సైనికుడు కష్టపడాలని సూచించారు. మండల సమావేశంలో ప్రతి ఒక్కరూ వారి అభిప్రాయాలను, సలహాలు, సూచనలు మండల కమిటీ వారికి తెలియజేయవచ్చని తప్పకుండా అందరి అభిప్రాయ సేకరణ చేయడం జరుగుతుందని అన్నారు. జనసైనికులు అందరూ ఒకే మాట, ఒకే బాటపై నిలుస్తూ జగ్గంపేట నియోజకవర్గంలో పాఠం శెట్టి సూర్యచంద్రను ఎమ్మెల్యేగా, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా చేసేందుకు గాను భవిష్యత్ కార్యాచరణ మండల సమావేశంలో రూపొందించడం జరుగుతుందని జనసైనికులు, వీర మహిళలు తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఆట

# ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసిన టీమిండియా




## వెస్టిండీస్‌పై 271 పరుగుల ఆధిక్యం

**రోసేరు:** వెస్టిండీస్ వేదికగా జరుగుతున్న తొలతిటెస్టుమ్యాచ్‌లో తటీమిండియా ఆధిపత్యం చూపించింది. వెస్టిండీస్ జట్టును 150 పరుగులకే ఆలౌట్‌చేసిన టీమిండియా జట్టుస్కోరు 421/5 వద్ద డిక్లేర్‌చేసింది. భారత బ్యాటర్లు రాణించడంతో తొలతి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు 271 పరుగుల ఆధిక్యం లభించింది. ఓవర్‌నైట్ స్కోరు 312/2తో మూడోరోజు బ్యాటింగ్ మొదలుపెట్టిన భారత్ మరో 109 పరుగులు జోడించి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. రెండోరోజు సెంచరీచేసిన యశస్విజైస్వాల్ 171 పరుగులుచేసాడు. ఈమ్యాచ్‌లో కేవలంమూడంకెల స్కోరు అందుకుని టెస్టుల్లో 29వ సెంచరీ సాధిస్తాడని అభిమానులు పెట్టుకున్న ఆశలు కోహ్లీ వమ్ముచేసాడు. 76 పరుగులుచేసి వెనుదిరిగాడు.

జట్టుస్కోరు 350వద్ద సెంచరీ హీరో యశస్విజైస్వాల్‌మూడో వికెట్‌గా క్రీజును వీడాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రహానె సైతం అలా వచ్చి ఇలా వెళ్లిపోయాడు. ఈ దశలో అర్ధసెంచరీచేసి జోరుమీదున్న కోహ్లీకి జతకలిసి రవీంద్రజడేజా స్కోరుబోర్డు ముందుకు నడిపాడు. అయితే లంచ్ విరామం పూర్తయిన వెంటనే విరాట్ ఔట్ అయ్యాడు. జట్టుస్కోరు 405 వద్ద విరాట్ 76 పరుగులకు వెనుదిరిగాడు. విరాట్‌కోహ్లీ ఔట్ అయిన కాసేపటికే కెప్టెన్ రోహిత్‌శర్మ ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేస్తున్నట్లుప్రకటించాడు. పలితంగా టీమిండియాకు తొలి ఇన్నింగ్స్‌లో 271 పరుగుల ఆధిక్యం లభించింది. వెస్టిండీస్ బైలర్లలో కీమర్‌రోచ్, అల్జారీ జోసెఫ్, కార్న్‌వాల్, ఆలిక్ అతనాజె తలో వికెట్ తీసారు.




## వింబుల్డన్ సింగిల్స్ విజేతగా వొండ్రుసోవా

**వింబుల్డన్:** మహిళల వింబుల్డన్ సింగిల్స్ విజేతగా చెక్‌రిపబ్లిక్‌క్రీడాకారిణి వొండ్రుసోవా విజయం సాధించింది. ప్రత్యర్థి టునీషియాకు చెందిన జాబెర్‌పై తొలిరెండు సెట్స్‌లోనే 6-4, 6-4 పాయింట్ల తేడాతో గెలిచి గ్రాండ్‌స్లామ్‌లో ఖాతా తెరిచింది. ఇప్పటికే రెండుసార్లు ఫైనల్‌పోరులో ఓటమి చవిచూసిన జాబెర్ తాజా మ్యాచ్‌లోకూడా విఫలం అయింది. రెండుసార్లు ఫైనల్‌కువెళ్లిన జాబెర్ భారీ అంచనాలతో రంగంలోకి దిగింద.ఇ కానీ సెంటర్ కోర్టులో జరిగినీ ఫైనల్ పోరులో తొలిసారి అడుగుపెట్టిన వొద్రుసోవాకు ఏమాత్రంపోటీ ఇవ్వలేకపోయింది. తొలిసెట్‌లో ఆరుపాయింట్లను అవలీలగా కొట్టేసిన వొండ్రుసోవా, రెండో సెట్‌లోమాత్రం కొద్దిపాటిపోటీని ఎదుర్కొన్నది. అయితే పాయింట్లు రాబట్టడంలో ఏమాత్రం వెనకంజవేయలేదురెండుసెట్లలోనూ జాబెర్ నాలుగు పాయింట్లకే పరిమితం అయింది.

## ఆసియా క్రీడలకు రెండుజట్ల ఎంపిక

### మహిళా జట్టుకు హార్మన్‌ప్రీత్‌కౌర్

### పురుషుల జట్టుకు రుతురాజ్ గైక్వాడ్

**న్యూఢిల్లీ:** చైనాలోని హాంగ్‌జౌలో జరిగే ఆసియా క్రీడల్లో భారత పురుషుల క్రికెట్‌జట్టుకుయువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. రుతరాజ్ గైక్వాడ్ సారధ్యంలోని 15 మందితో ఉన్న జట్టును బిసిసిఐ వెల్లడించింది. గత ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ స్టార్ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ ఆసియాగేమ్స్ టీమ్‌కు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అలాగే కెకెఆర్ ప్లేయర్ రింకూసింగ్, పంజాబ్‌కింగ్స్‌సభ్యులు జితేశ్‌శర్మ, ప్రభ్‌సిమ్రాన్‌సింగ్‌లు కూడా ఎంపికయ్యారు. ఇక స్టాండ్‌బై ప్లేయర్లుగా యశ్‌ఠాకూర్, సాయికిశోర్, వెంకటేశ్







అయ్యర్, దీపక్ హుడా, సాయిసుదర్శన్‌లు ఉంటారని బిసిసిఐప్రకటించింది. సెప్టెంబరు 28నుంచి టి20 ఫార్మెట్‌లో ఆసియాక్రీడల్లో ఈ క్రికెట్‌పోటీలుంటాయి. ఇక మహిళలజట్టులో కెప్టెన్‌గా హార్మన్‌ప్రీత్‌కౌర్; స్మృతి మంధాన,షెఫాలీవర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తిశర్మ, రిచా ఘోష్, అమన్‌జోత్‌కౌర్, దేవికా వైద్య, అంజలి శ్రావణి,టిటాస్ సంధు, రాజేశ్వరి గైక్వాడ్, మిన్నూ మణి,కనిక అహూజా ఉమాఛెత్రీ అనూష బారెడ్డిలు ఎంపికయ్యారు. ఇక స్టాండ్‌బై ప్లేయర్లుగా హార్లీన్ డియోల్, కశ్వీగైతమ్, స్నేహ్‌రాణా, సైకా ఇషాక్, పూజావస్త్రాకర్ లు ఎంపకియ్యారు. ఆసియా క్రీడల్లో మహిళల క్రికెట్‌పోటీలు సెప్టెంబరు 19నుంచి ప్రారంభం అవుతాయి.




## ఆసియా క్రీడల జట్టులోకి రింకూసింగ్

**హ్యాంగ్జౌ:** చైనాలోని హాంగ్జౌవేదికగా జరిగే ఏసియన్‌గేమ్స్‌కోసం భారత జట్టును బిసిసిఐ ప్రకటించింది. టీమిండియా కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ ఎంపికకాగా ఐపిఎల్‌లో చెలరేగిన రింకూసింగ్‌కు జట్టులో చోటు దక్కింది. వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌కు రింకూను ఎంపికచేస్తారని భావించగా ఆతడికి నిరాశే ఎదురయింది. కాగా సెప్టెంబరు 23నుంచి అక్టోబరు 8వరకూ జరిగే ఏసియన్‌గ ఏమ్స్‌లో రింకూకు చోటు లభించింది. ఏసియన్‌గేమ్స్ ముగియకముందే వన్డే వరల్డ్ కప్ ప్రారంభం అవుతోంది. దీనితో బీటీమ్‌ను ఆసియా క్రీడలకోసం ఎంపికచేసారు. ఐపిఎల్‌లో సత్తాచూపించిన శివమ్‌దూబే, యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, ప్రభుసిమ్రాన్‌సింగ్, జితేశ్‌శర్మలకు ఏసియన్‌గేమ్స్‌లో చోటు లభించింది. ఐపిఎల్ విజేతగా సిఎస్కే నిలిచింది. ఆ జట్టు విజయంలో దూబే కీలకంగా నిలిచాడు. టి20 సిరీస్‌కు ఎంపికయైన హైదరాబాదీ క్రికెటర్ తిలక్‌వర్మ ఏసియన్ గేమ్స్‌కు కూడా ఎంపికయ్యాడు. చైనాలోజరిగే ఏసియన్‌గేమ్స్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్న రుతురాజ్‌ప్రస్తుతం భారతటెస్టుజట్టులో సభ్యుడిగా వెస్టిండీస్‌పర్యటనలో ఉన్నాడు. అర్ష్‌దీప్‌సింగ్, వికెట్‌కీపర్ బ్యాటర్ జితేశ్‌శర్మను ఏసియన్‌గేమ్స్‌కు ఎంపికచేసారు. వీరితోపాటే వాషింగ్టన్‌సుందర్, షహబాజ్ అహ్మద్, రవిబిష్ణోయ్, ఆవేశ్‌ఖాన్, ముకేష్‌కుమార్, శివమ్‌మావి తదితరులు ఆసియా టీమ్‌కు ఎంపికయ్యారు.


## లక్నో జట్టు కోచ్‌గా జస్టిన్ లాంగర్



**లక్నో:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్‌లోఫ్రాంచైజీ లక్నో సూపర్‌జెయింట్స్ కొత్త హెడ్‌కోచ్‌ను నియమించు కుంది. ఈమ ఏరకు ఆస్ట్రేలియా మాజీ ప్లేయర్ మాజీ కోచ్ జస్టిన్ లాంగర్ తమ జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తారని జట్టు మేనేజ్‌మెంట్‌ప్రకటించింది. మాజీ హెడ్‌కోచ్ ఆండీ ఫ్లవర్ రెండేళ్లకాంట్రాక్టు 2023సీజన్‌తోముగిసింద.ఇ ఆతడిని కొనసాగించేందుకు ఇష్టపడని లక్నో సూపర్‌జెయింట్స్ టీమ్ కొత్తకోచ్‌గా జస్టిన్ లాంగర్‌ను నియమించుకుంది. ఆండీఫ్లవర్ అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపింది. ఆసీస్ హెడ్‌కోచ్‌గా లాంగర్ అద్భుత ఫలితాలు రాబట్టాడని గుర్తుచేసింది. యాషెస్ సిరీస్‌లో విజయం సాధించడంతోపాటు ఆతని హయాంలోనే ఆసీస్ టి20 ప్రపంచకప్ 2021 టైటిల్ గెలిచింది. ఆసీస్‌లోజరిగే బిగ్‌బాష్ లీగ్‌లో జస్టిన్ లాంగర్ గైడెన్స్‌లోనే పెర్త్ స్కార్చర్స్ టీమ్ మూడుసార్లు విజేతగా నిలిచింది. ఎల్ఎస్జీ కోచ్‌గా బాధ్యతలుచేపట్టడంపై సంతోషం వ్యక్తంచేసాడు. ఐపిఎల్‌లో లక్నో జట్టుకు ప్రత్యేక గుర్తింపు ఉందని,దాన్ని మరింతమెరుగుపరిచేందుకు తనవంతు కృషిచేస్తానని వెల్లడించాడు.

## ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ రివార్డుపై సెటైర్లు

**రోసేరు:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ తర్వాత నెలరోజు విశ్రాంతి అనంతరం ఆడినమ్యాచ్‌లో టీమిండియా అదరగొట్టింది. తొలి టెస్టులో గెలిచి వెస్టిండీస్‌పర్యటనను విజయంతో బోణీచేసింది. భారత స్పిన్నర్లు చెలరేగడంతో మూడురోజుల్లోనేమ్యాచ్‌ముగించింది. అరంగేట్ర మ్యాచ్‌లోనే భారీ శతకంతో మెరిసిన యశస్విజైస్వాల్ 387 బంతుల్లో 171 పరుగులుచేసి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. అయితేఈ అవార్డుపై ఎప్పుడూ లేనివిధంగా సోషల్‌మీడియాలో చర్చమొదలయింది యశస్విజైస్వాల్‌కు కేవలం 500 అమెరికా డాలర్ల రివార్డుఇచ్చారు. అంటేభారతకరెన్సీలో సుమారు 41వేలుమాత్రమే. బిసిసిఐ చరిత్రలో ఇంత తక్కువమొత్తం ప్లేయర్ ఆఫ్‌ది అవార్డుప్రైజ్ మనీగా లేదు. దీనికంటే దేశవాళీ క్రికెట్‌లో మెరుగ్గా ఉందని సెటైర్లు పెరిగాయి. సాధారణంగా అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఈ రివార్డు లక్షకుపైగానే ఉంటుంది కానీ ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్న విండీస్ బోర్డు 500 అమెరికా డాలర్లకే పరిమితంచేసింది. వెస్టిండీస్‌కు ఆర్థికంగా లబ్ధిచేకూర్చేందుకే భారత్ అక్కడమ్యాచ్‌లు ఆడేందుకు అంగీకరించింది.




వాణిజ్యం

## 10% పెరిగిన పప్పుదినుసుల ధరలు

**న్యూఢిల్లీ, జులై 15:** దేశంలో కూరగాయల ధరలు ఇప్పటికే మండిపోతుంటే, పప్పు ధాన్యాల ధరలు కూడా అమాంతం ఆకాశాన్ని తాకేపనిలో కొనసాగుతున్నాయి. ఈ యేడాది పప్పుల ధరలు దాదాపు 10 శాతానికిపైగా పెరిగాయి. వీటి ధరలు రానున్న కాలంలో మరింతగా పెరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. అయితే వీటి ధరలను అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా స్వల్పకాలంలో పెంపుదల ఆగడం ఆందోళన కలిగిస్తోంది. రాయితీలను కొనసాగించాలని నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం ఇతర దినుసుల ధరలు కూడా పరుగు పందెంలోకి వస్తున్నాయి. వర్షాకాలంలో కూరగాయల ధరలు పెరగడం ఆనవాయితీగా మారిపోయింది. కానీ ఈ యేడాది వాటితో పాటు అనేక ఇతర ఆహారాల ధరలు పెరగడం విశేషం. గడచిన ఐదు నెలల్లో పప్పు ధాన్యాల ద్రవ్యోల్బణం రెండింతలు పెరిగిందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ వెల్లడించింది. మే నెలలో టోకు ధరల సూచి పప్పుల ద్రవ్యోల్బణం 5.8శాతం, సిపిఐ 6.6శాతంగా నమోదైంది. అయితే జూన్‌లో సిపిఐ పప్పుల ద్రవ్యోల్బణం 10.58 శాతానికి చేరుకుంది. ఇదే సమయంలో బియ్యం ధరలు 10 శాతం, గోధుమల ధరలు 12శాతం



పెరగడంతో సగటు భారతీయుడు మూడుపూటలా తినలేని పరిస్థితి నెలకొంది. ఆహార ద్రవ్యోల్బణం బుట్టలో పప్పుధాన్యాలకు ఆరు శాతం వెయిటేజీ ఉంటుంది. ఇక్కడ ఏవైనా ధరలు పెరిగితే అది గృహబడ్జెట్‌లను ప్రభావితం చేస్తుంది. అయితే ప్రస్తుతం పప్పుల ధరలను నియంత్రించడంలో చురుకుగా ఉన్నట్లు క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ అభిప్రాయపడ్డారు. పప్పు ధాన్యాల కొనుగోలు, దిగుమతులపై కేంద్రం దృష్టిసారించింది. దేశంలోని పప్పుల విషయానికి వస్తే, పంజాబ్, హర్యానా, పశ్చిమ యూపి, కోస్టల్ అండ్ తూర్పు కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో పప్పు ధాన్యాలను పండిస్తారు. ఇదే సమయంలో మయ న్మార్, కెనడా వంటి దేశాల నుంచి ఇండియా భారీ మొత్తంలో దిగుమతులను కూడా చేసుకుంటుంది. ఇలాంటి తరుణంలో జాతీయఆహారభద్రతా మిషన్ పప్పు ధాన్యాల ఉత్పత్తిపై అధికంగా దృష్టి సారించింది.

## మెటాపై అమెరికాలో దావా!

**వాషింగ్టన్, జులై 15:** యుఎస్ టెక్ దిగ్గజం మెటా జాతి వివక్షకు పాల్పడు తోందని, ఆసియన్లను చిన్న చూపు చూస్తోందని ఆరోపిస్తూ వైష్ణవి జయకుమార్ అనే సింగపూర్‌కు చెందిన భారతీయ సంతతి ఉద్యోగిని కాలిఫోర్నియా పౌర హక్కుల విభాగంలో దావా వేశారు. 2020 జనవరిలో మెటా కంపెనీలో చేరిన ఆమె అంతకుముందు డిస్నీ, గూగుల్, ట్విట్టర్ సంస్థల్లో పనిచేశారు. ప్రమోషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించినందుకు తనను తక్కువ అనుభవం ఉన్న ఉద్యోగుల కింద చేర్చి అవకాశాలు లేకుండా చేశారని వైష్ణవి వాపోయారు. ఆసియన్ మహిళ అయిన తనపై ఎలా జాతి వివక్ష చూపాలో వైష్ణవీ జయ కుమార్ ఇటీవలి లింక్డ్ఇన్ పోస్ట్‌లో రాశారు. గత నెలలో మాస్ లేఆఫ్‌ల రూపంలో తనను ఉద్యోగం నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. మెటా కంపెనీలో యూత్ పాలసీ హెడ్‌గా ఉన్న వైష్ణవీ జయకుమార్ మెటా యాప్‌లన్నింటిలో వయసు ఆధారిత పాలసీలు, ఉత్పత్తి లక్షణాలపై పనిచేసే బృందానికి నాయకత్వం వహించేవారు. మొదటి రెండేళ్లు అంతా డబాగానే జరిగిందని, ఆ తర్వాత ప్రమోషన్ గురించి అడిగినప్పుడు జాతి వివక్షను ఎదుర్కొన్నట్లు వైష్ణవి పేర్కొన్నారు. తన మేనేజర్ ఉన్నట్టుండి జాతి వివక్ష చూపడం ప్రారంభించారని చెప్పుకొచ్చారు. తనకు ఇతర అభ్యర్థుల కంటే ఎక్కువ అనుభవం ఉన్నప్పటికీ, నాయకత్వ బాధ్యతలకు తాను సీనియర్‌ని కానంటూ యాజమాన్యానికి తప్పుడు నివేదిక ఇచ్చారని వాపోయారు. ఈ యేడాది మార్చిలో మరో రౌండ్ మాస్ లేఆఫ్‌లలో మరో 10 మందికి ఉద్వాసన పలికింది. సిలికాన్ వ్యాలీలో దీర్ఘకాలంగా ఉన్న జాతి వివక్షకు వ్యతిరేకంగా చర్య తీసుకోవాలని కోరుతూ టెక్ పరిశ్రమలో ఆసియా అమెరికన్లుదాఖలు చేసినఅనేక వ్యాజ్యాలలో వైష్ణవీ జయకుమార్ వేసిన దావా కూడా ఒకటి. అయితే ఈ ఆరోపణలపై మెటా కంపెనీ వర్గాల నుంచి ఇంతవరకు ఎటువంటి వివరణ రాలేదు.




## భారత్‌లో చైనా కంపెనీ 'బైడ్' భారీ పెట్టుబడి!

**చైనా, జులై 15:** చైనాకు చెందిన కార్ల తయారీ సంస్థ బైడ్ భారత్‌లో భారీ పెట్టుబడికి సిద్ధమవుతోంది. అమెరికా కార్ల తయారీ కంపెనీ టెస్లాకు పోటీగా ఇప్పటికే వివిధ దేశాల్లో విస్తరిస్తున్న ఆ సంస్థ, భారత్‌లో ఈవీ, బ్యాటరీల తయారీ కోసం ఏకంగా ఒక బిలియన్‌డాలర్లు పెట్టుబడి పెట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఇందుకోసం హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాతో కలిసి భారత ప్రభుత్వానికి దరఖాస్తు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. బివైడి మేఘాసంస్థలు ఈవీ జాయింట్‌వెంచర్‌ను ఏర్పాటు చేసేందుకు భారత ప్రభుత్వం నియంత్రణ సంస్థల అనుమతి కోరినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు పేర్కొన్నట్లు ఆయా కథనాలు తెలిపాయి. దేశీయంగా హ్యాచ్ బ్యాక్‌ల మొదలు లగ్జరీ కార్ల వరకు వివిధ సెగ్మెంట్లలో విద్యుత్తు కార్లను తీసుకు రావాలన్నది కంపెనీ వ్యూహమని సంబం ధిత వ్యక్తులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై అటు బివైడి గానీ, ఇటు వాణిజ్య మంత్రిత్వ శాఖ గానీ స్పందించలేదు. బివైడి ప్రస్తుతం అతిపెద్ద ఈవీ. హైబ్రిడ్ వాహన ఉత్పత్తిదారుగా ఉంది. ఒకవేళ భారత ప్రభుత్వంనుంచి పెట్టుబడికి ఆమోదంలభిస్తే, అమెరికా మినహా మిగిలిన అన్ని ప్రధాన మార్కెట్లలో బివైడి అడుగు పెట్టినట్లు అవుతుంది.

## ఫండ్స్‌లోకి పెట్టుబడుల వెల్లువ..

**న్యూఢిల్లీ, జులై 15:** ఓపెన్-ఎండ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి వచ్చే ఇన్‌ఫ్లోలు జూన్‌లో 167శాతం పెరిగి రూ.,637 కోట్లకు చేరాయని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) డేటా వెల్లడించింది. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లో రికార్డుస్థాయిలో నికర పెట్టుబడులు నమోదయ్యాయని పేర్కొంది. సెన్సెక్స్ దాదాపు 7శాతం లాభపడడంతో, మార్చి నుంచి భారతీయ మార్కెట్ మంచి రికవరీని సాధించిన నేపథ్యంలో ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు వచ్చాయి. జూన్‌లో ఇండెక్స్ 0.7శాతం పెరిగింది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల (సిప్) ద్వారా పెట్టుబడులు జూన్‌లో రూ.14,734 కోట్లకు తగ్గాయి. మే నెల్లో సిప్‌ల ద్వారా ఇన్‌ఫ్లోలు సరికొత్త రికార్డు గరిష్టస్థాయి రూ.14,749 కోట్లకు చేరాయి. వార్షిక ప్రాతిపదికన రిటైల్ ఎయుఎంలో 29శాతం, నిర్వహణలో ఉన్న సగటు ఆస్తులలో (ఎఎయుఎం) 25శాతం ఆకట్టుకునే పెరుగుదల నికర రిటైల్ ఇన్‌ఫ్లోల సానుకూలధోరణిని సూచిస్తుంది. ఇది ప్రత్యేకంగా ప్రోత్సాహకరంగా ఉంది. స్మాల్-క్యాప్ ఇన్‌ఫ్లోలు ఆల్ టైమ్ గరిష్టం వద్ద ఈక్విటీ స్కీమ్‌లలోకి డబ్బు ప్రవహించడాన్ని చూడండి అని ఎఎంఎఫ్ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అన్నారు. జూన్‌లో ఓపెన్-ఎండ్ మ్యూచువల్ ఫండ్స్ రూ.1,295.83 కోట్ల నికర ఇన్‌ఫ్లోలను చూసింది. అదనంగా జూన్ ఓపెన్-ఎండ్ మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు మేలో రూ.42.90 లక్షల కోట్ల నుంచి రూ.44.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈక్విటీ విభాగంలో, జూన్‌లో నికర ఇన్‌ఫ్లోలు నెలవారీగా 66శాతం పెరిగి రూ.5,471.75 కోట్లకు చేరుకోవడంతో స్మాల్‌క్యాప్ ఫండ్‌లకు డిమాండ్ కొనసాగింది.




## పేమెంట్ వ్యవస్థల్లో కొత్త టెక్నాలజీ

**న్యూఢిల్లీ, జులై 15:** ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల్లో భారత్ తెచ్చిన యుపిఐ వ్యవస్థ అత్యంత ప్రభావవంతమైనది, సులభమైనదిగా గుర్తింపు పొందింది. ప్రజలు కూడా వేగంగా డిజిటల్ చెల్లింపెల వైపు మళ్లేందుకు ఇది దోహదపడింది. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులను అనేక సంస్థలు అందిస్తున్నాయి. అయితే రద్దీ వల్ల కొన్నిసార్లు ట్రాన్సాక్షన్స్ నెమ్మదిగా ప్రాసెస్ అవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు గూగుల్ పే మరో కొత్త యాప్‌ను లాంచ్ చేసింది. దీనికి యుపిఐ లైట్ అని పేరు పెట్టారు. ఇది గూగుల్ పే వంటి అన్ని లక్షణాలను కలిగి ఉంది. అయితే కొన్ని పరిమితులను కలిగి ఉంది. కానీ చాలా అధునాతన సాంకేతికతలు ఉన్న దీని ద్వారా కేవలం ఒక క్లిక్‌లో చెల్లింపు చేయవచ్చు. యుపిఐ పిన్ లేకుండానే లావాదేవీలను పూర్తి చేయవచ్చని కంపెనీ తెలిపింది. ఈ యుపిఐ లైట్ వినియోగదారు బ్యాంకు ఖాతాకు లింక్ అవుతుంది. కానీ కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌కు లింక్ చేయబడదు. ఈ సాకేతికత వల్ల సైబర్ మోసాలకు దూరంగా ఉండవచ్చని కంపెనీ వెల్లడించింది. సురక్షితమైన చెల్లింపులవ్యవస్థను సిద్ధం చేయడంలోభాగంగా గూగుల్ కొత్త సాంకేతికతను డిజిటల్ చెల్లింపుల్లోకి తీసుకొచ్చిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇతర చెల్లింపు సంస్థలు కూడా ఇదే తరహా చెల్లింపు వ్యవస్థలను అభివృద్ధిచేసే పనిలో ఉన్నాయని తెలుస్తోంది. వినియోగదారులు యుపిఐలైట్ ఖాతాలో రోజుకు రెండుసార్లు రూ.2 వేల వరకులోడ్ చేసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. మీరు ఒకేసారి రూ.2వేలవరకు చెల్లించవచ్చు. తద్వారా మీబ్యాంకుఖాతా నుంచి పొరపాటున ఎక్కువడబ్బు తగ్గే ప్రమాదంనుంచి రక్షించబడతారు.




## పసిడి ఉత్పత్తుల దిగుమతులపై యుఎఇ ఆంక్షలు తొలగింపు

**న్యూఢిల్లీ, జులై 15:** అత్యవసరం కాని వస్తువులదిగుమతిని కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన విధానం తీసుకువచ్చింది. ఇందులో భాగంగా కొన్ని రకాల బంగారం ఆభరణాలు, వస్తువుల దిగుమతిపై ఆంక్షలు విధించింది. ఇకపై బంగారు ఆభరణాలు, అత్యవసర వస్తువులు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలంటే కేంద్రం అనుమతి తప్పనిసరి. అందుకోసం కేంద్రం జారీచేసే దిగుమతి లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే యుఎఇ నుంచి దిగుమతులపై ఈ ఆంక్షలు వర్తించవని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) వెల్లడించింది. భారత్, యుఎఇ మధ్య వాణిజ్య ఒప్పందం ఉన్నందున ఇరు దేశాల మధ్య ఎగుమతులు, దిగుమతులపై ఎలాంటి ఆంక్షలు ఉండవని పేర్కొంది. తాజా దిగుమతుల విధానం తక్షణమే అమల్లోకి వస్తుందని డిజిఎఫ్‌టి స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో ఇండోనేషియా నుంచి భారత్‌కు భారీగా బంగారం దిగుమతులు పెరిగినట్లు కేంద్రం గుర్తించింది. వాస్తవానికి భారత్‌కు బంగారం ఎగుమతి చేసే దేశాల్లో ఇండోనేషియా లేదు. అయితే గత కొన్ని నెలల వ్యవధిలోనే నగల వ్యాపారులు ఇండోనేషియా నుంచి ఎలాంటి పన్నులు చెల్లించకుండా 3-4 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకున్నారు. విధానపరమైన ఓ లొసుగు వల్ల ఈ దిగుమతులపై పన్నులేవీ వసూలు చేయలేని పరిస్థితి నెలకొంది. సవరించిన దిగుమతుల విధానంలో ఇకపై పన్నుల రూపేణా కేంద్రానికి భారీ ఆదాయం లభించే అవకాశాలున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.